అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 3-08-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 168 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 12 పేజీలు | వెల : 6.50

ప్రజా చైతన్య దీపిక

నందిని సిధారెడ్డి.. తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మెన్

9వ వార్షికోత్సవం



తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి దారుల వెంట పురోగమింప చేయాలని అవతరించిన పత్రిక నవతెలంగాణ. పాలక సమూహాల అధికార సందోహాల నడును, పెట్టుబడి దారుల వ్యాపార వ్యూహాల నడుమ, మార్కెట్ల విపరీత లాభదాహాల నడుమ ఇవేవీ లేని ప్రజా చైతన్య దినపత్రిక నిలదొక్కుకొనటం బహుకష్టం. అట్లా నిలదొక్కుకొని, తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న పత్రిక నవతెలంగాణ. ట్రేడ్ యూనియన్ వార్తలు, వ్యవసాయ సమస్యల సమాచారం, సామాజిక, ఆర్థిక పరిణామాల విశ్లేషణలు, వామపక్ష కార్యకలాపాల చలనాలు ఏవి కావాలన్నా నవతెలంగాణ చదవాల్సిందే. వాటన్నిటి వేదిక నవతెలంగాణే. వర్తమాన తెలుగు సాహిత్య సంచలనాలకు దర్పణం "దర్వాజ". నవకవుల నుంచి ప్రఖ్యాత రచయితల ప్రతి స్పందనలకు దర్వాజ తోరణం కడుతున్నది. సృజనకు, సాహిత్య విశ్లేషణలకు ప్రేరణ కలిగించే పేజీ దర్వాజ. 'మానవి' మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిస్తే, 'జోష్' యువతరానికి మార్గ దర్శనం ...11లో



నాపై దాడులకు ఈడీ కుట్ర..

విశ్వసనీయ సమాచారమందింది

లోక్‌సభలో నా 'చక్రవ్యూహం' ప్రసంగం కొందరికి నచ్చలేదు

అందుకే ఈ ప్రయత్నాలు

సోదాలకు చాయ్, బిస్కెట్లతో వెయిటింగ్ :

'ఎక్స్'లో రాహుల్ పోస్ట్

రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన వైనం

వివరాలు 11లో



ప్రజాస్వామ్యం సజావుగా సాగాలి

గవర్నర్లు సమన్వయంతో పని చేయాలి

సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించాలి

మూడు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థలో కొత్త శకం

గవర్నర్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచన

గవర్నర్ల రెండు రోజుల సదస్సు ప్రారంభించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

వివరాలు 10లో

నీట్ అవకతవకలపై
ఎన్టీఏకు సుప్రీం చీవాట్లు

పరీక్షల ప్రక్రియను పునర్వ్యవస్థీకరించాలని కేంద్రానికి ఆదేశం



న్యూఢిల్లీ : అండర్‌గ్రాడ్యుయేట్ నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్టు (నీట్) 2024లో అక్రమాలపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)కి సుప్రీంకోర్టు శుక్రవారం చీవాట్లు పెడుతూ తీవ్రమైన తీర్పును వెల్లడించింది. అలాగే పరీక్ష ప్రక్రియను మొత్తంగా పునర్వ్యవస్థీకరించాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం వివరణాత్మక తీర్పు వెల్లడించింది. భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ (ఇస్రో) మాజీ చైర్‌పర్సన్ కె. రాధాకృష్ణన్ నేతృత్వంలోని హై పవర్ కమిటీ చేసే సిఫారసులు అమలు చేయాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. నీట్ పరీక్ష నిర్వహణ కోసం దిగువ స్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకూ రాధాకృష్ణన్ కమిటీ సూచించే భద్రతా మెరుగుదలలు, డేటా రక్షణ చర్యలు, కాలానుగుణంగా ఆడిట్లు, పరీక్షా కేంద్రాల ఆకస్మిక తనిఖీలు, విద్యార్థుల నుంచి వచ్చిన ఫిర్యాదులకు ప్రత్యేక పరిష్కార యంత్రాం గాలు వంటి సిఫార్సులను అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా నీట్ యూజీ 2024 సమయంలో కొన్ని పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను ఇ-రిక్షాల ద్వారా ఎలా రవాణా చేశారని ఎన్టీఏను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఎన్‌టిఎ 'లగ్జరీ' విద్యార్థులు భరించలేని విధంగా ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ పేర్కొన్నారు.

హైపవర్ కమిటీ సిఫారసులు ద్వారా కేంద్రం నీట్ ప్రక్రియను మొత్తంగా పునర్నిర్మించాలి. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలి' అని శుక్రవారం విచారణకు కేంద్రం, ఎన్టీఏ తరుపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఉద్దేశించి చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. అవకతవక లను ఎన్టీఏ విడిచి పెట్టాలని అన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజ్, నిబంధనల ఉల్లంగన గురించి ఎన్టీఏ ఇచ్చిన విభిన్నమైన వివరణ లను సుప్రీంకోర్టు ఖండించింది. 1563 విద్యార్థులకు వారు ఎంపిక చేసుకున్న భాష కాకుండా ఇతర భాషలో ప్రశ్నాపత్రం కేటాయించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ తప్పు తరువాత వారికి పరిహారమార్కులను ఇవ్వడాన్ని , తరువాత కమిటీ ...10లో



ఫిబ్రవరిలో డీఎస్సీ

మెలో గ్రూప్ - 2 నోటిఫికేషన్

• అసెంబ్లీలో ప్రకటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి • జాబ్ క్యాలెండర్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు, పరీక్షల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించింది. అసెంబ్లీలో శుక్రవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విడుదల చేశారు. మొత్తం 20 రకాల ఉద్యోగాలకు సంబంధించి నియామకాల వివరాలను ఇందులో పొందుపరిచారు. నోటిఫికేషన్ విడుదల చేసే నెలతోపాటు, నియామక పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారనే వివరాలు, పరీక్ష నిర్వహించే బోర్డు, ఉద్యోగ అర్హతలు వంటి వివరాలను ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో నిరుద్యోగులకు ఇచ్చినమాట ప్రకారం జాబ్ క్యాలెండర్ ప్రకటించామని వివరించారు. దీనికి సంబంధించి ఈనెల ఒక టిన నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రతి ఏటా నిర్దిష్టమైన కాలవ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు వీలుగా జాబ్ క్యాలెండర్‌ను క్యాబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. వాస్తవానికి నోటిఫికేషన్ల జాప్యం, తరచూ వాయిదాలతో నిరుద్యో గులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో నియామక ప్రక్రియ గందరగోళంగా ఉండేదని అన్నారు. గతంలో గ్రూప్-1 పరీక్ష రెండుసార్లు రద్దయింద న్నారు. తాము అధికారంలోకి రాగానే గత ప్రభుత్వ తప్పిదాలు, అనాలోచిత నిర్ణయాలు, పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నాలు చేశామని వివరించారు. అందులో భాగంగా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేయడంతో పాటు పలు పరీక్షలకు కొత్త నోటిఫికేషన్లు జారీ చేశామని చెప్పారు. అభ్యర్థుల కోరిక మేరకు గ్రూప్-2ను వాయిదా వేశామని అన్నారు. ఉద్యోగాల భర్తీకి సంబంధించి పోస్టుల వివరాలను నోటిఫికేషన్లను విడుదల చేసినపుడు ...3లో

ఒకటో తరగతి నుంచే స్కిల్స్ ఉండాలి : ఎ. నర్సిరెడ్డి

వివరాలు 10లో

ఉభయసభలు నిరవధిక వాయిదా

65 గంటలు పని చేసిన అసెంబ్లీ

హైదరాబాద్‌లో ఆక్రమణల నివారణకే హైడ్రా



- వందేండ్ల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకునే ఏర్పాటు : శాసనసభలో సీఎం రేవంత్
- కేసీఆర్ కట్టిన మేడిగడ్డ.. మేడిపండైంది
- మేం ప్రజల్ని బానిసలుగా భావించం
- పాలకులుగా, సేవకులుగా ఉంటాం

వివరాలు 3లో

సుప్రీం ఆదేశాల అమలుకు
కార్యాచరణ చేపట్టాలి

రాష్ట్ర ప్రభుత్వానికి సీపీఐ(ఎం) సూచన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్సీ ఉప వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సూచించింది. ఎస్సీ, ఎస్టీ ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పులో ఎస్సీ కేటగిరీలో మరింత వెనుకబడిన కులాలకు విడివిడిగా కోటాలు ఇచ్చుకోవడానికి అనుమతించడం సానుకూల అంశమని తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ తీర్పును అమలుపరచాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనంటూ తీర్పులో స్పష్టంగా పేర్కొన్నదని వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయడానికి అవసరమైన అన్ని రకాల చర్యలూ రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. ఎస్సీల్లోని వెనుకబడిన కులాలను విధాన నిర్ణ యాల పరిధిలోకి తీసుకొచ్చేందుకు కసరత్తు చేయాలని సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో బీసీల్లో కూడా అత్యంత వెనుకబడిన ...11లో

17 శాతం పెరిగిన పన్నుల రాబడి

- రెవెన్యూ రాబడుల్లో వృద్ధి నమోదు
- సొంత ఆదాయం లేని సంస్థలకు రుణాలు
- ఇష్టారాజ్యంగా సాగునీటి ప్రాజెక్టుల అంచనాలు పెంపు
- గొర్రెల పంపిణీ, డబుల్ ఇండ్లకు కేటాయింపులే తప్ప ఖర్చు సున్నా
- ఈ ఏడాది రెండో త్రైమాసిక ఆదాయం రూ. 48,790 కోట్లు, వ్యయం జూన్ వరకు రూ. 45,320 కోట్లు : 2023-24 కాగ్ నివేదిక



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర రెవెన్యూ రాబడులు గణనీయంగా పెరిగాయని కాగ్ నివేదిక వెల్లడించింది. 2023 మార్చితో ముగిసిన ఏడాదికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాగ్ నివేదికను ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీలో విడుదల చేసింది. రాష్ట్ర జీఎస్‌డీపీ 2021-22తో పోలిస్తే 2022-23లో 16 శాతం పెరిగిందని పేర్కొంది. రెవెన్యూ రాబడులు 25 శాతం పెరగగా, సొంత పన్నుల రాబడి 17 శాతం పెరిగాయని నివేదిక వెల్లడించింది. సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2,06,977 కోట్లకు పెరిగిందని పేర్కొంది. రూ.2,749 కోట్ల మేర ద్రవ్యలోటు తక్కువ చేసి చూపించారని పేర్కొంది. 2022-23లో ప్రభుత్వ రుణాలు, అడ్వాన్స్‌లు 150 శాతం మేర పెరిగినట్లు పేర్కొంది. సొంత రాబడి లేని సంస్థలకు ప్రభుత్వం రుణాలు తీసుకోవడం వల్ల రీపేమెంట్ ...10లో

తెలంగాణ బొగ్గుపై
ఇక్కడి ప్రజలకే హక్కు..

కేంద్రం నమ్మించి మోసం చేసింది

ప్రయివేటుకు అప్పగిస్తే ప్రజల మనుగడకే ముప్పు

నీళ్లు, నిధులు, నియామకాలేవీ..?: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య

సింగరేణి రక్షణకు మరో పోరాటం : పాలడుగు భాస్కర్



డీఎస్పీలుగా మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్



మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్‌ను గ్రూపు-1 కేటగిరీ కింద డీఎస్పీలుగా నియమిస్తున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. చదువులోనే కాదు క్రీడల్లో రాణిస్తే కూడా ఉన్నత ఉద్యోగం వస్తుందని, ...10లో

రూ.5 లక్షల కోట్ల సంపద ఆవిరి

సెన్సెక్స్ 886 పాయింట్ల పతనం



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితులతో శుక్రవారం బీఎస్‌ఈ సెన్సెక్స్ 886 పాయింట్లు లేదా 1.08 శాతం పతనమై 80,982కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 293 పాయింట్లు లేదా 1.17 శాతం నష్టపోయి 24,718 వద్ద ముగిసింది. ఒక్క పూటలోనే ...11లో



కంగారూను కొట్టేశారు

3-2తో ఆసీస్‌పై హాకీ ఇండియా గెలుపు

వివరాలు 12లో

కొత్తచట్టాలతో
పోలీసు రాజ్యం

- మా సభ్యులు సభలో వీడియో తీయలేదు
- స్పీకర్ ఆధీనంలో ఉన్న కెమెరాలను పరిశీలించండి
- ఏజెన్సీ వల్ల జరిగిందా? సభ్యులు చేశారా? తేల్చండి : శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు కేటీఆర్





నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రం తీసుకొచ్చిన మూడు కొత్త న్యాయ చట్టాలతో రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడిచే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ సభ్యులు కల్వకుంట్ల తారకరామారావు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్ర వారం శాసనసభలో సివిల్ కోర్టుల సవరణ బిల్లు, తెలంగాణ శాసనముల మార్పు బిల్లులను శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వామపక్ష, ప్రజా సంఘాల ఉద్యమాలు క్రియాశీలకంగా ఉన్న తెలంగాణలో ఆ చట్టాల అమలు సరిగా దన్నారు. భావ వ్యక్తీకరణను హరించేలా కొత్త చట్టాలున్నాయని ఆందోళన ...10లో

శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉంటాం

సభను అప్రతిష్టపాలు చేసే వారిపై కఠిన చర్యలు: శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

శాసనసభలో మూడు బిల్లులకు ఆమోదం

వివరాలు 10లో



చిన్నారులపై
దారుణాలు

నిజామాబాద్‌లో ఐదేండ్ల పాపపై లైంగికదాడి

ఉప్పల్‌లో ఓ పాఠశాలలో బాలిక పట్ల అసభ్యకర ప్రవర్తన

విద్యార్థి సంఘాల ఆందోళన

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఉప్పల్

రాష్ట్రంలో అమానుష ఘటనలు.. దారుణాల పరంపర కొనసాగుతూనే ఉంది. రోజుకొక చోట బాలికలు, మహిళ లపై లైంగికదాడులు జరుగుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో వరుస ఘటనలపై ఆందోళన వెల్లడవుతుండగా... ...11లో

టీచర్లే బ్రాండ్ అంబాసిడర్లు

- తెలంగాణ ఉద్యమంలోనూ కీలక పాత్ర
- ప్రభుత్వ బడుల్లోనే చదివి ఈస్థాయికి వచ్చా



టీచర్లతో ముఖాముఖిలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ప్రభుత్వ బడుల్లోనే చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేని దని గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ ఎక్కడుందని ఈ క్షణం తనను అడిగితే వేలాది మంది ఉపాధ్యాయుల రూపంలో ఎల్బీ స్టేడియంలో ఉందని చెబుతానని వ్యాఖ్యానించారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో వేలాదిమంది ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26లక్షల మంది విద్యార్థులు ఉన్నారనీ, తల్లిదండ్రులు ...10లో

కార్యదీక్షతో పనిచేయాలి..

అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళలకు బాధ్యత అప్పగించామని సీఎం చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. తెలంగాణ బలపడాలి అంటే మనందరం కార్యదీక్షతో పని చేయాలనీ, క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా స్పోర్ట్స్ పాలసీ తీసుకొస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాల్లో మినీ స్టేడియాల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగం పెరుగుతోంది. అందుకే ముచ్చర్లలో 50 ఎకరాల్లో రూ.150 కోట్లతో యంగ్ ఇండియా స్కిల్ ...10లో

పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టు చేయడం తగదు

- గాంధేయమార్గంలో నిరసన తెలిపే హక్కు కూడా లేదా?
- మానవతా దృక్పథంతో బిల్లులు చెల్లించండి
- తెలంగాణ సర్పంచుల సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమకు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని గాంధేయ మార్గంలో సచివాలయం ఎదుట నిరసన తెలుపుతామంటే పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేయడం తగదని తెలంగాణ సర్పంచుల సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ విమర్శించారు. శుక్రవారం సచివాలయం ఎదుట గాంధేయ మార్గంలో నిరసన తెలపడానికి బయలు దేరిన మాజీ సర్పంచులను పోలీసులు ఎక్కడికక్కడ ముందస్తుగా అడ్డుకున్నారు. జేఏసీ నాయకులను లక్డీకాపూల్‌లోని ద్వారకా హోటల్ సమీపంలో అరెస్టు చేశారు. వారిని తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రణీత్ చంద్రరావు, ఉపాధ్యక్షులు గంటి మధుసూదన్‌రెడ్డి, పలు జిల్లాల అధ్యక్షులు ఉన్నారు. పోలీస్‌స్టేషన్‌లోనూ వారు తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుర్వియాదయ్యగౌడ్ మాట్లాడుతూ..సచివాలయం చుట్టూ వేలాది మంది పోలీసులను పెట్టి తమను నిర్బంధించడం సరిగాదన్నారు. ఆరు వేల మంది మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. గాంధేయ మార్గంలో నిరసన తెలిపే హక్కు కూడా తమకు లేదా అని ప్రశ్నించారు. తాము చేసిన పనులకు సంబంధించిన బిల్లులను అడిగితే గొంతులను నొక్కేయడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వ చర్యను తప్పుబట్టారు. గ్రామాభివృద్ధి కోసం అప్పులు చేసి మరీ పనులు చేశామనీ, ఏండ్ల తరబడి బిల్లులను పెండింగ్‌లో పెట్టడం దారుణమని విమర్శించారు. అప్పులు తీర్చలేక, వాటికి వడ్డీలు కట్టలేక తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నామని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో 2019 నుంచి 2024 వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను మాజీ సర్పంచులకు వెంటనే చెల్లించాలని కోరారు.

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలపై పిటిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గురుకుల ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్స్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. శుక్రవారం శాసనమండలిలో ఈ మేరకు ఆయన పిటిషన్ సమర్పించారు. బీఆర్ఎస్ సభ్యులు మధుసూదనాచారి మాట్లాడుతూ వీఆర్వోల వారసులకు ఉద్యోగుల కల్పనకు సంబంధించి హైకోర్టు స్టే ఎత్తివేసిన నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని కోరారు. మత్స్యకార సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ సభ్యులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, టీజీపీఎస్సీ నిర్వహించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల భర్తీలో మిగిలిన 40 పోస్టులను భర్తీ చేయాలని కాంగ్రెస్ సభ్యులు టి.జీవన్ రెడ్డి పిటిషన్ ఇచ్చారు.

నేటి నుంచి సీఎం అమెరికా టూర్

- 12 రోజుల పాటు అక్కడే మకాం
- పెట్టుబడులను ఆకర్శించేందుకు పర్యటన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం నేటి నుంచి 12 రోజుల పాటు అమెరికాలో పర్యటించనుంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్శించేందుకు వెళుతున్న ఈ బృందంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా ఉన్నారు. అమెరికాలోని న్యూజెర్సీ, న్యూయార్క్, వాషింగ్టన్ డీసీ, శాన్‌ఫ్రాన్సిస్కో, దక్షిణ కొరియాలోని సియోల్ తదితర ప్రాంతాల్లో సీఎం బృందం పర్యటించనుంది. ఎనిమిది రోజులపాటు అమెరికాలో, రెండు రోజులు దక్షిణ కొరియాలో పర్యటిస్తారు. తిరిగి ఈ నెల 14న హైదరాబాద్ చేరుకోనున్నారు.

పలు కంపెనీలతో ఒప్పందం

అమెరికా పర్యటనలో కొన్ని ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే అంశంపై ఒప్పందాలు చేసుకోనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వాటితో చర్చలు జరిపారు. ఇటీవల దావోస్‌లో సీఎం రేవంత్ పర్యటించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ చుట్టూ నగరం విస్తరిస్తుండటంతో, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు కొన్ని కంపెనీలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నారు. ఈ పర్యటనలోనే వాటితో ఎంవోయూ చేసుకోనున్నట్టు సమాచారం.

కేంద్రంపై పోరాడతాం..కలిసి రండి

- బీఆర్ఎస్‌కు శ్రీధర్‌బాబు సూచన

అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి చెందిన సమస్యలపై కేంద్రంపై పోరాడేందుకు కలిసి రావాలని బీఆర్ఎస్‌కు విజ్ఞప్తి చేశారు. శాసనసభ, మండలి సమావేశాల్లో అర్థవంతమైన చర్చ జరిగిందన్నారు. 59 మంది ఎమ్మెల్యేలు మాట్లాడినట్టు చెప్పారు. సభలో కాంగ్రెస్ 8:43 గంటలు, బీఆర్ఎస్ 8:41 గంటలు, బీజేపీ 3.:48 గంటలు, ఎంఐఎం 5 గంటలు, సీపీఐ 2.55 గంటలు మాట్లాడారని చెప్పారు. చరిత్రలో నిలిచేలా చర్చలు జరిగాయన్నారు. కృష్ణా జలాలపై హక్కును వదిలుకునేది లేదన్నారు. బీఆర్ఎస్ అనవసర విమర్శలు చేయడం సరికాదన్నారు. సాగునీటి హక్కులను కాపాడటంలో కేసీఆర్ సర్కారు విఫలమైందన్నారు.బీసీల సర్వే చేస్తామన్నారు. యువత కోసం జాబ్‌క్యాలెండర్ విడుదల చేసినట్టు చెప్పారు.

ఉద్యోగాల సంఖ్య లేకుండా జాబ్ క్యాలెండరా?

- గన్‌పార్కు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన
- రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌పై బీఆర్ఎస్ నిరసన వ్యక్తం చేసింది. ఉద్యోగాల సంఖ్య లేకుండా జాబ్ క్యాలెండర్ ఎందుకని ప్రశ్నించింది. శనివారం అసెంబ్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జాబ్ క్యాలెండర్ ప్రకటించారు. అందులో ఉద్యోగుల సంఖ్య లేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గవన్‌పార్కు వద్ద ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు, కేటీఆర్ మధ్య వాగ్వాదం నెలకొంది. వారిని పోలీసులు అరెస్టు చేసి వాహనాల్లో తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలిపే హక్కు లేదా? ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. రెండు లక్షల ఉద్యోగాలిస్తామని ఆయన చెప్పారనీ, అవి కూడా ఇవ్వలేదని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ కాస్త జోక్ క్యాలెండర్‌గా అయిపోయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడి లేదని విమర్శించారు. మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం, వృద్ధులకు రూ. 4వేల పింఛన్ అని మోసం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేలను శాసనసభలో కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అసభ్యపదజాలంతో దూషించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సిగ్గు, శరం ఉంటే దానం నాగేందర్ రాజీనామా చేయాలని కోవా లక్ష్మి డిమాండ్ చేశారు. ఆయన భాష సభ్య సమాజం తల దించుకునేలా ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సాగర్‌లా దృఢంగా కాంగ్రెస్ కట్టే డ్యాంలు

పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

- ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తాం : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- నాగార్జున సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల



నవతెలంగాణ-నాగార్జునసాగర్

కాంగ్రెస్ ప్రభుత్వం కట్టే డ్యాంలు నాగార్జున సాగర్‌లా దృఢంగా ఉంటాయని, బీఆర్ఎస్ వాళ్ల కట్టే ప్రాజెక్టులు కాళేశ్వరం ప్రాజెక్టులా కుంగిపోతాయని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువకు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన సాగునీటిని విడుదల చేశారు. లో లెవల్ కెనాల్ దగ్గర పూజలు నిర్వహించిన అనంతరం నాగార్జునసాగర్ విజయ విహార్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. రాష్ట్రంలో 30 నుంచి 35 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దశాబ్ద కాలంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఇంత త్వరగా సాగునీటిని విడుదల చేసింది తామేనని అన్నారు. పూర్తి సామర్థ్యంతో నీటిని వదిలామని, దారిపొడవునా సాగునీటికి, తాగునీటికీ చెరువులు నింపుకునేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రతి సంవత్సరం ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు కల్పించాలని ప్రభుత్వం సంకల్పంతో ఉందని చెప్పారు. గత ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల పది సంవత్సరాలుగా నీటిపారుదల శాఖ అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు చేసి నామమాత్ర ఆయకట్టుకు సాగునీరిచ్చారని, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ద్వారా కూడా సాగునీరు ఇవ్వలేదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజ్ నాసిరకం పనులతో చేయడం, నిర్వహణ సైతం లోపభూయిష్టంగా ఉందని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని, ముఖ్యంగా ఎస్ఎల్బీసీ, డిండి, బ్రాహ్మణ వెల్లెంల, పిల్లాయిపల్లిని పూర్తి చేస్తామని తెలిపారు.



నల్లగొండ, మిర్యాలగూడ తదితర అన్ని నియోజకవర్గాల్లో కొత్త ప్రాజెక్టులతోపాటు పాత ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఇరిగేషన్‌కు రూ.22,500 కోట్లు కేటాయించి నట్టు తెలిపారు. ఇందులో రూ.10,828 కోట్లు ఆగిపోయిన ప్రాజెక్టుల పనులకు, రూ.11 వేల కోట్లు ఎస్టాబ్లిష్‌మెంట్ వ్యయం కింద తీసుకున్నట్టు వివరించారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా 11,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని చెప్పారు.

ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా పూర్తిస్థాయిలో నీరు ఇస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ప్రణాళికాబద్ధంగా అన్ని చెరువులను నింపుతామన్నారు. ఎస్ఎల్బీసీ పూర్తికి తమ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, దీని ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటితో పాటు, తాగునీరు అందుతుందని అన్నారు. పెండింగ్ ప్రాజెకులన్నీ పూర్తయితే ఉమ్మడి నల్లగొండ జిల్లా సస్యశ్యామలమవుతుందన్నారు. మూడేండ్లలో అన్ని ప్రాజెక్టులూ పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

మంత్రులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎస్పీ శరత్ చంద్రపవార్, ఇరిగేషన్ సీఈ నాగేశ్వర్‌రావు, ఇంజినీరింగ్ అధికారులతో పాటు, పలువురు ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డి, శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ, ఎస్ఈ, ఈఈలు, ఇతర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

'భూమాత' ముసాయిదాను వెబ్‌సైట్‌లో ఉంచాం

- మూడు వారాల్లో అభిప్రాయాలు చెప్పాలి
- ధరణి పోర్టల్ అనేది గడీల కుట్ర, మోసం
- పేదల భూములు లాక్కున్నారు
- లక్షల దరఖాస్తులొచ్చినా బీఆర్ఎస్ పట్టించుకోలేదు
- వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ ధ్వంసం పై అధికారులకు అప్పన్లు ఇవ్వలేదు
- సమస్యలు పరిష్కారం కాక రైతుల ఆత్మహత్యలు
- శాసనసభలో భూమి హక్కులు, సంస్కరణలపై స్వల్పకాలిక చర్చలో మంత్రి పొంగులేటి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భూమాత ముసాయిదా (డ్రాఫ్ట్) చట్టాన్ని శుక్రవారం నుంచి వెబ్‌సైట్‌లో ఉంచామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఆ చట్టంపై మూడు వారాల్లో రైతులు, మేధావులు, ప్రజాసంఘాలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. పలువురి సూచనలు, సలహాలమేరకే వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో భూమాత చట్టాన్ని తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం మండలం, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలంలో ధరణిపై ప్రయోగాత్మకంగా రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించామని మంత్రి తెలిపారు. 'తెలంగాణ భూమి హక్కులు, సంస్కరణలు' అనే అంశంపై శుక్రవారం శాసనసభలో స్వల్పకాలిక చర్చను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు ఆ చట్టాన్ని సమర్థవంతంగా తీసుకొస్తామన్నారు. అన్యాక్రాంతమైన సామాన్యుల భూములను తిరిగి ఇప్పిస్తామని స్పష్టం చేశారు. ధరణి పోర్టల్ గడీల్లో సిద్ధమైందనీ, కుట్రపూరితంగా, మోసపూరితంగా జరిగిందని ఆరోపించారు. అపరమేధావిగా, అనుభవజ్ఞుడిగా పేరొందిన ఓ పెద్ద మనిషి ధరణి పేరుతో రైతులను దగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్ల ధృతరాష్ట్ర కౌగిలి నుంచి రైతులు విముక్తి చెందారని అన్నారు. ధరణితో రైతులు ఎంత నష్టపోయారో ఆ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపించారని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా, చివరకు సీసీఎల్ఏ స్థాయిలో కూడా భూ సమస్యలు పరిష్కారం కాకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎల్ఎఫ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ పేరు మార్చి సింగపూర్‌కు చెందిన కంపెనీకి ధరణి పోర్టల్ నిర్వహణను అప్పగించారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన కోటి యాభై లక్షల ఎకరాలకు సంబంధించిన వివరాలను విదేశీ కంపెనీ చేతుల్లో పెట్టారని వివరించారు. ఇతర దేశాల్లో డిఫాల్టర్ అయిన ఆ కంపెనీకి ఆ పోర్టల్‌ను ఎలా కట్టబెట్టారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సాదాబైనామాలను పట్టించుకోలేదనీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తొమ్మిది లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిలో కొన్నింటిని పరిష్కరించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తమ స్వార్థ ప్రయోజనాల కోసం సామాన్యుల భూములను నిషేధిత జాబితాలో పొందుపరిచిందని విమర్శించారు. రైతులు తమ అవసరాల కోసం సొంత భూమిని కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. 18 లక్షల ఎకరాల భూమిని పార్ట్ బీలో పెట్టారని తెలిపారు. చివరకు అసైన్డ్ ల్యాండ్స్‌ను కూడా లాక్కున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే నాటికి 2.45 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయనీ, అందులో కొన్నింటిని పరిష్కరించామనీ, త్వరలో మిగతా వాటిని క్లియర్ చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దరఖాస్తులను అకారణంగా తిరస్కరించిందనీ, కనీసం కారణాలు చెప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలనీ, తిరస్కరిస్తే అందుకు తగిన కారణం కూడా చెప్పాలని అధికారులను ఆదేశించామన్నారు. నాలుగు గోడల మధ్య చట్టాలను చేయబోమనీ, ప్రజల అభిప్రాయాల మేరకే భూమాతను తీసుకొస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. ఇదే అంశంపై కాంగ్రెస్ సభ్యులు సంజీవరెడ్డి తన అభిప్రాయాలను చెప్పారు.

ధరణిపై విచారణ జరిపించాలి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గత ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన 'ధరణి'పై విచారణ జరిపించాలని సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. ఈ పోర్టల్ పూర్తిగా అవకతవకలతో కూడి ఉందనీ, దీనివల్ల రాష్ట్రంలో నయా భూస్వాములు తయారయ్యారని అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో 'తెలంగాణ భూమి హక్కులు-సంస్కరణలు' అంశంపై జరిగిన లఘుచర్చలో ఆయన మాట్లాడారు. ధరణి వల్ల గ్రామాల్లో అప్రకటిత అల్లకల్లోలం ఏర్పడిందనీ, అప్పటి సీఎం కేసీఆర్ అందరి సలహాలు తీసుకొని, ఐఏఎస్ అధికారి సోమేష్‌కుమార్ మాట మాత్రమే విన్నారని, ఆయన మాయలో ఎలా పడ్డారో అర్థంకావట్లేదన్నారు. ధరణి కేసీఆర్ ప్రభుత్వానికి బూమ్‌రాంగ్ అయ్యిందని చెప్పారు. ధరణిలో కాస్తు కాలమ్ తీసేయడంతో రైతుబంధు, రైతుబీమా వంటి ప్రయోజనాలన్నీ పాత భూస్వాములకే వెళ్లాయని తెలిపారు. ధరణి వల్ల అవినీతి పెరిగిందన్నారు. భూముల సర్వేలోనూ గందరగోళమే ఏర్పడిందనీ, ధరణి పుణ్యాన పేద రైతులు ఉన్న భూములు కోల్పోయి ఏండ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చిందని అన్నారు. సమగ్ర భూ సర్వే చేయనందువల్ల అనేక అవస్థలు ఎదురయ్యాయనీ, రాష్ట్ర ప్రజల ఆస్తుల వివరాలన్నింటినీ ఐఎఫ్ఎల్ఎస్ అనే ప్రయివేటు సంస్థ చేతికి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. సీసీఎల్ఏ తలుచుకుంటే ఏమైనా చేసే పరిస్థితులు కల్పించారనీ, దీనిపై 15 కోట్లకు పైగా సైట్ విజిట్స్ జరిగాయని వివరించారు. ధరణి పూర్తిగా ఫెయిల్ అయ్యిందనీ, ప్రభుత్వం నియమించిన కమిటీ కూడా స్వల్ప సమస్యల్ని పరిష్కరించగలిగిందే తప్ప, మూలాల్లోకి వెళ్లలేకపోయిందన్నారు. ఐఎఫ్ఎస్ఎస్ ఒప్పందాన్ని రద్దు చేయాలనీ, మాన్యువల్‌గా భూసర్వేచేయాలని కోరారు. సాదాబైనమా సమస్యలు పరిష్కరించాలని, అప్పిలేట్ అధికారం కల్పించాలని, కౌలు రైతులకు కౌలు పట్టా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేవాలయ భూములను సాగు చేస్తున్న రైతులకు కౌలు పట్టా ఇవ్వాలనీ, వారికి రైతుబీమా, రైతుబంధు వర్తింప చేయాలని కోరారు. 58, 59 జీవోలు పునరుద్ధరించాలని, సింగరేణి ఏరియాకు పరిమితమైన జీవో నెంబర్ 76ను నిలిపివేయాలని చెప్పారు.

వీఆర్ఏల వారసత్వ ఉద్యోగాలు భర్తీ చేయండి

ఇదే అంశంపై మాట్లాడిన బీఆర్ఎస్ సభ్యులు పల్లా రాజేశ్వరరెడ్డి 3,790 మంది వీఆర్ఏలకు 65 ఏండ్లు పూర్తయ్యాయనీ, వారి వారసులకు ఉద్యో గాలు ఇవ్వాలని కోరారు. దీనికి సంబం ధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 85, 86పై కోర్టు స్టే విధించిందనీ, తాజాగా దాన్ని ఎత్తివేశారని సభ దృష్టికి తీసుకొచ్చారు. మాజీ సర్పంచులకు పెండింగ్ ఇవ్వాలని కోరారు.

సీబీఐ విచారణ జరిపించండి

బీజేపీ శాసన సభాపక్షనేత మహేశ్వరరెడ్డి మాట్లా డుతూ బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరడానికి భూ ఆక్రమణలే కారణ మని అన్నారు. భూ ఆక్రమిత నేతల పేర్లు బయట పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరణిలో అక్రమా లు జరిగితే దానిపై సీబీఐ విచారణ ఎందుకు కోరట్లేదని అడిగారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ వంటి నేతలు అక్రమాలు పాల్ప డ్డారనీ, ఆ సమాచారం తమవద్ద ఉన్నదని అన్నారు.

స్పోర్ట్స్ పాలసీ తెస్తాం

బ్యాగరి కంచెలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

- బీసీసీఐతో సంప్రదింపులు పూర్తి
- త్వరలోనే భూముల కేటాయింపు
- క్రీడల ప్రోత్సాహం కోసం బడ్జెట్‌లో రూ.321 కోట్లు : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ తీసుకొస్తామనీ, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దాన్ని ప్రకటిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. బ్యాగరి కంచెలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియాన్ని నిర్మించబోతున్నామని వెల్లడించారు. దీనిపై బీసీసీఐతో సంప్రదింపులు జరపగా అంగీకరించిందనీ, త్వరలో భూములు కూడా కేటాయిస్తామని తెలిపారు. యువతను వ్యసనాల నుంచి బయటపడేందుకు క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తామనీ, అందులో భాగంగానే గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ బడ్జెట్‌లో రూ.321 కోట్లను కేటాయించామని చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో బిల్లులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. వివిధ రాష్ట్రాల పాలసీలు అధ్యయనం చేసి ఉత్తమ పాలసీని తీసుకొస్తామని స్పష్టం చేశారు. హర్యానాలో అత్యధికంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో క్రీడాకారులు మెడల్స్, పతకాలు సాధిస్తే నేరుగా ప్రభుత్వపరంగా దక్కాల్సినవన్నీ దక్కుతున్నాయని చెప్పారు. మండల కేంద్రాల్లో ప్రభుత్వ భూములుంటే స్టేడియాలు నిర్మించడానికి తమకేమీ అభ్యంతరం లేదన్నారు. వ్యసనాల నుంచి యువతను బయటకు తీసుకు వచ్చేందుకు క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. స్పోర్ట్స్ పాలసీ కోసం ఎవరు సలహాలిచ్చినా స్వీకరిస్తామని చెప్పారు. క్రీడలపై నిర్దిష్టమైన పాలసీ లేకపోవడంతో ఆఫ్రో ఆసియా గేమ్స్ కోసం నిర్మించిన గచ్చిబౌలి స్టేడియం వేడుకలు, పెండ్లీలకు, ఎల్‌బీ, సరూర్‌నగర్ స్టేడియాలు రాజకీయ సభలకు నేడు వేదికలుగా మారాయన్నారు. వాటన్నింటినీ ఆధునీకరించి విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి పెంచాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు.

10.12 గంటల నిలబడటం కష్టమే..కూర్చునే హక్కు కల్పించడంపై పరిశీలిస్తాం : సీఎం

సెక్యూరిటీ గార్డులు, హెూంగార్డులు, నాలుగో తరగతి ఉద్యోగులు, షాపింగ్‌మాల్స్‌లో పనిచేసేవారు విధుల సమయంలో 10 నుంచి 12 గంటల పాటు నిలబడటం కష్టమేననీ, వారికి కూర్చునే హక్కు కల్పించడంపై త్వరలో విధివిధానాలు రూపొందిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. వారికి కూర్చునే సౌకర్యం కల్పించే విషయంపై ఇప్పటికే అమలు చేస్తున్న తమిళనాడు రాష్ట్రంలో అధ్యయనం చేయించి ఒక నిర్ణయానికి వస్తామని తెలిపారు.

అందరూ అంగీకరిస్తే తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు: సీఎం

సభలోని అన్ని పక్షాల వారు అంగీకరిస్తే హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడానికి తనకేం అభ్యంతరం లేదని ప్రకటించారు. సురవరం తెలుగు భాష ఉన్నతీకరించేందుకు కృషి చేశారనీ, తన సాహిత్యంతో, గోల్కొండ పత్రికతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని కొనియాడారు.




భావప్రకటనా స్వేచ్ఛపై దాడులు తీవ్రతరం

ధర్నాలకూ పోలీసుల అనుమతి కావాలా? : కూనంనేని

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

దేశంలోనూ, రాష్ట్రంలోనూ భావప్రకటనా స్వేచ్ఛపై దాడులు తీవ్రమయ్యాయని సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం శాసనసభలో తెలంగాణ సివిల్ న్యాయస్థానాల సవరణ, తెలంగాణ పబ్లిక్ సర్వీసులకు నియామకాల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరు, వేతన స్వరూప సవరణ, తెలంగాణ శాసనాల మార్పు సవరణ బిల్లులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులు ఇందిరా పార్కు వద్ద ధర్నా చేయడానికి అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ధర్నాచౌక్‌ను ఎత్తేస్తే పునరుద్ధరణ కోసం అన్ని పార్టీలూ పోరాటం చేశాయనీ, హైకోర్టు ద్వారా విజయం సాధించాయని గుర్తు చేశారు. అసెంబ్లీ జరిగే సమయంలో ధర్నాలు చేస్తే సభ దృష్టికి వచ్చి సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశతో కార్మికులు ఉంటారన్నారు. వాళ్లేం ఉగ్రవాదులు కాదు.. అసెంబ్లీపై దాడి చేసే వారు కాదు కదా.. కేవలం సమస్యను ఎత్తిచూపాలనే ప్రయత్నంలో భాగంగానే వారు ధర్నాలు చేస్తారన్నారు. కార్మికులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని తప్పు బట్టారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. గత ప్రభుత్వ దారిలో పోవద్దని సూచించారు. ఉపా చట్టం రాష్ట్రంలో యథేచ్ఛగా అమలవుతున్నదన్నారు. మాట్లాడే స్వేచ్ఛ లేకుండా పోయిందనీ, రచయితల సంఘాలపై దాడులు చేస్తున్నారని వాపోయారు. ఎఫ్ఐఆర్ లేకుండానే విచారణల పేరిట జైళ్లలో వేస్తున్నారన్నారు. దేశద్రోహం కేసులు పెడుతున్నారని చెప్పారు. కొత్త చట్టాల పేర్లు చదవలేని విధంగా ఉన్నాయన్నారు. ఏండ్ల తరబడి కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం దిశగా దృష్టిసారించేందుకు జడ్జీలు, సిబ్బంది సంఖ్యను పెంచాలని కోరారు.



కళాకారులకూ ఓ పాలసీ తీసుకురావాలి

రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ తీసుకురావాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కూనంనేని చెప్పారు. క్రీడల్లో యాక్టివ్‌గా ఉండే పిల్లలకు చిన్నతనంలోనే ఉచిత విద్యతో పాటు కోచింగ్ అందించాలని కోరారు. అదే సందర్భంలో కళాకారుల కోసం కూడా ఒక పాలసీ ఉండాలని అభిప్రాయపడ్డారు. వారికి హెల్త్ కార్డులు, రేషన్‌కార్డుల మంజూరు, ఇతరత్రా సదుపాయాల కల్పనపై ఒక నిర్ణయం తీసుకోవాలని కోరారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేసే గ్రూపు–4 ఉద్యోగులు, హోంగార్డులు, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పనిచేసే సెక్యూరిటీ గార్డులు, షాపింగ్ మాల్స్‌లో పనిచేసే కార్మికులు రోజంతా నిలబడి ఉద్యోగం చేయలేకపోతున్నారనీ, తమిళనాడు తరహాల్లో వారికి కూర్చునే హక్కు కల్పిస్తూ ఒక చట్టం తేవాలని విన్నవించారు.

25 ఏండ్లలో నేనెన్నడూ చూడలేదు



- అర్ధరాత్రి తర్వాత ప్రొసీజర్ ఇవ్వడమేంటి?
- సబ్జెక్టుపై సభ్యులు ప్రిపేర్ కావొద్దా? సమగ్ర చర్చ జరగొద్దా? : అక్బరుద్దీన్

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

'సభకు సంబంధించిన కార్యక్రమాల వివరాలను, బిల్లులను అర్ధరాత్రి రెండు గంటలకు ఇవ్వడమేంటి? పొద్దుగాలనే హడావిడిగా చర్చ పెట్టి ఆమోదింపజేయడమేంటి? 25 ఏండ్లుగా తాను సభలో ఉంటున్నాను. ఎన్నడూ ఇలాంటి పద్ధతి చూడలేదు' అంటూ ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం శాసనసభలో బిల్లులపై చర్చ సందర్భంగా ఆయన జోక్యం చేసుకుని మాట్లాడారు. ఒక సబ్జెక్టుపై చర్చ పెట్టే ముందు సభ్యులు సన్నద్ధం కావడానికి కొంత సమయం ఇచ్చేవారని చెప్పారు. ఇప్పుడు అదేం లేదన్నారు. చర్చకు పెట్టే సబ్జెక్టుపై సభ్యులు ప్రిపేర్ అయ్యి రావొద్దా? సమగ్ర చర్చ జరగొద్దా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇది సభకు మంచిది కాదన్నారు. ఈ పద్ధతిని మార్చుకోవాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించాలి

- పాఠశాలల్లో స్పోర్ట్స్ పీరియెడ్‌ను తప్పనిసరి చేయాలి
- మండలిలో చైర్మెన్ సహా పలువురి సభ్యుల సూచన
- విద్యాశాఖకు తగిన ఆదేశాలిస్తాం : డిప్యూటీ సీఎం భట్టి
- శాసనమండలి నిరవధిక వాయిదా



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికితీసి వారిలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించాలని శాసనమండలిలో పలువురు సభ్యులు ప్రభుత్వానికి సూచించారు. శుక్రవారం శాసనమండలిలో పాఠశాలల్లో స్పోర్ట్స్ పీరియెడ్‌ను తప్పనిసరి చేయాలని కోరారు. తెలంగాణ (పబ్లిక్ సర్వీసులకు నియామకాల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధం చేయు) సవరణ బిల్లును మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. నిఖత్ జరీన్, మహమ్మద్ సిరాజ్‌కు గ్రూప్–1 స్థాయి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడం కోసమే ఈ బిల్లును సవరిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యుడు మధుసూదనాచారి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. క్రీడాకారులను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించాలని కోరారు. మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో పాఠశాలల్లో క్రీడల పీరియెడ్ గంటపాటు తప్పనిసరిగా ఉండేదని గుర్తు చేశారు. దాన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గురుకులాల్లో స్పోర్ట్స్ పీరియెడ్ ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణ, సరైన ప్రోత్సాహం లేక, ఆర్థిక సమస్యలతో క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పతకాలు వచ్చిన తర్వాత కాకుండా పతకాలు తెచ్చేలా క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు. కాంగ్రెస్ సభ్యుడు మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు తప్ప భౌతికంగా ఒత్తిడికి గురి కావడం లేదని చెప్పారు. పాఠశాలల్లో తప్పనిసరిగా క్రీడాస్థలం ఉండాలనీ, విద్యార్థులు ఆటలు ఆడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ గతంలో గంటపాటు క్రీడల పీరియెడ్ ఉండేదని గుర్తు చేశారు. సభ్యుల సూచన మేరకు పాఠశాల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలిస్తామని చెప్పారు. పాఠశాలల్లో తప్పనిసరిగా స్పోర్ట్స్ పీరియెడ్ ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆగస్టు 15, జనవరి 26న క్రీడల పోటీలు నిర్వహించేలా చర్యలు చేపడతామని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలను నిర్మిస్తామన్నారు. నైపుణ్యం ఉన్న క్రీడాకారులను తయారు చేస్తామని చెప్పారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ప్రజాప్రతినిధులకు కూడా స్పోర్ట్స్ మీట్, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. నిరంతరం మేథోమథనం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. పార్లమెంటు తరహాలో కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌ను ఏర్పాటు చేస్తామని వివరించారు. మంచి గ్రంథాలయం ఉంటుందని చెప్పారు. అందుకోసం రూ.30 కోట్లు కేటాయించామని అన్నారు. చట్టసభలకు దగ్గరలోనే నెలరోజుల్లో ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం తెలంగాణ (పబ్లిక్ సర్వీసులకు నియామకాల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధం చేయు) సవరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్టు చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టిన తెలంగాణ సివిల్ న్యాయస్థానాల సవరణ బిల్లు, తెలంగాణ శాసనముల (సంక్షిప్త పదముల మార్పు) బిల్లును ఆమోదిస్తున్నట్టు చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చెప్పారు. సభ ఆరు రోజులపాటు, 20 గంటలు జరిగిందనీ, ఐదు బిల్లులకు ఆమోదం తెలిపామని వివరించారు. అనంతరం శాసనమండలిని నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

ఫిబ్రవరిలో డీఎస్సీ, మేలో గ్రూప్–2 నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

ఆయా నియామక సంస్థలు ప్రకటిస్తాయని వివరించారు.

జాబ్ క్యాలెండర్ 2024–25 వివరాలు

నోటిఫికేషన్ పేరు	నోటిఫికేషన్ తేదీ	పరీక్ష తేదీ	నియామక సంస్థ
1. గ్రూప్–1 (మెయిన్స్)	ఫిబ్రవరి –2024	అక్టోబర్–2024	టీజీపీఎస్సీ
2. గ్రూప్–3	డిసెంబర్–2022	నవంబర్–2024	టీజీపీఎస్సీ
3. ల్యాబ్‌టెక్నీషియన్ (గ్రేడ్–2) నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్‌నర్స్)/ఫార్మాసిస్ట్ గ్రేడ్–2/ ఫార్మాసిస్ట్ (ఆయూష్)	సెప్టెంబర్–2024	నవంబర్–2024	ఎంహెచ్ఎస్ఆర్‌బీ
4. గ్రూప్–2	డిసెంబర్–2022	డిసెంబర్–2024	టీజీపీఎస్సీ
5. ఇంజినీరింగ్ ఇతర పోస్టులు, (టీజీ ట్రాన్స్‌కో, టీజీఎన్‌పీడీసీఎల్, టీజీఎస్‌పీడీసీఎల్)	అక్టోబర్–2024	జనవరి–2025	టీజీట్రాన్స్‌కో
6. గెజిటెడ్ కేటగిరీ ఇంజినీరింగ్ సర్వీసులు	అక్టోబర్–2024	జనవరి–2025	టీజీపీఎస్సీ
7. టెట్	నవంబర్–2024	జనవరి–2025	విద్యాశాఖ
8. గ్రూప్–1 (ప్రిలిమ్స్)	అక్టోబర్–2024	ఫిబ్రవరి–2025	టీజీపీఎస్సీ
9. గెజిటెడ్ స్కేల్ ఇతర ప్రొఫెషనల్ సర్వీసులు	జనవరి–2025	ఏప్రిల్–2025	టీజీపీఎస్సీ
10. డీఎస్సీ	ఫిబ్రవరి–2025	ఏప్రిల్–2025	విద్యాశాఖ
11. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్	ఫిబ్రవరి–2025	మే–2025	టీజీపీఎస్సీ
12. టెట్	ఏప్రిల్–2025	జూన్–2025	విద్యాశాఖ
13. గ్రూప్–1 మెయిన్స్	--	జులై–2025	టీజీపీఎస్సీ
14. ఎస్ఐ సివిల్, ఇతర సివిల్, ఇతర పోస్టులు ప్రిలిమ్స్	ఏప్రిల్–2025	ఆగస్టు–2025	టీజీపీఆర్బీ
15. కానిస్టేబుల్ సివిల్, ఇతర పోస్టులు ప్రిలిమ్స్	ఏప్రిల్–2025	ఆగస్టు–2025	టీజీపీఆర్బీ
16. డిగ్రీ కాలేజీల్లో అకడమిక్ పోస్టులు	జూన్–2025	సెప్టెంబర్–2025	టీజీపీఎస్సీ
17. గురుకుల, డిగ్రీ లెక్చరర్లు	జూన్–2025	సెప్టెంబర్–2025	టీఆర్ఈఐబీ
18. గ్రూప్–2 (ఎఫ్ఆర్‌వో కలిపి)	మే–2025	అక్టోబర్–2025	టీజీపీఎస్సీ
19. గ్రూప్–3 (గ్రూప్–4 పోస్టులు కలిపి)	జులై–2025	నవంబర్–2025	టీజీపీఎస్సీ
20. ఎగ్జిక్యూటివ్ క్యాడర్	జులై–2025	నవంబర్–2025	సింగరేణి

కాకతీయుల కళాతోరణం తీసేయొద్దు

- మహేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో రాచరిక చిహ్నాలను తొలగించాలని బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం శాసనసభలో తెలంగాణ సివిల్ న్యాయస్థానాల సవరణ, తెలంగాణ పబ్లిక్ సర్వీసులకు నియామకాల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరు, వేతన స్వరూప సవరణ, తెలంగాణ శాసనాల మార్పు సవరణ బిల్లులకు మద్దతు తెలుపుతున్నా మన్నారు. రాష్ట్ర చిహ్నంలోని కాకతీయుల కళాతోరణాన్ని ప్రభుత్వం తీసేయబోతున్నట్టు తమ దృష్టికి వచ్చిందనీ, ఆ నిర్ణయం సరిగాదని చెప్పారు. రాచరికపు చిహ్నాలు తొలగించాలనీ, టీఎస్‌ను టీజీగా మార్చాలనే ప్రభుత్వ నిర్ణయంపై తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని స్పష్టం చేశారు. సివిల్ కోర్టులు అద్దెభవనాల్లో ఇంకా కొనసాగటం ఏంటన్నారు. గత ప్రభుత్వం పదేండ్లలో వాటిని పూర్తిగా విస్మరించిందన్నారు. కొత్త కోర్టు భవనాలు కట్టాలని కోరారు. జడ్జీలను, కోర్టుల సంఖ్యను పెంచాలని సూచించారు.

హైదరాబాద్‌లో ఆక్రమణల నివారణకే హైడ్రా

వందేండ్ల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకునే ఏర్పాటు

శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్ర రాజధానిలో ఆక్రమణల నివారణకే హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తి పరిరక్షణ ఏజెన్సీ (హైడ్రా)ని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శరవేగంగా విస్తరిస్తోన్న నగరాన్ని, రాబోయే వందేండ్లలో దాని అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆ ఏజెన్సీని ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. శుక్రవారం శాసనసభలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ హైడ్రాపై స్వల్పకాలిక చర్చను చేపట్టారు. ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, బీజేపీ సభ్యుడు పాయల్ శంకర్, కాంగ్రెస్ సభ్యుడు దానం నాగేందర్ తదితరులు చర్చలో పాల్గొన్నారు. వారు లేవనెత్తిన వివిధ అంశాలకు సీఎం రేవంత్ సమాధానమిస్తూ గంటన్నరపాటు సుదీర్ఘంగా ప్రసంగించారు. చంద్రబాబు, వైఎస్ హయాంలో జరిగిన హైదరాబాద్ అభివృద్ధిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, వాటిలోని లోపాలను ఎత్తి చూపారు. అదే సమయంలో మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా పలుమార్లు సెటైర్లు విసిరారు. వారు గతంలో చేసిన వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ ఎద్దేవా చేశారు.

చారిత్రాత్మక కట్టడాలతో హైదరాబాద్ అద్భుత నగరంగా అభివృద్ధి చెందిందని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో గంటకుపైగా కురిసిన రెండు సెంటీమీటర్ల వర్షపాతాన్ని దృష్టిలో ఉంచుకుని ఇక్కడ డ్రయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. వాతావరణంలో చోటు చేసుకుంటున్న విపరీతమైన మార్పుల వల్ల కుంభవృష్టి కురుస్తోందనీ, దీంతో అకస్మాత్తుగా వరదలు సంభవిస్తున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఆయా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు వీలుగా హైడ్రాను ఏర్పాటు చేశామన్నారు. మున్ముందు నాలాలను ఎవరైనా ఆక్రమించాలని భావిస్తే వారి గుండెల్లో గుబులు పుట్టిస్తామని హెచ్చరించారు. అలాంటి అద్భుతమైన వ్యవస్థను తీసుకొస్తామని వివరించారు. తద్వారా హైదరాబాద్ ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఈ నగరానికి 1965లో మంజీరా జలాలను తరలించారని గుర్తు చేశారు. 1982లో సింగూరు జలాలు, 2004లో కృష్ణా ఫేజ్–1, 2008 కృష్ణా ఫేజ్–2 ద్వారా కాంగ్రెస్ హైదరాబాద్‌కు తాగునీరందించిందని వివరించారు. 2014లో కృష్ణా ఫేజ్–3కి సంబంధించి 90శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఇలాంటి వాస్తవాలను మరుగుపరిచి బీఆర్ఎస్ నేతలు తామే 2015లో హైదరాబాద్‌కు తాగునీటిని తెచ్చినట్టు చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు.

ఆ పార్టీకి చెందిన సభ్యులు మాట్లాడితే... రాష్ట్రంలో హత్యలు, లైంగికదాడులు జరుగుతున్నాయంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని సీఎం ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో హైదరాబాద్ సింగరేణి కాలనీలో గంజాయి మత్తులో ఒక ఆడబిడ్డపై లైంగికదాడి చేస్తే కనీసం ఆ కుటుంబాన్ని ప్రభుత్వం వైపు నుంచి పరామర్శించలేదని విమర్శించారు. మొయినాబాద్ దగ్గర బీఆర్ఎస్‌కు చెందిన వ్యక్తి హత్యాచారం చేస్తే అతడిపై ఏం చర్యలు తీసుకున్నారంటూ ప్రశ్నించారు. ఇవన్నీ మరిచి అబద్ధాల ప్రాతిపదికన తమ ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తున్నారని వాపోయారు. గతంలో రాష్ట్రంలో పాన్ డబ్బాల్లో కూడా గంజాయి దొరికే పరిస్థితి ఉంది, ఇప్పుడు ఆ దుస్థితి ఉందా..? అని ప్రశ్నించారు. 'మీ హయాంలో కాళేశ్వరం కడితే, కూలిపోయింది, కానీ మూసీ ప్రక్షాళనకు సంబంధించి మేం పని మొదలు పెట్టకముందే కేటీఆర్ డీపీఆర్ అడుగుతున్నారు..ఎందుకు అంత తొందర మీకు, కాంట్రాక్టర్లతో మాట్లాడుకుని కమీషన్లు దండుకోవటానికా? మేం 80 వేల పుస్తకాలు చదివామని చెప్పుకోవడం లేదు..80 వేల పుస్తకాల నాలెడ్జ్‌తో మీరు కట్టిన మేడిగడ్డ మేడిపండైంది.' అని రేవంత్ ఎద్దేవా చేశారు.

రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పదేండ్లు పాలించిందనీ, తమ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు కూడా కాకముందే ఏదో జరిగిపోయినట్టు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారని సీఎం విమర్శించారు. తెలంగాణ ప్రాంతాన్ని రెండొందల ఏండ్లు పాలించిన నిజాం నవాబులే ప్రజాస్వామ్యానికి తలొగ్గారని వ్యాఖ్యానించారు. పదేండ్లు పాలించిన మీరెంత? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆమోదం ఉంటే నాయకులవుతారు తప్ప ఎదుటి వారిని అవహేళన చేస్తే కాదంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి చురకలంటించారు. కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి హైదరాబాద్‌కు గోదావరి నీటిని తరలించారనీ, అయితే మిషన్ భగీరథ వల్లే ఆ పట్టణానికి నీళ్లు వచ్చాయంటూ కేటీఆర్ చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. హైదరాబాద్‌కు వచ్చే పైప్‌లైన్‌కు మధ్యలో రంధ్రం చేసి గజ్వేల్‌కు నీళ్లించింది వాస్తవం కాదా? ఈ విషయంపై చర్చకు సిద్ధమా..? అని ముఖ్యమంత్రి సవాల్ విసిరారు. గత సీఎం తన విలాసవంతమైన జీవితం కోసం ప్రగతి భవన్‌ను, ఆఫీసు కోసం సచివాలయాన్ని నిర్మించారు తప్ప ప్రజల కోసం ఆయన చేసిందేమీ లేదని విమర్శించారు. పాత సచివాలయంలోని ఆలయానికి వందల ఏండ్ల చరిత్ర ఉందనీ, అయినా తన సెంటిమెంటు కోసం ప్రజల సెంటిమెంటును కేసీఆర్ ఫణంగా పెట్టారని దుయ్యబట్టారు. అందుకే ఇప్పుడు దిక్కులేని పరిస్థితిని అనుభవిస్తున్నారని వ్యాఖ్యానించారు.

రాష్ట్రాభివృద్ధికి కలిసి రావాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి తాను ఇప్పటికే పలుమార్లు విజ్ఞప్తి చేసినా, ఆయన ముందుకు రావటం లేదని సీఎం ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి ప్రధాని మోడీని కలుద్దామంటూ తాను ప్రతిపాదించానని తెలిపారు. అయినా కిషన్‌రెడ్డి స్పందించటం లేదని వాపోయారు. బహుశా తన పాత మిత్రుడు (కేసీఆర్)కు కోపం వస్తుందనే కారణంతోనే ఆయన ముందుకు రావటం లేదన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, గ్రాంట్లు, అనుమతులను సాధించేందుకు ప్రభుత్వంతో కలిసి రావాలంటూ రేవంత్ ఈ సందర్భంగా బీజేపీ సభ్యులకు సూచించారు. రాష్ట్రాన్ని, హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని సీఎం పిలుపునిచ్చారు.

స్కిల్ యూనివర్సిటీ బిల్లుకు మండలి ఆమోదం

- విపక్షాలతో పాటు చైర్మెన్ పలు సూచనలు
- పరిగణనలోకి తీసుకుంటామని చెప్పిన మంత్రి దుద్దిళ్ల



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

"యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ" బిల్లుకు శాసన మండలి శుక్రవారం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ, ఎంఐఎం మొదలగు సభ్యులందరూ తమ మద్దతు తెలిపారు. దాంతో బిల్లును ఆమోదిస్తున్నట్టు స్పీకర్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. బిల్లుపై జరిగిన చర్చలో స్పీకర్‌తో పాటు అన్ని పార్టీల ఎమ్మెల్సీలు పాల్గొని పలు సూచనలు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్‌ను గ్రామాలకు అనుసంధానం చేయాలని రవిందర్‌రావు కోరగా, కులవృత్తులను ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం చేయాలని తాత మధు సూచించారు. కొన్ని రంగాల్లో చదువుతో సంబంధం లేకుండా నైపుణ్యం ఉంటుందనీ, అలాంటి వాటిలో విద్యార్హతలను ప్రామాణికంగా కాకుండా వారి ఆసక్తి, స్కిల్‌ను పరిగణనలోకి తీసుకుని శిక్షణ అందించాలని భాను ప్రసాద్‌రావు విజ్ఞప్తి చేశారు.

టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ కోసం 200 ఎకరాల భూమిని కేటాయించారనీ, 13 ఏండ్లు గడిచినా ఇప్పటి వరకు ఎలాంటి పనులు ప్రారంభం కాలేదని అన్నారు. అలాంటి కంపెనీలపై ఒత్తిడి తెచ్చి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

అడ్మిషన్లలో పేదలకు ఫీజు రాయితీలపై స్పష్టమైన ప్రకటన చేయాలని మీర్జా రియాజిల్ హసన్ ఎఫెండీ కోరగా, ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యంలో శిక్షణ అందించాలని దేశపతి శ్రీనివాస్ సూచించారు. రాష్ట్రంలోని ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ యూనివర్సిటీతో అనుసంధానం చేయాలని కోటిరెడ్డి, మహేష్‌కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. అనంతరం మండలి చైర్మెన్ చర్చలో పాల్గొని పలు సూచనలు చేశారు. రాష్ట్రంలోని ఆగ్రో, డెయిరీతో పాటు వ్యవసాయ అనుబంధ పరిశ్రమల్లో ఈ విద్యాసంస్థను భాగస్వామ్యం చేయాలని కోరారు. సాంకేతిక, ఇతర రంగాల్లో శిక్షణ తీసుకున్న వారు నేరుగా ప్రభుత్వ ఉద్యోగమని వెళ్లకుండా వారికి స్వయం ఉపాధి కల్పించేలా ప్రోగ్రామ్ డిజైన్ చేయాలని గుత్తా విజ్ఞప్తి చేశారు.

అనంతరం సభ్యులు లేవనెత్తిన అంశాలపై ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమాధానం చెప్పారు. అడ్మిషన్లు, ఫీజు రాయితీ, కరిక్యులం, గ్రామీణ విద్యార్థులకు ప్రాధాన్యత తదితర అంశాలపై సర్కార్ సానుకూలంగా ఉందని చెప్పారు. సభ్యులు చేసిన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.

నవతెలంగాణ

మనం నమ్మి పోరాడే క్రమంలో ఓటమిని చూసి
సత్యాన్ని వదులుకోకూడదు - అబ్రహం లింకన్

శనివారం 3 ఆగస్టు 2024
www.navatelangana.com

సంపాదకీయం

మృత్యుఘోష



కొండలు అమాంతం కదిలొచ్చి/ ఇండ్లను కబళించాయి/ అర్ధరాత్రి వానచినుకు చేసిన ప్రళయనాదానికి/ ఊళ్లకు ఊళ్లు శ్మశానాలు అయ్యాయి.ఆకాశానికి చిల్లులు పడినట్లు దంచికొట్టిన జడివాన, ముంచెత్తిన వరదలకు కొండచరియలు విరిగిపడి కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లా చిగురుటాకులా వణికిపోయింది. ఇప్పటివరకు రెండువందల ఎనభై మంది మృతి చెందినట్టు అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. సహాయ చర్యలను ముమ్మరం చేసింది. యాభై శిబిరాల్లో బాధితులకు సహాయ చర్యలు కొనసాగిస్తున్నది. అయితే ఈ విషాదంనుంచి తేరుకోకముందే గురు,శుక్రవారాల్లో హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లా, ఉత్తరాఖండ్, కర్నాటక, సిక్కింలలోనూ కొండచరియలు జారిపడి మరికొంతమంది ప్రాణాలు హరించాయి. మృతుల లెక్క తేలాల్సి వుంది. యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన ఈ ప్రకృతి విలయం వెనుక కారణాలున్నప్పటికీ, ఇలాంటి విపత్తు సంభవించిన సమయంలో ఆదుకోవాల్సిన కేంద్రం బాధ్యత నుంచి తప్పించు కుంటున్న వైఖరి ఏమాత్రం సరికాదు!

మృత్యు రక్కసి విరుచుకుపడిన ప్రాంతంలో 48 గంటల్లో 572 మి.మీ వర్షపాతం నమోదైంది. ఈ స్థాయి వర్షపాతం వయనాడ్ జిల్లా కనీవిని ఎరుగదు. భారత వాతావరణ పరిశోధన సంస్థ (ఐఎండి) కూడా ఈ వర్ష బీభత్సాన్ని అంచనా వేయలేకపోయింది.అరేబియా సముద్రపు ఉష్ణోగ్రతలు భారీగా పెరగడం కూడా ఉత్పాతానికి కారణంగా చెబుతున్నారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్ మంగళవారం తెల్లవారుజాము నుండి నిరంతరంగా సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించి మరి అందరి సూచనలతో సీఎం ముందుకు పోతున్నారు.

నిన్న కేరళ... నేడు ఉత్తరాఖండ్ సిక్కింలు.. పర్యావరణం పగబడితే... ఫలితమిలాగే ఉంటుంది. ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడిన కొండలు,కోనలను విచ్చలవిడిగా తొలుస్తుంటే ఇంతటి మహా విషాదాలే చోటుచేసుకుంటాయి నిత్యం. గతేడాది చార్ ధామ్ ఆల్-వెదర్ హైవే ప్రాజెక్ట్ నిర్మాణంలోని టన్నెల్‌లో చిక్కుకున్న కూలీలు రెండురోజుల తర్వాత ప్రాణాపాయంతో బయటపడ్డారు. ఈ ఏడాది యాత్ర ప్రారంభమైన ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు యాభైరెండు మంది యాత్రికులు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేక చనిపోయినట్టు సమాచారం. ఇలా ప్రకృతి ప్రకోపానికి ప్రాంతాలు, పట్టణాలే కాదు, రాష్ట్రాలూ అతలాకుతలమవుతున్నాయి. కేరళలో చోటుచేసుకున్నది మాటలకందని మహా విషాదం! సోమవారం అర్ధరాత్రి దాటాక ఒక్కసారిగా వెల్లువెత్తిన బురద, కొండరాళ్ల ధాటికి మూడు వందల మందికి పైగా నిద్రలోనే సమాధి అయ్యారు. మరెందరో గల్లంతయ్యారు. వందల ఇండ్లు పేకమేడల్లా కుప్పకూలాయి. ఆ శిధిలాల కింద నుంచి వినిపించే ఆర్తనాదాలు హృదయాన్ని మెలిపెడుతున్నాయి. చెట్టుకొకరు పుట్టకొకరుగా మిగిలిన స్థానికులను చూసి అందరి కండ్లు చెమ్మగిల్లుతున్నాయి. మరు భూములను తలపిస్తున్న వయనాడ్ గ్రామాల్లో సైన్యం, ఎన్‌డీఆర్ఎఫ్ బలగాలు తీరిక లేకుండా శ్రమిస్తూ బాధితులకు బాసటగా నిలుస్తున్నాయి.

2018 ఆగస్టులోనూ భీకర వర్షాలు, వరదలతో ఆ రాష్ట్రం కకావికలమైంది. కేరళకు ప్రకృతి విపత్తులు కొత్తేమీ కాదు. కొన్నేండ్లుగా అనేక విపత్తులను ఎదుర్కొంటోంది. కానీ, ఇప్పుడు వయనాడ్‌లో చోటుచేసుకున్నది ఆ రాష్ట్ర చరిత్రలోనే అతి పెద్ద విపత్తులలో ఒకటి. మెప్పాడి పంచాయతీ పరిధిలోని ముండక్కై, అట్టామల, నూల్‌పూజా గ్రామాలతో పాటు, చూరాలమల పట్టణంలోనూ బీభత్స దృశ్యాలు చోటుచేసుకున్నాయి. నివాస స్థలాలు ఉండాల్సిన చోట బురదమట్టి దిబ్బలు కనపడుతున్నాయి. ముండక్కై గ్రామం స్థానంలో మట్టి, బురద, రాళ్ల నేలకూలిన చెట్లతో నిండిన నది ప్రవహిస్తోందంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతను తెలియచేస్తాయి. మరోవైపు ఘటనా స్థలానికి కిలోమీటరు దూరంలో ఉన్న చలియార్ నదిలో ఛిద్రమైన మృత దేహాలు కొట్టుకు వస్తూనే ఉన్నాయి. ప్రమాదం జరిగిన ప్రదేశంలోకన్నా, ఈ నదిలోనే ఎక్కువ మృతదేహాలను రక్షణ సిబ్బంది వెలికి తీస్తున్నారు. కొండచరియలు విరిగి నదిలో పడటంతో రెండింతలైన బురద మట్టి ప్రవాహం ఊళ్లకి ఊళ్లు ముంచెత్తింది. కిలో మీటర్ల పొడవునా, కొన్ని అడుగుల మేర ఎక్కడ చూసినా బురద మట్టే కనపడుతోంది. ఇండ్లు, ఆస్పత్రులు, బడులు, ప్రార్థనాలయాలు అన్నీ ఆ మట్టి కిందే. దీంతో సహాయ చర్యలు ఎక్కడి నుండి ప్రారంభించాలో తెలియని అగమ్య పరిస్థితి. రెస్క్యూ సిబ్బందికే ఇది ఏ స్థాయిలో విపత్తో అర్థం కాని దుస్థితి.

మృత్యు రక్కసి విరుచుకుపడిన ప్రాంతంలో 48 గంటల్లో 572 మి.మీ వర్షపాతం నమోదైంది. ఈ స్థాయి వర్షపాతం వయనాడ్ జిల్లా కనీవిని ఎరుగదు. భారత వాతావరణ పరిశోధన సంస్థ (ఐఎండి) కూడా ఈ వర్ష బీభత్సాన్ని అంచనా వేయలేకపోయింది. అరేబియా సముద్రపు ఉష్ణోగ్రతలు భారీగా పెరగడం కూడా ఉత్పాతానికి కారణంగా చెబుతున్నారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్ మంగళవారం తెల్లవారుజాము నుండి నిరంతరంగా సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించి మరి అందరి సూచనలతో సీఎం ముందుకు పోతున్నారు. మరోవైపు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, స్థానిక ఎంపీ రాహుల్ గాంధీ ఆ ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలకు ధైర్యం చెబుతున్నారు. ఈ ప్రమాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి ఉదారంగా ఆదుకోవాలని సీఎం కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ దిశలో తక్షణం కేంద్రం ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలనైతే పంపింది కానీ, ఈ మహా విషాదాన్ని సైతం కేంద్ర బీజేపీ రాజకీయం చేస్తోంది. కేరళ ప్రభుత్వంపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నిందా పూర్వక వ్యాఖ్యలు చేయడం తగని పని. బాధిత ప్రజానీకాన్ని ఆదుకోవడంపైనే అందరూ సర్వశక్తులను ఒడ్డి, సహకారం సమకూర్చి, ప్రకృతి విలయంలో చిక్కుకున్నవారిని సురక్షితులను చేయాలి.

గుణపాఠాలు నేర్వని మోడీ సర్కార్



జయతీ ఘోష్

భారతదేశంలో కేంద్ర బడ్జెట్ గురించి జరిగిన ప్రచారం అతిశయోక్తిగా మారింది, అయితే అందరి దృష్టిని ఆకర్షించింది. ఎందుకంటే అది కేంద్ర ప్రభుత్వ స్వభావాన్ని, ఉద్దేశ్యాల్ని తెలియజేస్తుంది. మిత్రపక్షాల మద్దతుపై ఆధారపడే మైనార్టీ ప్రభుత్వంగా నరేంద్రమోడీ ప్రభుత్వం ఎలా పని చేస్తుంది, ఆర్థిక వ్యవస్థనెలా నడుపుతుందనే విషయం గురించి ఈ పూర్తి స్థాయి కేంద్ర బడ్జెట్ మనకు ఏమి చెపుతుంది?మొదటగా, కొన్ని సంవత్సరాల తిరస్కరణ అనంతరం చివరికి, నిరుద్యోగమే ఒక పెద్ద సమస్య అని కేంద్ర ప్రభుత్వం అంగీకరించే పరిస్థితికి వచ్చింది. అయితే ఇబ్బంది ఏమిటంటే, ఇప్పటివరకు ప్రభుత్వం ఈ సమస్యను విస్మరించింది. దానిని ఎదుర్కొనే వ్యూహం అంటూ ఒకటి ప్రభుత్వం వద్ద లేదు. కాబట్టి బడ్జెట్ ప్రసంగం, 'ఎంప్లాయ్‌మెంట్' అనే పదాన్ని ఏర్పరచడానికి పది వేరు వేరు పదబంధాల్లో దాని లక్ష్యాలను సంగ్రహించాల్సి వచ్చింది. కానీ అసలు విషయానికి సంబంధించిన అంశాలు దానిలో తక్కువగా ఉన్నాయి. నిలిచిపోయిన ఉపాధి అవకాశాల కల్పనకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి, నిలిచిపోయిన ఉపాధి అవకాశాలకు గల కారణాలను తెలుసుకోవడం కనీస అవసరం. కానీ ఈ ప్రభుత్వానికి ఆ పనిచేయడం ఇష్టం లేదనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. అయితే వాటికి గల కారణాలు కూడా స్పష్టంగానే ఉన్నాయి.

ఉపాధి సవాలు

స్వల్ప ఉపాధికల్పన అనేది, భారతీయ అభివృద్ధి క్రమంలో ఒక దీర్ఘకాలిక సమస్య. అయితే గడిచిన దశాబ్దం అత్యంత దారుణమైన కాలం. సంఘటిత, అసంఘటిత రంగాలు రెండింటిలో ఉపాధి అవకాశాలు దాదాపుగా పెరగలేదు. కేవలం 'ఫ్యామిలీ ఎంటర్‌ప్రైజెస్‌లో చెల్లింపుల్లేని సహాయకుల' కారణంగానే ఇటీవల కాలంలో మహిళల ఉపాధి కొద్దిగా పెరిగినట్టు నమోదైంది. వీరు, నమోదైన మహిళా 'కార్మికుల్లో' 37శాతం పైగా ఉన్నారు. గడచిన దశాబ్ద కాలానికి పైగా చాలామంది కార్మికులకు నిజ వేతనాలు కూడా నిలిచిపోయి,దాదాపు సగానికి తగ్గాయి.

దీని ఫలితంగా సామూహిక వినియోగం ఆగిపోయి, దేశీయ మార్కెట్లలో వృద్ధి లేకుండా పోయింది. ఉపాధి సృష్టిని నిలిపివేసే ఒక హానికరమైన వృత్తం ఏర్పడింది. తగినంత డిమాండ్ లేకపోవడం వల్ల ఇప్పుడు పెట్టుబడి పైన నిర్బంధం ఏర్పడింది. ఈ పెట్టుబడి, 2007-08లో జీడీపీ లో 36శాతంగా ఉంటే 2023-24 లో 31శాతం కన్నా తక్కువగా ఉంది. ఈ క్రమంలో సాంకేతిక మార్పులు అంటే ఉత్పత్తి చేయబడిన వస్తువులు, నూతన సేవలు - ఈ రెండింటికి సంబంధించిన సంఘటిత రంగంలో భారీస్థాయి ఉత్పత్తికి చాలా నైపుణ్యం కలిగిన కార్మికుల అవసరం ఉంటుంది.

ఈ బడ్జెట్ నుండి మనం చేసే రెండవ దురదృష్టకరమైన నిర్ధారణ ఏమంటే, ఇటీవల జరిగిన ఎన్నికల్లో తగిలిన ఎదురుదెబ్బల నుండి మోడీ ప్రభుత్వం ఎలాంటి గుణపాఠాల్ని నేర్చుకోలేదు. ఇది ఇంతకుముందు అనుసరించిన విధానాలనే మూడు కీలకమైన అంశాల్లో కొనసాగిస్తుంది. ఆ మూడు: వాస్తవాన్ని దాచిపెట్టడానికి అనుసరించే నైపుణ్యమైన వ్యూహం పట్ల మితిమీరిన ప్రేమ; తీవ్ర రాజకీయ, ఆర్థిక కేంద్రీకరణ ;ధనికుల నుండి పేదలకు వ్యాపించే ఆర్థిక వ్యవస్థకు అనుకూలమైన ఉన్నత వర్గాల పైన ఆధారపడడం. ఇవి దేశానికి ప్రమాదకరమే కాక ఎలాంటి రాజకీయ ప్రయోజనాలను కూడా నెరవేర్చవు.

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పిస్తాయి. కానీ అవి గడిచిన దశాబ్ద కాలంలో వరుసగా అనేకసార్లు దెబ్బలు తిన్నాయి. అవి:2016లో పెద్ద నోట్ల రద్దు, 2017లో దెబ్బతిన్న జీఎస్టీ రోల్‌ఔట్, 2020-2021 కాలంలో కోవిడ్-19 కారణంగా అనాగరికమైన లాక్ డౌన్‌లు (ఎలాంటి నష్టపరిహారం లేకుండా). అయినా బతికి బయటపడడం ఆశ్చర్యమే. భారీ సంఖ్యలో ఖాళీలున్నా కనీస వేతనాలు కూడా లేని అనేకమంది మహిళా 'స్కీం కార్మికుల'తో సహా కాంట్రాక్ట్, క్యాజువల్ కార్మికులపై ఎక్కువగా ఆధారపడడంతో ప్రభుత్వ ఉపాధి అవకాశాలు కూడా నిలిచిపోయాయి.ఫలితంగా స్వయం ఉపాధి పని ఈ భూభాగంలో ఆధిపత్యం చెలాయిస్తుంది. వృత్తిగా వ్యవసాయం లాభదాయకం కాకపోయినప్పటికీ ప్రజలు వ్యవసాయంలోనే ఉంటున్నారు ఎందుకంటే దానికి వెలుపల వారికి కొన్ని అవకాశాలున్నాయి. నిరుద్యోగ సమస్యను పరిష్కారించాలంటే ఈ సమస్యలన్నింటినీ పరిష్కారించాలి.

అయితే బడ్జెట్ ఈ సమస్యల్ని వేటినీ స్పృశించలేదు. దానికి బదులుగా యువత నిరుద్యోగ సమస్య పరిష్కారానికి గాను చిన్నచిన్న చర్యల్ని 'ఉపాధి - అనుసంధాన ప్రోత్సాహకం' ప్రధానంగా సంఘటితరంగ కార్మికులకు, వారి యజమానులకు ప్రతిపాదించారు. సంఘటితరంగ ఉపాధిలో కొత్తగా నియమితులైన వారికోసం ఒక పరిమిత కాలానికి ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌కు లేదా పెన్షన్ ఫండ్‌కు చిన్న రాయితీని చెల్లించే విధంగా మూడు పథకాలు వర్తిస్తాయి. దీని ద్వారా ప్రతీ వ్యక్తికీ అందే పైకం కొద్ది మొత్తంలోనే ఉంటుంది. అధ్వాన్నమైన విషయం ఏమంటే, అవి మొత్తం ఉపాధిలో చిన్న భాగంగా ఉన్న సంఘటితరంగంలోని ఉద్యోగులకే పరిమితమయ్యాయి.

అయితే ఈ విధానాల కోసం మోడీ ప్రభుత్వం తమ స్వంత ప్రణాళికను అనుకరిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంది. కానీ ఈ విధానంలో విస్తృతి, సారం లోపించింది కాబట్టి అనుకరించిన వారెవరైనా వారి ప్రతిపాదిత పథకాన్ని చదవలేదు, అవగాహన చేసుకోలేదు. ఏదీ ఏమైనా దేశం ఎదుర్కొంటున్న విపరీతమైన ఉపాధి సవాలు పరిష్కారానికి ఈ విధానం చేసేది చాలా తక్కువే.

ఈ బడ్జెట్ నుండి మనం చేసే రెండవ దురదృష్టకరమైన నిర్ధారణ ఏమంటే, ఇటీవల జరిగిన ఎన్నికల్లో తగిలిన ఎదురుదెబ్బల నుండి మోడీ ప్రభుత్వం ఎలాంటి గుణపాఠాల్ని నేర్చుకోలేదు. ఇది ఇంతకుముందు అనుసరించిన విధానాలనే మూడు కీలకమైన అంశాల్లో కొనసాగిస్తుంది. ఆ మూడు: వాస్తవాన్ని దాచిపెట్టడానికి అనుసరించే నైపుణ్యమైన వ్యూహం పట్ల మితిమీరిన ప్రేమ; తీవ్ర రాజకీయ, ఆర్థిక కేంద్రీకరణ ;ధనికుల నుండి పేదలకు వ్యాపించే ఆర్థిక వ్యవస్థకు అనుకూలమైన ఉన్నత వర్గాల పైన ఆధారపడడం. ఇవి దేశానికి ప్రమాదకరమే కాక ఎలాంటి రాజకీయ ప్రయోజనాలను కూడా నెరవేర్చవు.

ఆర్థిక వివరాల సమర్పణలో ప్రభుత్వం అనుకూలమైన అంశాల్ని ఎంపిక చేసుకోవడం ద్వారా మోసపూరితంగా వ్యవహరించింది. మోడీ ప్రభుత్వం యొక్క ప్రధానమైన దృష్టి మౌలిక సదుపాయాల పెట్టుబడిపై ఉంది. అందుకు ప్రభుత్వం ప్రశంసలు అందుకుంది. ఇది ఖచ్చితంగా పెరిగింది, కానీ బడ్జెట్ వ్యయాలను స్థిరంగా అతిగా అంచనా వేశారు. వాస్తవ ప్రభుత్వ పెట్టుబడి గణనీయంగా తగ్గింది.



2023-24 బడ్జెట్‌లో మూలధన పెట్టుబడి కోసం 10 లక్షల కోట్లకు పైగా చేసిన ప్రకటన పతాక శీర్షికల్లో కనిపించింది, కానీ వాస్తవ ఖర్చు 52,455 కోట్ల రూపాయలు తగ్గింది. ఆఖరి మూలధన వ్యయం 1,18,656 కోట్ల రూపాయలు తగ్గింది. ఇది, ప్రస్తుత బడ్జెట్‌లో ప్రకటించిన 11 లక్షల కోట్లకు పైగా వ్యయం అవుతుందా లేదా అనే అనుమానాన్ని కలిగిస్తుంది. ఇటీవలే జరిగిన ఎన్నికలు, మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీవ్ర కేంద్రీకరణ విధానంలో మార్పు తెస్తుందని చాలామంది పరిశీలకులు ఆశించారు. దురదృష్టవశాత్తు, ఈ ప్రస్తుత బడ్జెట్ ఆర్థిక సమాఖ్య వ్యవస్థ పై మరొక దాడి చేసింది. అది, ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు 'నీతి ఆయోగ్' సమావేశ బహిష్కరణకు దారితీసింది. ఈ కేంద్ర ప్రభుత్వం ఆర్థిక వనరులు, ఆర్థిక నిర్ణయాధికారం, రెండింటినీ కేంద్రీకరించింది. బీజేపీ దాని మిత్రులు పాలించే రాష్ట్రాల్లో ఎక్కువ వనరుల్ని సమకూర్చడం, ప్రతిపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాలకు మొండిచెయ్యి చూపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుంది.

ఇది ప్రస్తుత బడ్జెట్‌లో మరింత తేటతెల్లమైంది. బీజేపీకి మద్దతుగా నిలిచిన రెండు కీలకమైన మిత్రపక్ష పార్టీలు తమ స్వంత రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, బీహార్‌ల కోసం భారీ ఆర్థిక బదిలీ బహుమతులను పొందాయి. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలతో పంచుకునే అవసరం లేని సెస్‌లు, సర్‌చార్జీల వైపు పన్నులను మళ్లించే ప్రయత్నాన్ని కొనసాగిస్తుంది. మొత్తం కేంద్ర ప్రభుత్వ వ్యయంలో (ఫైనాన్స్ కమిషన్ అవార్డులు, ఇతర గ్రాంట్లు,రుణాలతో సహా) అన్ని బదిలీల వాటా 2022-23 లో 22.1శాతం ఉంటే 2023-24లో అది 20.7శాతానికి పడిపోయింది.

కొనసాగుతున్న ఆశ్రితవాదం

పెద్ద కార్పొరేట్ వ్యాపారస్తులపైన ఆధారపడడం అనేది ఈ ప్రభుత్వ ప్రాథమిక ఆర్థిక విధానం. వారిలో కూడా ఆర్థిక వృద్ధిని అందించడానికి కొద్దిమంది అనుకూలురైన ఆశ్రితులపై ఆధారపడే విధానం మారలేదు. అంటే దీనర్థం, వివిధ మార్గాల ద్వారా పెద్ద కార్పోరేట్లకు సబ్సిడీలందించి, వారికి పన్ను మినహాయింపులిచ్చే విధానాన్ని కొనసాగించడం, అదే విధంగా ప్రజల జీవితాలను ప్రభావితం చేయడానికి అవసరమైన సామాజిక వ్యయానికి కోత విధించడం. చాలా హీనమైన పోషకాహార సూచికలు, పెరుగుతున్న ఆకలి సూచికలు గల దేశంలో, 80 మిలియన్ల మంది ప్రజలను ఆహార హక్కు నుండి మినహాయించినందుకు సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిన తరువాత కూడా అసాధారణమైన రీతిలో ఆహార సబ్సిడీకి బడ్జెట్ చాలా తక్కువగానే కేటాయించారు.

పెద్ద కార్పొరేట్ వ్యాపారస్తులపైన ఆధారపడడం అనేది ఈ ప్రభుత్వ ప్రాథమిక ఆర్థిక విధానం. వారిలో కూడా ఆర్థిక వృద్ధిని అందించడానికి కొద్దిమంది అనుకూలురైన ఆశ్రితులపై ఆధారపడే విధానం మారలేదు. అంటే దీనర్థం, వివిధ మార్గాల ద్వారా పెద్ద కార్పోరేట్లకు సబ్సిడీలందించి, వారికి పన్ను మినహాయింపులిచ్చే విధానాన్ని కొనసాగించడం, అదే విధంగా ప్రజల జీవితాలను ప్రభావితం చేయడానికి అవసరమైన సామాజిక వ్యయానికి కోత విధించడం. చాలా హీనమైన పోషకాహార సూచికలు, పెరుగుతున్న ఆకలి సూచికలు గల దేశంలో, 80 మిలియన్ల మంది ప్రజలను ఆహార హక్కు నుండి మినహాయించినందుకు సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిన తరువాత కూడా అసాధారణమైన రీతిలో ఆహార సబ్సిడీకి బడ్జెట్ చాలా తక్కువగానే కేటాయించారు.

పెన్షన్లను అందించే నేషనల్ సోషల్ అసిస్టెన్స్ ప్రోగ్రాంకు సంబంధించిన డబ్బులో గత సంవత్సరం నుంచి ఎలాంటి మార్పు లేదు. కాబట్టి హాస్యాస్పదంగా ఒక పెన్షనర్‌కు నెలకు రూ.500 చొప్పున కొనసాగడం, లబ్దిదారుల సంఖ్యలో కూడా ఎలాంటి పెరుగుదల లేకుండానే కొనసాగు తుంది. గత సంవత్సరం ఆరోగ్యం, కుటుంబ సంక్షేమంపై చేసిన ఖర్చు బడ్జెట్‌లో13,020 కోట్ల రూపాయలకు తగ్గింది. ఇది జీడీపీలో కేవలం 0.25శాతం మాత్రమే. ప్రస్తుత సంవత్సరం ఖర్చు అంచనా వేసిన ద్రవ్యోల్బణం కంటే ఎక్కువగా ఉంది. ఇది జీడీపీలో మరింత తక్కువ వాటాకు క్షీణిస్తుంది. ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు ప్రస్తుత సంవత్సరంలో జరిగిన ఖర్చులకు సమానంగా ఉన్నాయి. కానీ వాస్తవానికి కేటాయింపులో తగ్గుదల ఉంటుంది. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అసలు పరిగణలోకే తీసుకోలేదు. సామాజిక రంగాలపై తక్కువ ఖర్చు చేయడం వల్ల భారీ అవకాశాలు కోల్పోవడం జరుగుతుంది, ఎందుకంటే ఈ రంగాలు ఉపాధి అవకాశాల్ని పెంచడానికి ఉపయోగపడతాయి. వాస్తవానికి ఎంఎస్ఎంఈలు ఉపాధి అవకాశాలు పెరగడానికి దోహదం చేస్తాయి. ఇలాంటి రంగాల్లో ప్రభుత్వ వ్యయం పెంచడం, ఉపాధిని తీవ్రతరం చేసే కార్యక్రమాల్ని పెంచడం అనేవి మెరుగైన, నాణ్యమైన పౌరజీవితానికి దారి తీయడమే కాక డిమాండ్‌ను సృష్టించి దాని ఫలితంగా ఉపాధి కల్పనకు కూడా కారణమవుతుంది. దీన్ని గుర్తించడంలో ప్రభుత్వ ఆర్థిక వ్యూహంలో వైఫల్యం ఉందనే పెద్ద విమర్శ ఉంది. అయితే ఇది భారతీయ ప్రజలకు చాలా దురదృష్టకరమైన వార్త.

(వ్యాసకర్త జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్రం ప్రొఫెసర్‌గా 35 సంవత్సరాలు పని చేశారు)

('ఫ్రంట్ లైన్' సౌజన్యంతో)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

మింగి బలిసిన కొండలన్నీ
ఆకాశానికి ఎత్తి చూస్తున్నాయి
మింగుడు పడని పేగులన్నీ
గుటకలు మింగుతున్నాయి
అప్పనంగా వచ్చిన నోట్లను
అనకొండలు మింగేస్తున్నాయి
అప్పులకుప్ప కింద తలలు
తాకట్టుకై వేచి చూస్తున్నాయి

ఆర్థిక లెక్కలన్నీ
తికమక పడుతున్నాయి
దిక్కుతోచని రాష్ట్ర గతులు
గతుకుల దారి ఎంచుకున్నాయి
ఎక్కడ వేసిన వాగ్దానాలన్నీ
అక్కడే సేదతీరుతున్నాయి

అనకొండలు



ఆకలిగొన్న పేద కడుపులన్నీ
ఆహా కారాలు చేస్తున్నాయి
ఈ అనకొండల వింతరాజ్యంలో
మెతుకెరుగని బతుకులన్నీ
శూన్యంలో కలిసిపోతున్నాయి

తదారిపోయిన గొంతులన్నీ
సొమ్మసిల్లి పడివున్నాయి
బాగా కలిగిన జేబులన్నీ
మెరుపుల్ని పుంజుకున్నాయి
నోటు ముఖం ఎరుగని జీవనాలు
వెలవెలబోతున్నాయి
ఈ అనకొండల పాలిత ప్రాంతంలో
గజాలు లెక్కన భూములన్నీ
చీలిపోతూ ఛిద్రమౌతున్నాయి
ఆ పొరల మధ్యలో మొక్కలన్నీ
ఇరుక్కుపోయి నశిస్తున్నాయి
హతవిధీ ఇది కదా
ఆటవిక రాజ్య పాలనంటే

- నరెద్దుల రాజారెడ్డి,
9666016636

ఎల్లంపల్లి లిఫ్టుల ద్వారా మిడ్‌మానేరు, లోయర్ మానేరు నింపాలి



సారంపల్లి మల్లారెడ్డి
9490098666

కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులలో నీరు నిల్వ పెట్టరాదనే గోదావరి, ప్రాణహిత నుండి వచ్చిన నీటిని ఉన్నది ఉన్నట్లుగా దిగువకు వదిలిపెట్టాలని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఆదేశించింది. మేడిగడ్డ కుంగుబాటుపై, అన్నారం బుంగపై విజిలెన్స్ శాఖ కూడా విచారణ చేసి నివేదిక ఇవ్వాల్సి వుంది. రాష్ట్ర ప్రభుత్వం ఘోష్ కమిటీ వేసి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ సాగిస్తున్నాయి. పై మూడు కమిటీలు గోదావరి జలాలను సుందిళ్లలో, అన్నారంలో, మేడిగడ్డలో నిల్వ పెట్టరాదని ఆదేశించిన సాంకేతిక అంశం ప్రభుత్వానికి, ప్రతిపక్షాలకు తెలుసు. అయినప్పటికీ శాసనసభలోని ప్రతిపక్షం జులై 26 సందర్భించి ప్రాజెక్టులు దెబ్బతిన్నప్పటికీ ఉరికట్టలు వేసి నీటిని నిల్వపెట్టి పంపింగులు చేయాలని ప్రభుత్వానికి తప్పుడు సలహా ఇచ్చారు. ప్రభుత్వం లిఫ్టులు కొనసాగించకపోతే తామే 50వేల మంది రైతులను తీసుకొనివెళ్లి ఆగస్టు 5న పంపులు ప్రారంభిస్తామని ప్రతిపక్షం ప్రభుత్వ పక్షాన్ని హెచ్చరించింది. వాస్తవాన్ని గమనించిన ప్రతిపక్షం నీటి నిల్వ లేకున్నా మేడిగడ్డ నుండి ఎల్లంపల్లికి మూడు స్టేజీలుగా ఎగువకు ఎత్తిపోయడం సాధ్యం కాదన్న విషయం తెలిసి కూడా పంపులు కొనసాగిస్తామని చెప్పడం హాస్యాస్పదమే అవుతుంది.

శ్రీరాంసాగర్ నీటిని డైవర్ట్ చేయాలి


ప్రస్తుతం గోదావరికి వస్తున్న వరదల వల్ల శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి రిజర్వాయర్ మట్టం 1091అడుగులకు చేరుకుంది. దిగువకు నీటి విడుదల చేస్తున్నారు. శ్రీరాంసాగర్ దిగువన ఒకేఒక ప్రాజెక్టు ఎల్లంపల్లి 20టిఎంసిల నీటి నిల్వతో వుంది. ఎల్లంపల్లి నుండి లిఫ్ట్ ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడారం, మోతే ద్వారా మిడ్‌మానేరు ప్రాజెక్టుకు నీళ్ల పంపుచేయడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 1న ప్రారంభించింది. మిడ్‌మానేరు నుండి లోయర్ మానేరు ద్వారా కాకతీయ కాలువ మొదటి, రెండవ దశలకు నీటిని ఇవ్వాలి. మిడ్‌మానేరులో 25టిఎంసిల నీటి నిల్వ లోయర్ మానేరులో 20టిఎంసిల నీటి నిల్వ చేయాలి. గోదావరిపై గల శ్రీరాంసాగర్ ద్వారా వస్తున్న నీటిని దిగువకు వెళ్లకుండా ఎల్లంపల్లికి డైవర్ట్ చేసి కాళేశ్వరం ప్రాజెక్టుకు నీటిని పంపిణీ చేయాలి. మిడ్‌మానేరు నుండి లోయర్ మానేరుకు ఒక కాలువ వెళుతుండగా, అదే మిడ్‌మానేరు నుండి అనంతగిరి, రంగనాయక సాగర్ ద్వారా మల్లన్నసాగర్ తిప్పారం ఆనకట్ట వద్దకు నీటిని పంపు చేయాలి. తిప్పారం ఆనకట్ట నుండి కుడివైపు కొండపోచమ్మ, శామీర్‌పేట చెరువులు నింపాలి. అలాగే ఎడమ వైపు గందమళ్ల, బస్వాపురం ప్రాజెక్టులు నింపాలి.

నిల్వనీటితో పంటలకు నష్టం

ఎల్లంపల్లి నుండి మిడ్‌మానేరు వరకు, అక్కడి నుండి తిప్పారం వరకు నీటిని పంపు చేయడం ద్వారా ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులలో నీటిని నిల్వ పెట్టవచ్చు. మేడిగడ్డ (16టిఎంసిలు) అన్నారం (10టిఎంసిలు), సుందిళ్ల (8టిఎంసిలు) ప్రాజెక్టులలో నీరు నిల్వ పెట్టడంతో ఈ ప్రాజెక్టుల వెనుక నీటి ద్వారా వేల ఎకరాల పంట భూమి నీట మునుగుతున్నది. గత నాలుగేండ్లుగా ఆ గ్రామాల ప్రజలు పంటలు నష్టపోయారు. నీటిని నిల్వ పెట్టి ఎగువకు ఈ రెండేండ్లలో 170 టిఎంసిలు మాత్రమే మేడిగడ్డ నుండి ఎల్లంపల్లికి పంపింగ్ చేశారు. గోదావరికి వరదలు రావడంతో ఎల్లంపల్లిలో పంపింగ్ చేసి నిల్వ పెట్టిన నీటిని గోదావరి ద్వారా దిగువకు వదిలివేశారు. వాస్తవాలు తెలిసినప్పటికీ కొందరు నాయకులు కాళేశ్వరం పంపులను ఆగస్టు 5వరకు తామే ప్రారంభిస్తామని ఎలా చెప్పగలుగుతున్నారు? రాజకీయ ప్రయోజనాలు ఆశించి ఆరోపణలు చేయడం రాష్ట్రంలో పరిపాటిగా సాగుతున్నది. వాస్తవాలను గుర్తించి భవిష్యత్తు ప్రణాళిక వేయడం, దానిని అమలుపరచడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం విజ్ఞులు చేయవలసిన పని. ఈ ఏడాది కలిసివస్తున్న వర్షాల వల్ల శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి ద్వారా కాళేశ్వరం పథకానికి నీరు ఇవ్వాలి.

తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట అవసరం

అదే సందర్భంలో ప్రాణహితపై తుమ్మిడిహెట్టి వద్ద నుండి ఎల్లంపల్లికి (116కి.మి) కాలువ తీసి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ



నీటివనరు కల్పించాలి. ఈ మధ్య కేంద్ర ఇరిగేషన్ సలహాదారు వెదిరె శ్రీరాములు కూడా తుమ్మిడిహెట్టి వద్ద 160 టిఎంసిల నికర జలాల లభ్యత ఉన్నట్లు ప్రకటించారు. పెనుగంగా, వార్ధా, వెయిన్‌గంగా కలిసిన తుమ్మిడిహెట్టి ప్రాంతంలో 148మీ. ఎత్తు ఆనకట్ట కట్టడం వల్ల 2.8 టిఎంసిల నీరు నిల్వ వుంటుంది. తుమ్మిడిహెట్టి నుండి సుర్గపల్లె (28.5కి.మీ) ద్వారా మైలారం ప్రాజెక్టు వరకు (71.5కి.మి) వరకు కాలువ తీయబడింది. మైలారం నుండి ఎల్లంపల్లికి 45కి.మీ. ప్రస్తుతం కాలువ త్రవ్వాలి. ఈ కాలువతో పాటు తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట 148మీ (సముద్ర మట్టానికి) ఎత్తువరకు ఆనకట్ట నిర్మించాలి. ఎల్లంపల్లి వద్ద ఎత్తుకూడా 148 మీ. మాత్రమే ఉంది. అనగా మైలారం వద్ద 20మీ. ఎత్తు లిఫ్ట్ చేసినచో ఎల్లంపల్లికి నీరు వస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 80.80టిఎంసి లతో 12 లక్షల ఎకరాలకు సాగునీరు, 10టిఎంసిలతో వికారాబాద్, తాండూర్ జిల్లాలకు సాగునీరు, 7టిఎంసి లతో ముథోల్ (నిర్మల్)కు సాగునీరు హైదరాబాద్‌కు 30టిఎంసిల తాగునీటితో పాటు కాలువ వెంబడి గల గ్రామాలకు 10టిఎంసిలు, 16 టిఎంసిలు పరిశ్రమలకు 6.2 టిఎంసిల ఆవిరికి కేటాయింపు చూపారు. తుమ్మిడి హెట్టి నుండి ఎల్లంపల్లి - తిప్పారం ఆనకట్ట వరకు 3,375 మెగావాట్ల విద్యుత్ కావాలి. ప్రతీరోజు 138మి.యూనిట్లు అవసరం.

గోదావరికి వరదలు రావడంతో ఎల్లంపల్లిలో పంపింగ్ చేసి నిల్వ పెట్టిన నీటిని గోదావరి ద్వారా దిగువకు వదిలివేశారు. వాస్తవాలు తెలిసినప్పటికీ కొందరు నాయకులు కాళేశ్వరం పంపులను ఆగస్టు 5వరకు తామే ప్రారంభిస్తామని ఎలా చెప్పగలుగుతున్నారు? రాజకీయ ప్రయోజనాలు ఆశించి ఆరోపణలు చేయడం రాష్ట్రంలో పరిపాటిగా సాగుతున్నది. వాస్తవాలను గుర్తించి భవిష్యత్తు ప్రణాళిక వేయడం, దానిని అమలుపరచడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం

'కాళేశ్వరం' వ్యయం ఎవరు భరించాలి?

పై ప్రాజెక్టుకు బదులు మేడిగడ్డ నుండి ఎల్లంపల్లి - తిప్పారం వరకు కాళేశ్వరం ప్రాజెక్టుకు 8,459 మెగా వాట్ల విద్యుత్ కావాలి. రోజుకు 203 మి.యూనిట్లు అవసరం. విద్యుత్ చార్జీల కింద రూ.10,374 కోట్లు, నిర్వహణ కింద రూ.10,647 కోట్లు కావాలి. ఎకరాకు ప్రభుత్వం చేసే వ్యయం రూ.46,364లు ఖర్చు అవుతాయని ఆధార సహితంగా కాగ్ నివేదిక స్పష్టంగా వివరించింది. ఇన్ని అనుభవాలు మన ముందున్నప్పటికీ ప్రతిష్ట కోసం ప్రతిపక్షం "ఏనుగును ఇంటిముందు కట్టేసుకున్న" విధంగా కాళేశ్వరం వ్యయాన్ని ప్రజలు భరించాల్సిందేనా? తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణం వల్ల జరుగుతున్న ప్రయోజనాన్ని ఎందుకు గుర్తించడం లేదు? ఇప్పటికే రూ.వేల కోట్లు వ్యయం చేసిన తుమ్మిడిహెట్టి-ఎల్లంపల్లి ప్రాజెక్టును ఎందుకు కొనసాగించకకూడదు? మేడిగడ్డ నుండి ఎల్లంపల్లికి 108 కి.మీ. కాగా, తుమ్మిడిహెట్టి నుండి ఎల్లంపల్లికి 116 కి.మి. మాత్రమే. తుమ్మిడిహెట్టి లెవల్, ఎల్లంపల్లి లెవల్ 148మీ. కావడం వల్ల లిఫ్ట్ వ్యయం తగ్గుతుంది. 20మి. ఎత్తు లిఫ్ట్ మైలారం వద్ద పెట్టడంతో ప్రాజెక్టు పూర్తి అవుతుంది.

నిర్వాసితుల త్యాగాలకు ఫలితమేది?

కాళేశ్వరం ప్రాజెక్టులోని మల్లన్నసాగర్‌కు గత కాంగ్రెస్ ప్రభుత్వం 1టిఎంసి నిల్వ శక్తితో ప్రాజెక్టు సూచించగా టీ(బీ)ఆర్ఎస్ ప్రభుత్వం 50టిఎంసిలకు పెంచింది. ఈ ప్రాజెక్టు దిగువన భూమి చీలివుందని భూ ప్రకంపనల అధ్య యన కేంద్రం ప్రకటించింది. అందువల్ల మల్లన్నసాగర్‌లో ప్రస్తుతం తక్కువ నీటిని నిల్వ పెడుతున్నారు. అలాగే కొండపోచమ్మలో కూడా 1టిఎంసి నుండి 15 టిఎంసిలకు పెంచడం జరిగింది. గందమల్ల రిజర్వాయర్ 9.87 టిఎంసిలు, బస్వాపురం 11.39 టిఎంసిలకు పెంచడం వల్ల నిర్వాసితులకు తీవ్రంగా నష్టపోయారు. 45 గ్రామాలు ఖాళీ చేయాల్సి వచ్చింది. ఇన్ని త్యాగాలు చేసినప్పటికీ ఆ ప్రాజెక్టు వల్ల లక్ష ఎకరాలకు కూడా ఈరోజు వరకు సాగునీరు ఇవ్వలేదు.

గోదావరి నీటిని ఎల్లంపల్లి పంపుల ద్వారా మిడ్‌మానేరుకు, లోయర్ మానేరుకు పంపుచేయడం ద్వారా కాకతీయ కాలువ మొదటి దశతో పాటు రెండవ దశకు నీరివ్వడానికి అవకాశం ఉంటుంది. గోదావరికి వరదలు వచ్చినప్పటికీ ఎల్లంపల్లి పంపులను కొనసాగిస్తూనే ఉండాలి. అంతేకాని ప్రతిష్టకు పోయి, ప్రతిష్టంభన సృష్టించడం వల్ల ప్రజలకు నష్టమే తప్ప న్యాయం జరగదు. ప్రజలు ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను గమనిస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
శనివారం | ఆగస్టు 03, 2024 | www.navatelangana.com

ఎస్‌ఆర్‌ఆర్ టెక్నో హైస్కూల్‌లో ఎల్లో డే సంబురాలు

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ జిల్లా కేంద్ర శివారులోని చింత కుంట ఎస్‌ఆర్‌ఆర్ టెక్నో హైస్కూల్‌లో బోనాలు, ఎల్లో డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజమల్లు మాట్లాడుతూ తెలంగాణలో బోనాల విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. ఎల్లో డే సందర్భంగా పసుపు రంగు అనేది స్నేహానికి చిహ్నం అని, విద్యార్థులు తమ తోటి వారితో స్నేహంగా మెలగాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నత్య ప్రదర్శనలు, పోతరాజు నత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




పసుపురంగు దుస్తులతో ప్రదర్శనలిస్తున్న విద్యార్థులు

విలీన గ్రామాల్లో 'కటాఫ్‌తేదీ' కష్టాలు

2020 ఆగస్టు 26కుముందు రెసిడెన్షియల్ ప్లాట్ల రిజిస్టర్ భూముల్లోనే నిర్మాణాలకు టీఎస్‌బీపాస్ అనుమతులు

- తరువాత రిజిస్టర్‌అయినా స్థలాలకు ఎల్‌ఆర్‌ఎస్‌కు నోచాన్స్
- అనుమతులురావనే భయంతో ప్లాట్ల క్రయ, విక్రయాలపై ప్రభావం
- విలీన గ్రామాల్లో భవనిర్మాణ అనుమతులకు అడ్డంకిగా టీఎస్‌బీపాస్ షరతులు
- నిబంధనలు సడలించాలని ముఖ్యమంత్రికి నగర మేయర్ విజ్ఞప్తి లేఖ
- టీఎస్‌బీపాస్‌లోని కటాఫ్‌తేదీని సవరిస్తేనే నగర విస్తరణ, అభివృద్ధికి అవకాశమంటూ వివరణ





Y. SUNIL RAO
MAYOR

To
Sri Anumula Revanth Reddy Garu
The Hon'ble Chief Minister and
Hon'ble Minister for
Municipal Administration & Urban Development,
Government of Telangana,
Hyderabad.

Respected Sir,

1) Thegalaguttapally 2) Arepally
3) Seetharampur 4) Rekurthy
5) Padmanagar 6) Vallampahad
7) Alugunoor 8) Sadasivapally

సీఎం రేవంత్‌రెడ్డికి మేయర్ సునిల్‌రావు రాసిన లేఖ

మున్సిపల్, కార్పొరేషన్లలో విలీనమైన గ్రామాల్లో భవననిర్మాణ అనుమతులకుగాను 2020 ఆగస్టు 26లోపు రెసిడెన్సియల్ ప్లాట్ల రిజిస్టర్ అయి ఉండాలని గత సర్కారు తీసుకొచ్చిన టీఎస్‌బీపాస్ చట్టం చెబుతోంది. ఈ కారణంగా ఆ కటాఫ్‌తేదీ తరువాత రిజిస్టర్ అయిన రెసిడెన్సియల్ ప్లాట్లలో ఎల్‌ఆర్‌ఎస్ వర్తించక, నిర్మాణాలకు అనుమతులు లభించక ఆ ప్లాట్లు కొన్న వారంతా ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా ఆ కటాఫ్ తేదీ తరువాత ఆయా గ్రామాల్లో రెసిడెన్సియల్ ప్లాట్ల క్రయవిక్రయాలపై తీవ్ర ప్రభావమే చూపుతోంది. ఈ నేపథ్యంలో టీఎస్‌బీపాస్ చట్టంలో భవననిర్మాణాల అనుమతులకు విధించిన కటాఫ్‌తేదీని సడలించాలని కోరుతూ నగర మేయర్ వై.సునిల్‌రావు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఓ విజ్ఞప్తి లేఖను రాశారు. అప్పుడే నగర విస్తరణ, అభివృద్ధికి ఆటంకాల్లేకుండా అవకాశాలుంటాయని పేర్కొన్నారు.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను విస్తరిస్తూ 2019 ఏడాదిచివరల్లో సమీప గ్రామాలైన తీగలగుట్టపల్లి, ఆరెపల్లి, సీతారామ్‌పూర్, రేకుర్తి, పద్మనగర్, వల్లంపహాడ్, అల్గునూర్, సదాశివపల్లి 8 పంచాయతీలను నగరంలో విలీనం చేసింది. 2020 జనవరిలో విలీనమైన గ్రామాలను డివిజన్లుగా మార్చి ఎన్నికలూ నిర్వహించింది. ఇదివరకు ఉన్న సర్పంచుల స్థానంలో ఆయా విలీనగ్రామాల్లో కార్పొరేటర్ల వ్యవస్థ వచ్చింది. అయితే ఈ విలీన గ్రామాల్లో భవననిర్మాణాలకు సంబంధించి అనుమతులు ఇచ్చేందుకు అప్పటికే తీసుకొచ్చిన టీఎస్‌బీపాస్ చట్టంలో రెసిడెన్సిల్‌ప్లాట్ల రిజిస్టర్ తేదీ 2020 ఆగస్టు 26కంటే ముందే ఉండాలని నిబంధన విధించింది. అయితే ఆ సమయానికి ఈ 8 గ్రామపంచాయతీల్లో చాలా వరకు రెసిడెన్సియల్ రిజిస్టర్ ప్లాట్లు లేవనే చెప్పవచ్చు. కేవలం భూమి పట్టా ఆధారంగా మాత్రమే గ్రామపంచాయతీల నుంచి అనుమతులు తీసుకుని నిర్మాణాలు ఉన్నాయి. ఇక ఇదివరకే ఉన్న ఖాళీ స్థలాలు వారసత్వంగా వస్తే పంచుకోవడం, లేదా ఇతరులకు విక్రయించడం చేశారు. ఇప్పుడు టీఎస్‌బీపాస్ చట్టం చెబుతున్నట్లుగా ఆ కటాఫ్‌తేదీ తరువాత రిజిస్టర్ అయిన భూముల్లో భవన నిర్మాణాలకు మాత్రం అనుమతులు లభించడం లేదు.

నిలిచిపోయిన క్రయ,విక్రయాలు

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన 8 పంచాయతీల్లో సాగుభూమి కిందనే పట్టా, పహనిలుమాత్రమే ఉన్నాయి. ఇప్పుడు ధరణి రికార్డులు ఉన్నాయి. అయితే ఆ భూముల్లో కొంతవరకు ఏండ్ల కిందటనే ఇండ్లు నిర్మించుకుని ఉన్నారు. మిగిలిన స్థలంలో ఇంటిని నిర్మించుకోవాలంటే అనుమతులు కష్టతరంగా మారింది. మరోవైపు ఆ భూముల్లో నిర్మాణాలకు బ్యాంకు రుణాలకు వెళితే కచ్చితంగా నిర్మాణ అనుమతి పత్రాలు తప్పనిసరి కావడం గమనార్హం. దీంతో ఆ భూములు కొనేందుకు ఎవరూ ముందుకు రాకపోతుండగా.. విక్రయించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆయా విలీన పంచాయతీల్లోని ప్రజలు తమ భూములను తమ వ్యక్తిగత అవసరాలకు, పిల్లల వివాహాలు, విద్యాప్రయోజనాల కోసం నివాస ప్లాట్‌లుగా విక్రయించలేకపోతున్నారు. ఈ విషయంలో గత ప్రభుత్వానికి 2021లోనే కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ వై.సునిల్‌రావు లేఖను సైతం రాశారు. పలుమార్లు ప్రభుత్వం, సంబంధిత మున్సిపల్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కారణాలేమైనా ఆ కటాఫ్‌తేదీ వంటి నిబంధనల సడలింపు జరగలేదు. ఇప్పుడైనా ఆ కటాఫ్‌తేదీ నిబంధనలను సడలించాలని కోరుతూ మరోమారు కొత్తగా వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి లేఖరాశారు.

టీఎస్‌బీపాస్‌లోని షరతులను సడలించాలి

– వై.సునీల్‌రావు, కరీం'నగర' మేయర్



విలీన గ్రామ పంచాయతీలతో సహా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కటాఫ్ తేదీకి ముందు ప్లాట్లు నమోదు చేయక పోవడంతో ఆ భూమి క్రమ, విక్రయ కార్యకలాపాలు సాగడం లేదు. అభివద్ధి పట్టణంలోనే కేంద్రీకతమై ఉన్న నేపథ్యంలో భవన నిర్మాణ అనుమతులు కష్టతరంగా మారింది. ఇప్పటికే చదరపు కిలోమీటరుకు 11,114 మంది జనాభాతో రాష్ట్రంలో అత్యంత జనసాంద్రత కలిగిన ఈ నగరంలోని విలీన గ్రామాల్లో భవననిర్మాణ అనుమతులకు అడ్డంకిగా ఉన్న 2020 ఆగస్టు 26లోపే రెసిడెన్సియల్ రిజిస్టర్ ప్లాట్లుగా ఉండాలన్న నిబంధనను సడలించాలి.

విలీన గ్రామాల్లో అనధికారిక నిర్మాణాలు

కరీంనగర్ శివారు, విలీన కాలనీల్లో ఎక్కడ పడితే అక్కడ కొత్త భవన నిర్మాణాలు జోరందుకున్నాయి. కొందరు పాత ఇళ్లను కూల్చుకొని, గతంలో ఉన్న భవనంపై అంతస్తులు నిర్మించుకుంటున్నారు. ఇలాంటివి అన్నీ అనధికారికంగా నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నారు. టీఎస్‌బీపాస్ చట్టంలోని కటాఫ్‌తేదీ కారణంగా అనుమతులు లభించే అవకాశం లేకపోవడంతో ఇప్పటివరకు నిర్మించిన భవనాల్లో సగానికిపైగా అనధికారికంగానే పూర్తయ్యాయని చెప్పవచ్చు. కేవలం రుణాలు తీసుకునే వారు తప్ప మిగతా వారు ఇతర దారుల్లోనే వెళ్లి ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఇక అన్ని అనుమతులూ ఉన్నా.. ఆయా ప్రజా ప్రతినిధులకు ఎంతో కొంత ముట్టజెప్పనిదే పనులు చేసుకోనివ్వడం లేదని ప్రజల్లోంచి విమర్శలు లేకపోలేదు. లేదంటే పట్టణ ప్రణాళిక అధికారులను, సిబ్బందిని పంపించి నానా ఇబ్బందులకు గురి చేయించిన ఘటనలూ లేకపోలేదు. ఈ నేపథ్యంలో అనుమతులకు బదులుగా స్థల యజమానులు సైతం అడ్డదారుల్లోకి వెళ్లేందుకే మొగ్గుచూపుతున్నారని తెలుస్తోంది.

టీఎస్‌బీపాస్ చట్టం ఏం చెబుతోంది..?

లేఅవుట్లు.. భవన నిర్మాణాల అనుమతుల కోసం చాలామంది మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతుంటారు. అన్ని పత్రాలు సమర్పించినా అధికారులు సైతం వివిధ కారణాలతో అదిగో ఇదిగో అంటూ తిప్పుతుంటారు. ఇలాంటి ఇబ్బందులను గుర్తించిన గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం సేవలన్నీ ఆన్‌లైన్ చేసింది. టీఎస్‌బీపాస్ చట్టం తీసుకొచ్చింది. ఆన్‌లైన్‌లోనే అన్నిరకాల ఎన్‌వోసీల నుంచి అన్ని ధ్రువపత్రాలూ సమర్పించి నిర్ణీత ఫీజులు కూడా ఆన్‌లైన్‌లోనే చెల్లించుకునే వెసులుబాటును కల్పించింది. ఇంత పకడ్బందీగా చట్టం తెచ్చినప్పటికీ అనుమతుల కోసం ప్రజలు పడే కష్టాలు తీరడం లేదు. అన్ని పత్రాలు ఉన్నప్పటికీ ఫీజులు చెల్లించినా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. చట్టం ప్రకారం 21 రోజులలోపు దరఖాస్తులను పరిష్కరించాలి. లేదంటే తిరస్కరించాలి. ఎందుకు తిరస్కరిస్తున్నారో కచ్చితంగా పేర్కొనాలి. దరఖాస్తు స్క్రుటినీ అధికారి నుంచి కమిషనర్ వరకు చట్టంలో నిర్ణీత గడువు విధించారు. చాలామంది అధికారులు ఇవేమీ పట్టించుకోవడం లేదు. దరఖాస్తు స్క్రుటినీ చేసే అధికారి 3 రోజుల లోపల దరఖాస్తును పూర్తి చేయాలి. లేదంటే కారణాలు చెప్పాలి. సిబ్బంది కొరత, ఇతర కారణాలతో చాలామంది వారం, పది రోజులపాటు తమ వద్దే ఉంచుకుంటున్నారు. దీని నివారణకు చట్టంలో ప్రత్యేక చర్యలున్నాయి. ఆలస్యమైతే అధికారుల నుంచి జీతాలు కోత పెట్టే నిబంధన కూడా ఉంది. రోజుకు రూ.వెయ్యి చొప్పున ఎన్నిరోజులు ఆలస్యమైతే అన్ని రూ.వేలు ఆయా అధికారుల జీతాల నుంచి రికవరీ చేయాలని చట్టం చెబుతోంది. ఇంత పద్బందీగా ఉన్న ఈ చట్టం మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాల్లో రెసిడెన్సియల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ గడువును 2020 ఆగస్టు 26వరకే విధించింది. పర్యవసానంగా తరువాత రిజిస్టర్ అయిన రెసిడెన్సియల్ ప్లాట్లలో భవన నిర్మాణ అనుమతులకు అవకాశం లేకుండా పోయింది.

నియోజకవర్గానికి రూ.2.27 కోట్ల సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల మంజూరు

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

నవతెలంగాణ - తిమ్మాపూర్ : ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) కింద మానకొండూర్ నియోజకవర్గానికి రెండో విడుతగా రూ. 2,27,82,000 మంజూరైనట్టు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. తొలి విడతలో నియోజకవర్గానికి 295 మందికి రూ.56 లక్షల 74వేలు మంజూరు కాగా, రెండో విడతలో 992 మందికి రూ.2 కోట్ల 27 లక్షల 82వేలు విలువైన చెక్కులు మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు. ఇతర నియోజకవర్గాలకు చెందిన 60మందికి రూ.17,08,500 విలువ చేసే చెక్కులు వచ్చాయని తెలిపారు. సీఎంఆర్ చెక్కులను మండలాల వారీగా పంపిణీ చేస్తామని, అందరికీ సమాచారం అందించే ప్రక్రియను క్యాంపు కార్యాలయం ద్వారా చేపట్టినట్టు ఎమ్మెల్యే తెలిపారు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పెండింగ్‌లో ఉన్న వాటిని కూడా మంజూరు చేయించేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసినట్టు తెలిపారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ - తిమ్మాపూర్ : పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచులు సచివాలయం ముట్టడి కార్యక్రమానికి వెళుతుండగా ఎల్ఎండి పోలీసులు వారిని ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు బోయిని కొమురయ్య, మేడి అంజయ్య, దుంద్రా నీలమ్మ రాజయ్య, జక్కని శ్రీవాణి రవీందర్ లను అరెస్ట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్ నిర్వహించాలనే నినాదంతో ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ పిలుపు ఇవ్వడంతో ధర్నా కార్యక్రమానికి అంబేద్కర్ సచివాలయం ముందు అన్యాయంగా పోలీసులు అరెస్టు చేయడం జరిగిందనీ వాపోయారు. శాంతియుతంగా ధర్నా చేసుకోవచ్చని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూనే అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి, ఆ తర్వాత స్థానిక సంస్థల ఎలక్షన్కు వెళ్లాలని డిమాండ్ చేశారు.

వావిలాల పీహెచ్‌సీలో తల్లిపాల వారోత్సవాలు



నవతెలంగాణ-జమ్మికుంట : మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఈ నెల 7వరకు జరుగుతాయని డాక్టర్ సంధ్య తెలిపారు. మడిపల్లి, శంభునిపల్లి, కోరపల్లి జమ్మికుంట-2 ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని అంగన్‌వాడీల్లో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించినట్టు తెలిపారు. తల్లిపాలు తాగితేనే శిశువుకు సరైన పోషణ, రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమబిందు మహెూన్నత, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్ అరుణ, సదానందం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శిరీష, ఏఎన్‌ఎం వనజ, సంధ్య రజిత మణెమ్మ, మంజుల పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా క్లినిక్‌లను సద్వినియోగం చేసుకోవాలి

- అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారం అందుతుంది
- మహిళలు వారి ఆరోగ్యం గురించి కొంతైన అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ - తిమ్మాపూర్ : జిల్లాలోని ప్రతి మహిళా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా ప్రతి మంగళ, గురువారాల్లో నిర్వహించే ఆరోగ్య మహిళా క్లినిక్ లను సంప్రదించి ప్రతి మహిళా సంపూర్ణ ఆరోగ్యవంతురాలిగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ ఉన్నత ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల అంగన్‌వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శుక్రవారం సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు బలవర్ధకమైన పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని, అదేవిధంగా గర్భిణీల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. మహిళలు వారి ఆరోగ్యం గురించి, తీసుకోవాల్సిన చికిత్సలను గురించి పూర్తిగా కాకపోయినా కొంతైన అవగాహనను ఖచ్చితంగా కలిగి ఉండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా హిమోగ్లోబిన్, బిపి, బరువు మొదలైనవి సరి చూసుకోవాలని, ఎవైన అనారోగ్య సమస్యలు ఎదురవగానే వెంటనే ప్రైవేటు ఆసుపత్రులకు కాకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని, కేవలం మహిళల కొరకే మంగళ, గురువారాల్లో మహిళా డాక్టర్ల ద్వారా నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమాన్నికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో శస్త్రచికిత్స అనగానే మహిళలు వెళ్ళకుండా ముందుగా మీ దగ్గరలోని ఆశ కార్యకర్తలను గాని ప్రభుత్వ డాక్టర్లను గాని సంప్రదించి వారి సలహ మేరకు మాత్రమే చికిత్సను తీసుకోవాలని తెలిపారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని తదనంతరం సి-సెక్షన్, తల్లిపాల ప్రాధాన్యం గురించి తెలిపే గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం వద్ద మొక్కను నాటడంతోపాటు కేంద్రంలోని పిల్లలతో కొంత సమయం గడిపి వారికి చెప్పే పాఠాలు, కథలు, ఆహారం గురించిన విషయాలను వారి ద్వారానే తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమశాఖ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో విజయ్ కుమార్, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రణవ్, డాక్టర్ జువేరియా, డిసిపిఓ శాంత, సంపత్, సఖి లక్ష్మీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు, రోమిల, ప్రణీత, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆయాలు ఆశాలు, మహిళా గ్రూప్ కార్యకర్తలు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం చారిత్రాత్మకమైన తీర్పు

మాదిగ లాయర్స్ ఫెడరేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి సదయ్య



నవతెలంగాణ - జమ్మికుంట : సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ములుగూరి సదయ్య అన్నారు. శుక్రవారం హుజురాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ హాల్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. మాదిగ న్యాయవాదుల సమక్షంలో మిఠాయి పంపించేసి ఒకరికొకరు మిఠాయి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు కన్నం దేవయ్య, అంద శ్రీనివాసరావు, రమేష్ ఎర్రోళ్ల, బార్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి మట్టెల తిరుపతి,బత్తుల తిరుపతి, ప్రభాకర్ మారపల్లి, సుమిత్ర, ములుగురి విక్రమ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - తిమ్మాపూర్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును తాము అమలు చేస్తామని సీఎం ప్రకటించగా సీఎంరేవంత్ రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిగాని రాజు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎల్కపల్లి సంపత్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ కులాల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన సానుకూల తీర్పు నేపథ్యంలో దేశవ్యాప్తంగా మాదిగ, మాదిగ ఉప కులాలు సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని అలుగునూర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు సిరిసిల్ల శంకర్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ముందుగా అలుగునూరు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బొయిని కొమరయ్య, మాతంగి లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకీ అనిల్ కుమార్, జిల్లా నాయకులూ కన్నం నర్సయ్య, కన్నం మల్లేశం, నాయకులు సిరిసిల్ల శ్రీనివాస్, మధు,అనిల్,నర్సయ్య, అంజయ్య,బామండ్ల శివ కుమార్, కన్నం భూమయ్య, అలువాల రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌ను బద్నాం చేసే కుట్ర

నవతెలంగాణ - మానకొండూర్

సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిని అగౌరవ పరిచే విధంగా మాట్లాడారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు మొసలి కన్నీరు కారుస్తున్నారని డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్ళ పల్లి సంపత్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందగిరిరవీంద్రా చారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంపత్‌గౌడ్ మాట్లాడారు. మొదటి నుంచి మహిళలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీలోనే ఉందన్నారు. దివంగత సీఎం వైఎస్ హయంలో సబితకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించిందని గుర్తు చేశారు. స్వార్థ రాజకీయాల కోసం సీఎంపై జీవీ చేస్తున్న అనుచిత వాఖ్యలకు మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ సమావేశంలో నందగిరి రవీంద్రా చారి, రామిడి తిరుమల్ రెడ్డి, మర్రి ఓదెలు, గొసిగంటి సంపత్, రామిడి తిరుపతి, సాయిరి దేవయ్య రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, బండి మల్లేశం, గొశెట్టి సత్యం, కనకం అశోక్, కొట్టే అంజి రెడ్డి, కనకం కుమార్ పాల్గొన్నారు.

ఎన్జీవోలకు రుణమాఫీ వర్తింపజేయాలి

- చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న 4వతరగతి ఉద్యోగులనూ పరిశీలించాలి
- ప్రభుత్వానికి టీఎన్జీవోల జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల వినతి

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీ ప్రతినిధి



దారం శ్రీనివాస్‌రెడ్డి



లక్ష్మణ్‌రావు

చాలీచాలని జీతాలతో జీవితాన్ని వెళ్లదీస్తున్న చిరుద్యోగులైన ఎన్జీవోలకు, 4వ తరగతి ఉద్యోగులకు కూడా వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టీఎన్జీఓ కరీంనగర్ అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు కోరారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తమ డిమాండ్లను వెల్లడించారు. ప్రస్తుతం నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయి, కరెంటు బిల్లు, ఇంటి అద్దె, పెట్రోడీజిల్ ధరలు పెరిగి వచ్చే ఆదాయంలో సగానికిపైగా ఖర్చవుతుందని తెలిపారు. మరోవైపు ఉద్యోగుల జీతాల్లో ఆదాయపన్ను కింద రెండు నెలల జీతం కట్టే పరిస్థితి ఎదురవుతుందని పేర్కొన్నారు. పేరుకే ప్రభుత్వ ఉద్యోగులముగానీ నెల గడిచిపోయి నిలాఖరు వచ్చిందంటే చాలు గుండెల్లో గుబులు, చేతిలో చిల్లి గవ్వలేని స్థితి ఉంటోందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి సమర్థవంతంగా అమలు చేసే తాము కూడా ప్రజల్లో అంతర్భాగమేనని గుర్తించాలని కోరారు. ఐదు డిఏలు, పీఆర్‌సీ, ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మరోవైపు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో ఆ సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సర్దార్ హర్మీందర్ సింగ్, సుమంత్ రావు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు రాజేష్ భరద్వాజ్ నేరెళ్ల కిషన్ తదితరులు ఉన్నారు.

తల్లిపాలతోనే రోగనిరోధక శక్తి పెరుగుదల



తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ

నవతెలంగాణ - భగత్‌నగర్

నవజాత శిశువులకు అందించే తల్లిపాలతోనే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ఐసీడీఎస్ సూపర్వైజర్ అరుణ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నగరంలోని పద్మనగర్లో గల అంగన్వాడీ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రసవించిన గంటలోపే శిశువుకు ముర్రు పాలు పట్టించాలన్నారు. వీటిలో రోగ నిరోధక శక్తి అత్యధికంగా ఉండి, బాహ్య ప్రపంచంలోకి వచ్చిన చిన్నారులకు వ్యాధులు దరి చేరకుండా అడ్డుకుంటుందన్నారు. పుట్టిననాటి నుంచి ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే తాగించాలని సూచించారు. ప్రతి గర్భిణీ, బాలింత అంగన్వాడీ కేంద్రాల్లోనే భోజనం చేయాలన్నారు. ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా వారికి పౌష్టికాహారం అందజేస్తారని వెల్లడించారు. అలాగే, ప్రతి నెల బరువు తెల్సుకోవాలని, శుక్రవారం సభలకు హాజరై తమలో ఉండే అనారోగ్య లక్షణాలు అంగన్వాడీ టీచర్లకు ఎ తెలపాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం ఉమారాణి, అంగన్వాడీ టీచర్ ఎ.సరిత, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కష్ణవేణి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనంపై అవగాహన

నవతెలంగాణ - శంకరపట్నం : మండలంలోని రైతు వేదికలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై ఎంపీడీవో కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈనెల 5 నుంచి 9 వరకు ప్రతిరోజు మహిళా సంఘాల అనుసంధానంతో గ్రామపంచాయతీలలో ప్రతి ఇంటికి వెళ్లి మొక్కలు నాటాలన్నారు. అలాగే పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, ఎంపీఓ బషీరుద్దీన్, వ్యవసాయ అధికారి ఆర్. శ్రీనివాస్, ఏపీవో శారద, ఏపీఎం సుధాకర్ పాల్గొన్నారు.

ఏబీసీడీ వర్గీకరణ తీర్పుపై సంబరాలు

నవతెలంగాణ - శంకరపట్నం : ఏబిసిడి వర్గీకరణ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

జమ్మికుంట తహసీల్దార్ రమేష్‌బాబు బాధ్యతలు

నవతెలంగాణ-జమ్మికుంట



జమ్మికుంట తహసీల్దార్‌గా రమేష్ బాబు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ సుజాత మహబూబాద్ బదిలీపై వెళ్లారు. దళారులు నమ్మి మోసపోకుండా నేరుగా రెవెన్యూ కార్యాలయానికి వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.

వ్యవసాయ మార్కెట్ సెక్రటరీగా ఆర్.మల్లేశం



నవతెలంగాణ-జమ్మికుంట : హుజుర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ నుంచి బదిలీపై జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు ఉన్నత శ్రేణి కార్యదర్శిగా వచ్చిన ఆర్. మల్లేశం శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ సిబ్బంది, పత్తి వ్యాపారస్థులు శాలువాలతో, పుష్ప గుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. జమ్మికుంట ఉన్నత శ్రేణి కార్యదర్శిగా పని చేసిన గుగులోతు రెడ్డి నర్సంపేట్ మార్కెట్ కార్యదర్శిగా బదిలీపై వెళ్లారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ - మానకొండూర్ : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు సీఐ గడ్డం సదన్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామానికి చెందిన మానుపర్తి జయశంకర్ మిని అశోక్ లేలాండ్ వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న క్రమంలో మానకొండూర్ చెరువు కట్ట వద్ద పక్కా సమాచారం మేరకు పోలీసు పట్టుకున్నారు. సుమారు 30 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బదిలీపై వెళ్తున్న ఎంపీవోకు సన్మానం



నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పంచా యతీ అధికారిగా పని చేసి సతీష్ కుమార్ బదిలీపై హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లారని ఎంపీడీవో భీమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట కార్యాలయానికి, ఇల్లందకుంటలో పని చేస్తున్న ఎంపీఓ వెంకటేశ్వర్లు బదిలీపై వచ్చారన్నారు. బదిలీపై వెళ్తున్న సతీష్ రావును కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు.

గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

నవతెలంగాణ - జమ్మికుంట : పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సుమారు 330 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ మహెూన్నత తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లచ్చయ్య, సూపర్‌వైజర్ రత్నకుమారి ,ఏఎన్ఎం మంజుల, రజిత పాల్గొన్నారు.

వ్యాధుల నిర్ధారణకు వైద్య శిబిరం

వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్‌రెడ్డి



పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అంజిత్ రెడ్డి

నవతెలంగాణ-మెట్‌పల్లి

వర్షాకాలంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండటానికి గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జగ్గాసాగర్ వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అనుబంధ గ్రామం ఆత్మనగర్‌లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. జ్వరంతో బాధపడుతున్న వారి రక్తనమునాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కి పంపించారు. సీజనల్ వ్యాధుల నివారణ తీసుకోవలసిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, రక్షిత మంచినీరుపై గ్రామ ప్రజలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణవేణి, హెచ్‌ఈవో రమేష్, సూపర్‌వైజర్ ప్రభావతి, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.


కలెక్టర్ ఆశీర్వదం అందజేస్తున్న అర్చకులు

కలెక్టర్‌ను కలిసిన కొండగట్టు ఈవో

నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాల కలెక్టరేట్‌లో కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌ను కొండగట్టు ఆలయ ఈవో రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం కొండగట్టు ఆలయ అర్చకులు కలెక్టర్‌కు ఆశీర్వదం అందజేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం నూతన ఈవోగా నియామకమైన ఎల్. రామకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు.

రక్తదానం చేసిన డేవిడ్



నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన తోకల డేవిడ్ మెట్‌పల్లి పట్టణంలోని కేశవ హాస్పిటల్‌లో నిర్మల అనే పేషెంట్‌కి సర్జరీ నిమిత్తం అత్యవసరంగా ఏ ప్లస్ బ్లడ్ కావాలి అని తెలుపగా వెంటనే స్పందించిన డేవిడ్ అక్కడికి వెళ్లి రక్తదానం చేశాడు. రక్తదానం చేసిన డేవిడ్‌ను పలువురు అభినందించారు.

మాజీ సర్పంచులను అరెస్టు


మాజీ సర్పంచ్లను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్లున్న మాజీ సర్పంచ్‌లను ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేశారు. బర్దిపూర్ మాజీ సర్పంచ్ సంగం సాగర్, కేశపూర్ మాజీ సర్పంచ్ దాసరి పోశెట్టి, సర్పంచ్ భర్తలు గుంటి దేవయ్య, దొంతుల తుకారం తదితరులను ఎస్ఐ అనిల్ తమ సిబ్బందితో వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఎమ్మార్పీఎస్ సంబరాలు

నవతెలంగాణ సారంగాపూర్

30 సంవత్సరాలుగా చేస్తున్న పోరాటం ఫలించిందని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బెజ్జంకి సతీష్ మాదిగ అన్నారు. సుప్రీం తీర్పు పట్ల సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మోదిగం మధు, మోదిగం రాజనర్సయ్య, మీసాల చంద్రయ్య మోదిగం చందు, మీసాల లింగం, బెజ్జంకి రమేష్, మీసాల సురేష్, మోదిగం రమేష్, మోదిగం శేఖర్, మీసాల రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్



నవతెలంగాణ-జగిత్యాల

ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కలువకుంట రామకృష్ణ నూతనంగా బాధ్యతలు చేపట్టగా శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌ను మర్యాద పూర్వక కలిశారు. కళాశాలలో సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.కే.యస్ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.అశోక్, అధ్యాపకులు సీనియర్ అధ్యాపకులు చంద్రయ్య, ఏ శ్రీనివాస్, టి ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

సుప్రీం తీర్పును వ్యతిరేకించిన మాల సంఘాలు

నవతెలంగాణ-మెట్‌పల్లి

ఎస్సీ వర్గీకరణలో సుప్రీం తీర్పు బీజేపీ పార్టీకి, మోడీకి అనుకూలంగా ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని బంటుపేట మాల సంఘం నాయకులు బిట్లుగు కార్తీక్ ఆరోపించారు. సుప్రీం కోర్టు మోడీ జేబు సంస్థగా మారిందని మండి పడ్డారు.7 గురు జడ్జిల బృందంలో ఏకాభిప్రాయం రాలేదన్నారు. తెలుగు రాష్ట్రాల మాలలు డాక్టర్ బీఆర్ఎస్ వారసులు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం చేశరన్నారు. రానున్న రోజుల్లో రిజర్వేషన్ రద్దు చేసిన ఆశ్చర్యం పడనవసరం లేదన్నారు. సుప్రీం తీర్పు దళితులకు చీకటి రోజని, వర్గీకరణపై న్యాయ పరమైన పోరాటం చేస్తామన్నారు.

మల్యాలలో డ్రై డే ఫ్రై డే


నీటిని తొలగిస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-మల్యాల

మల్యాల మేజర్ గ్రామ పంచాయతీలో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. చెత్త కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. చెత్త చెదారాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి సంగెం శ్రీకాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వై.బాబు, ఏఎన్ఎంలు జమున, మంజుల, వీఓఏలు లక్షిత, సుధ, మల్లీశ్వరి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చెత్తాచెదారాలు పారవేయకూడదు



నవతెలంగాణ-మల్యాల

షాపుల పక్కన ఎవరు చెత్తలు వేయకుండా జాగ్రత్త పడాలని ఎంపీఓ ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని స్థానిక మల్యాల ఎక్స్ రోడ్డు వద్ద చెత్తను తొలగించారు. అనంతరం షాపు యజమానులకు ఎంపీఓ ప్రవీణ్ నోటీసులు జారీ చేశారు. మళ్లీ షాపులో పక్కన ప్లాస్టిక్ లాంటి వ్యర్థ పదార్థాలు వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గుండె పోటుతో మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-మేడిపల్లి: భీమారం మండలం పసునూరు తండాకు చెందిన పసునూరు గ్రామ మాజీ సర్పంచ్ మలావత్ సాలవ్వ గుండెపోటుతో శుక్రవారం ఉదయం మృతి చెందింది. గతంలో సర్పంచ్‌గా వారు చేసిన సేవలను గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు.

గ్రామస్థాయిలో ఇన్నోవేషన్ ఆవిష్కరణను ప్రోత్సహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా అధికారులు

నవతెలంగాణ-జగిత్యాల

ఇంటింటా ఇన్నోవేటర్ వేదికగా నూతన ఆలోచనలకు ఆహ్వానం పలుకుతూ, గ్రామస్థాయిలో ఇన్నోవేషన్ ఆవిష్కరణను ప్రోత్సహించాలని జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో ఇన్నోవేషన్ కార్యక్రమంపై జీపీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా సమ స్యలకు పరిష్కారం, (ఇన్నోవేషన్) కొత్త పరికరాలు, యంత్రాలు, కొత్త నమూనా విధానాలు తయారు చేసి వాటి ఆవిష్కర్తలు తమ పేరు, ఆవిష్కరణ పేరు, ఫోన్ నెంబరు ఆవిష్కరణ వివరాలను 100 పదాలతో రాసి, ఆవిష్కరణ ఫోటోలు నాలుగు, ఆవిష్కరణ వీడియో రెండు నిమిషాలు 9100678543 వాట్సాప్ నంబర్‌కు పంపాలని తెలిపారు. ఈనెల9 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆవిష్కరణలకు వయసు విద్యతో సంబంధంలేదని, ఉత్తమ ఆవిష్కరణలకు 15వ తేదీన జిల్లా కేంద్రంలో ఎగ్జిబిట్ల ప్రదర్శన, ఎంపికైన ఆవిష్కరణలకు బహుమతులు ఉత్పత్తి మార్కెటింగ్‌కు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఈ ఆవిష్కరణలు మన పరికరాలు ఇల్లు, విద్యాలయాలు, వ్యవసాయం, వంటి ఇతర సమస్యలను పరిష్కరిం చడమే లక్ష్యంగా ఉండాలని ఇప్పటికే ఉన్న వస్తువుల్లో కొన్ని మార్పులు చేసి కొత్త ఆవిష్కరణలు కూడా రూపొందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ జలేందర్ ,డిప్యూటీ సీఈఓ రఘువరన్, డీఆర్‌డీవో సంపత్‌రావు జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్‌రెడ్డి, ఎంపీవోలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను ఖండించాలి

రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ



మాట్లాడుతున్న లెల్లెల బాలకృష్ణ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మతతత్వ విధానాలను కార్మికులు, ప్రజలు ఖండించాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ అన్నారు. శుక్రవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా నాయకులు కోమటి చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. రైతు సంఘం రాష్ట సహయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ హాజరై మాట్లాడారు. స్విస్ బ్యాంకు నుంచి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదల బ్యాంక్ అకౌంట్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తానని మోడీ చెప్పి మర్చిపోయారని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు వర్తింప జేయాలని, ప్రతి వ్యక్తికి రెండు వందల రోజులు పని కల్పించాలని, రోజువారి వేతనం 600 తగ్గకుండా నిర్ణయించి ఇవ్వాలన్నారు. 2014 స్వామినాథ్ కమిషన్స్ ఫోర్స్ మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్పి మినిమం సపోర్టు ప్రైస్ ఇస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబెట్టుకోలేదు అని తెలిపారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడి గురి చేస్తున్నారన్నారు. కనీస వేతనం రూ.26వేలు నిర్ణయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం అంగీకరించట్లేదు అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి తిరిగి యధావిధిగా పాత కార్మిక చట్టాలను పెరిగిన ధరలు కనుగుణంగా మార్చాలన్నారు. అనంతరం 13 మందితో సీఐటీయూ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా పుప్పాల శ్రీకాంత్, కో-కన్వీనర్లుగా ఇందూరి సులోచన, కోమటి చంద్రశేఖర్, కమిటీ సభ్యులుగా ఎం.ఎ.చౌదరి, వి.వెంకట చారి, రజిత, మమత, సునీల్, వీరేషం, అనిల్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌరమ్మ, వి.వెంకటచారి నాయకులు భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం

నవతెలంగాణ-జగిత్యాల

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు పాత్రికేయులు వినతి పత్రం సమర్పించారు. జిల్లా కేంద్రంలో తహసిల్ చౌరస్తాలో నాలుగవ రోజు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం మానవహారం చేపట్టారు. అనంతరం ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వెళ్లి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ.. న్యాయం జరిగేంత వరకు నిరసన కార్యక్రమాలు ఇలాగే కొనసాగిస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఇప్పటివరకు న్యాయం జరగలేదన్నారు. జర్నలిస్టులకు రాజ్యాంగపరంగా దక్కాల్సిన ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎంతో మంది ప్రజా ప్రతినిధులకు, వివిధ సందర్భాల్లో అధికారులకు వినతి పత్రాలు సమర్పించి ఆందోళన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వపరంగా ఇంతవరకు జర్నలిస్టుకులకు ఇళ్ల స్థలాలను కేటాయించలేదన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మాకు మాత్రం న్యాయం జరగడం లేదని ఇప్పటికైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలన్నారు. మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని మాటిచ్చి గెలిచిన ఎమ్మెల్యేలు అందరూ మాట తప్పారన్నారు ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం' పకడ్బందీగా చేపట్టాలి

మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్


మాట్లాడుతున్న అధికారులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం జగిత్యాల మున్సిపల్ కార్యాల యంలో చైర్‌పర్సన్, కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో మెప్మా డీఈ, ఏఈ, ఆర్పీలతో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈ నెల5 నుంచి ఐదురోజులపాటు నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సూచించారు. ఈ నెల 5 నుంచి జగిత్యాల మున్సిపల్ అన్ని వార్డుల్లో కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. 6న తాగునీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, 7న మురుగు కాలువలు నీటి నిలువ ప్రాంతాలను శుభ్రంచేసి గుంతలను పూడ్చడం, 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధికుక్కల దాడుల నివారణ చేపట్టడం, 9న డ్రైడే, ప్రభుత్వ కార్యాలయాల శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఇందు కోసం ప్రత్యేక బృందాలను నియమించి క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు అమలు జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. వనమహోత్సవంలో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. ఏఈ శ్రీనివాస్ గౌడ్, డిఎం సీఐ సునీత, టిఎంసి రజిత, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం


అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ-జగిత్యాల

పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానం అని, బిడ్డ పుట్టిన మొదటి అరగంటలోపు పట్టించే ముర్రు పాలు బిడ్డకు మొదటి టీకా వంటివని జగిత్యాల రూరల్ మండలం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జుంబర్తి లావణ్య అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ అంగన్‌వాడీ కేంద్రం(1)లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం సూపర్‌వైజర్ లావణ్య ఆధ్వర్యంలో జరిగింది. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని లావణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్‌గల్ సెక్రటరీ శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్ సుజాత, హెల్త్ స్టాఫ్ షామిని, సమ్రీన్ సుల్తానా, జయప్రద, సఖి కేంద్రం నుండి శారద ,గౌతమి, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ సమ్మక్క, ఖలీదా బేగం, జయశీల, ఉమారాణి ,లక్ష్మి పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు పద్మావతి, త్రివేణి, ఏఎన్ఎం భవాశి అంగన్‌వాడీ టీచర్లు త్రివేణి అప్సర, లక్ష్మి, సుమంత పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని ధావన్‌పల్లి, ఒడ్డెరకాలనీ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు రోజా, సుజాత మాట్లాడుతూ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టడం మొదటి టీకాతో సమానమని, బిడ్డకు ముర్రుపాలు పట్టడం ద్వారా రోగనిరోధక శక్తి పెరిగి పిల్లలు ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శి గీతారాణి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

మేడిపల్లి: మండలంలోని తొంబరావుపేట, రాగోజీపేట, వెంకట్రావుపేట్, తదితర గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బాలే భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.

గంజాయి పట్టివేత


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

నవతెలంగాణ-మేడిపల్లి

మండల కేంద్రంలోని శివారులో అక్రమంగా బైక్‌పై గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మండలం కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్ వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన మేకల శేఖర్ (35) కిరాణా షాపు నిర్వహిస్తూ సులువుగా డబ్బులు సంపాదించాలని ఆశతో గంజాయిని కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. ఈక్రమంలో తన బంధువుల గ్రామమైన మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామ పరిసరాలలో యువతకు గంజాయి విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు సీఐ సురేష్ బాబు, మేడిపల్లి ఎస్సై జి. శ్యామ్ రాజ్ సిబ్బందితో కలిసి శేఖర్ వద్ద నుండి 565 గ్రాముల గంజాయి, ఒక మోటార్ సైకిల్, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్‌బాబు, మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ జి. శ్యామ్ రాజ్, పోలీసులు అనిల్ కుమార్ చంద్రశేఖర్ దినేష్ పాల్గొన్నారు.

దోమల నివారణ అందరి బాధ్యత

మున్సిపల్ కమిషనర్ మోహన్



నవతెలంగాణ-మెట్‌పల్లి

దోమల నివారణ అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ అన్నారు. శుక్రవారం 19వ వార్డులో నిర్వహించిన ఫ్రైడే, డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించి మురుగు కాల్వలపై టేమో పాస్ స్ప్రే బ్లీచింగ్ చెల్లించారు. వర్షపు నీరు ఆగిన ప్రదేశాల్లో స్ప్రే చేయించారు. మూడు రోజులకు ఒకసారి డ్రమ్ములు, ఇతర పాత్రల్లో ఉన్న నీటిని తొలగించాలని, నిల్వ వర్షం నీటిలో ఆయిల్ బాల్స్ వేయలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ ,నిజాం, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే మున్సిపాలిటీలోని మారుతినగర్ వద్ద వనమహోత్సవంలో భాగంగా కమిషనర్ మోహన్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అక్షయ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, నిజాం, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ కనెక్షన్లు త్వరగా మంజూరు చేస్తాం

జగిత్యాల ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ వి.గంగాధర్



నవతెలంగాణ-జగిత్యాల

రైతులకు త్వరితగతిన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వి.గంగాధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8 నెలల్లో 1310 సర్వీసులను మంజూరు చేశామని, ఈ ఏడాది ఇప్పటి వరకు 1854 సర్వీసులను మంజూరు చేశామని తెలిపారు. గత ఏడాదితో పోల్చుకుంటే 544 సర్వీసుల మంజూరు(రిలీజ్) పెరిగిందని పేర్కొన్నారు. దాదాపు 41.5 శాతం పెరిగిందని, సర్వీసుల మంజూరు మొత్తం ఆన్‌లైన్ చేయడం ద్వారా ఎప్పటికప్పుడు దరఖాస్తు ఎక్కడ పెండింగ్ ఉందన్నారు. ఎవరి దగ్గర పెండింగ్ ఉంది. దానికి గల కారణాలను సవివరంగా అగ్రికల్చర్ పోర్టల్ (ఆన్‌లైన్)లో చూసుకునే వెసులు బాటు ఉందని తెలిపారు. దీని ద్వారా మంజూరులో ఆలస్యం లేకుండా తొందరగా మంజూరు అవుతున్నాయని తెలిపారు. అలాగే ఈ స్టోర్స్ విధానం ప్రవేశపెట్టడం ద్వారా కావాల్సిన మెటీరియల్‌ను ఆన్‌లైన్ ద్వారా రిజర్వ్ చేసుకొని మెటీరియల్‌ను కావాల్సిన సమయంలో తీసుకొని పనులు ప్రారంభించడం వలన వెంటనే మంజూరుకు ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. పేపర్ పని లేకుండా ఆన్ లైన్ ద్వారా మెటీరియల్ తీసుకునే సౌలభ్యం విద్యుత్‌శాఖకు, రైతులకు ఎంతో మేలు చేకురుతుందని పేర్కొన్నారు.

అఖిలభారత ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ఆగస్టు 7న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్సర్‌లో జరగబోయే అఖిల భారత ఓబీసీ మహాసభ పోస్టర్‌ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండభేరి నరేష్ ఆవిష్కరించారు. స్థానిక దేవిశ్రీ గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నరేష్ మాట్లాడుతూ.. ఆగస్టు 7న అమృత్సర్లో జరిగే ఈ కార్యక్రమానికి తెలంగాణలో అన్ని జిల్లాల నుండి బీసీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి బీసీల ఐక్యతను చాటాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్, బిసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జల, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాగోజి ముఖేష్ కన్నా, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వరద సాయి, బీసీ సంఘ జిల్లా నాయకులు ఎలగందుల రవి పాల్గొన్నారు.

రక్త దానం చేసిన కానిస్టేబుల్



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో గొల్లపల్లి మండలానికి చెందిన లచ్చయ్య అనే వ్యక్తికి ఆపరేషన్ జరుగుతుండగా అత్యవసరంగా రక్తం అవసరం ఉండగా జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ సతీష్ తక్షణమే స్పందించి రక్తదానం చేశారు.

స్వచ్ఛదనం - పచ్చదనంపై అవగాహన

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల అర్బన్ మండలంలో స్వచ్ఛదనం- పచ్చదనం ఈనెల 5 నుండి 9 వరకు జరగనుంది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీఓ సలీం, డాక్టర్ స్వాతి ఏపీఎం విద్యాసాగర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూపరాణి, పంచాయతీ కార్యదర్శిలు, ఆశలు, హెల్త్ సూపర్వైజర్లు, ఇంటింటా ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ జలంధర్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల వివోఏలు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను విస్మరిస్తే శిక్షార్హులే..


ఫిర్యాదు చేస్తున్న వృద్ధుడు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్


తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులేనని జగిత్యాల ఆర్డీవో, వయో వృద్ధుల సంరక్షణ ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ అన్నారు. శుక్రవారం ఆర్డీవో చాంబర్‌లో వివిధ గ్రామాలకు చెందిన వయోవృద్ధులైన తల్లిదండ్రులు నిరాదరణకు గురి చేస్తున్న తమ కుమారులు, కోడళ్లపై సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ద్వారా ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రులను విస్మరిస్తున్న వారికి 6 నెలలకు పైగా జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-కోరుట్ల

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణలో సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ.. పట్టణ అంబేద్కర్ మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రధాని, సీఎం, ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ మాట్లాడుతూ.. 30 ఏండ్లుగా వర్గీకరణ ఉద్యమం సంచలనాత్మక తీర్పుతో ఎస్సీ,ఎస్టీ ఉప కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకరంతో ఎస్సీ,ఎస్టీ ప్రజలు అభివృద్ధి పథంలోకి వస్తారనే ఆశలను నిర్వీర్యం చేయకుండా వారిని అక్కున చేర్చుకోవడం, రాజ్యాంగాన్ని రక్షించడం ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు బాధ్యతగా స్వీకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొంతం రాజం,తిరుమల గంగాధర్, కౌన్సులర్లు మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, ఎంబేరి నాగభూషణం,పిషర్మేన్ కమిటీ అధ్యక్షుడు ఇట్యాల రాజేందర్, బిజెపి దళిత మోర్చ అధ్యక్షుడు బెక్కెం అశోక్, సంఘ కోశాధికారి చిట్యాల ప్రభాకర్, మోర్తాడ్ రాజశేఖర్, నరేష్,నాయకులు చిట్యాల లక్ష్మణ్, లచ్చయ్య, దొబ్బల వెంకటేష్, తాళ్లపెల్లి మనోజ్ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం


పాలభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఎస్సీ వర్గీకరణకు అనుకులంగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్ర పటానికి మాదిగలు పూలమాల వేసి నివాళలర్పించారు. అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్న మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



నవతెలంగాణ కోరుట్ల

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిసున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు అన్నారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు 9 మాట్లాడుతూ.. దశాబ్దాల కాలం నుండి ఎదురుచూస్తున్న వర్గీకరణను సుప్రీంకోర్టు ఆమోదిస్తూ రాష్ట్రాలకు అధికారాలిస్తూ తీర్పునివ్వడం శుభ సూచకమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, బద్ది మురళి, ఉయ్యాల శోభన్, పసుల కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-సిరిసిల్ల టౌన్
ఎస్సీ వర్గీకరణ సుప్రీంతీర్పుపై దళిత సంఘాల నాయకులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహి ంచారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ కులాలలో ఉన్న అసమానతలను తొలగించడానికి, వర్గీకరణకై మందకృష్ణ మాదిగ చేసిన 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం నెరవేరబోతుందని, ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తెర దేవదాసు, 9వ వార్డు కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ అవునూరి వెంకట్ రాములు, మాట్ల శంకర్, నేదురు లక్ష్మణ్, గడ్డం కిరణ్, పాల్గొన్నారు

నేతన్నలవి ఆత్మహత్యలు కాదు.. ప్రభుత్వ హత్యలే

సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ

నవతెలంగాణ-సిరిసిల్ల టౌన్



దీక్షలో పాల్గొన్న జేఏసీ నాయకులు

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమంలో నెలకొన్న సంక్షోభంతో ఉపాధి లేక నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నా రని, ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ అన్నారు. నేతన్నలు చేపట్టిన నిరాహార దీక్షలు శుక్రవారంతో 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ ప్రజాపాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వం గత 12 రోజుల నుండి వస్త్ర పరిశ్రమ సమస్యలు పరిష్కరించాలని నేతన్నలు నిరాహార దీక్షలు చేపడుతుంటే స్పందించిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నేతన్నల ఉపాధి అంశాన్ని రాజకీయంగా చూడకుండా వెంటనే సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మూషం రమేష్, తాటిపాముల దామోదర్, ఆడెపు భాస్కర్, అంకారపు రవి, సిరిమల్ల సత్యం, గాజుల నారాయణ, ఏనుగుల ఎల్లయ్య, దూస భూమయ్య, గౌడ రాజు, దూడం రమేష్, మండల బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం- పచ్చదనంపై ఎంపీడీవో సమావేశం

నవతెలంగాణ-వేములవాడ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేములవాడ అర్బన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ అధికారులతో ఎంపీడీవో మల్లోత్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఆగస్టు 5 నుండి ఆగస్టు 9వ తేదీ వరకు స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని ఎంపీడీవో మల్లోత్ర సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో వజీర్, సూపరింటెండెంట్ విజయేందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చలపతి, జూనియర్ అసిస్టెంట్ రాజన్ బాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు

నవతెలంగాణ-వేములవాడ రూరల్



వేములవాడ రూరల్ మండల కేంద్రంలోని ఫాజల్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శిశువు పుట్టిన వెంటనే ముర్రపాలు పట్టించాలని, తద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహారంపై అంగన్‌వాడీ టీచర్ పంబా రాజేశ్వరి పలు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో విజయ ఆశావర్కర్ గడ్డం రాజేశ్వరి సీపీ జలజ పాల్గొన్నారు.

ప్రభుత్వం నేతన్నలను ఆదుకోవాలి

నవతెలంగాణ-సిరిసిల్ల టౌన్



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం నేతన్నలను ఆదుకోవాలని అఖిల భారత మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు జవ్వాజి విమల సురం పద్మ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని బీవీ నగర్ జండా చౌరస్తా వద్ద అఖిల భారత మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిపై బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. గత కొన్ని నెలల నుండి ఉపాధి లేక కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నేతన్న బతుకులతో రాజకీయాలు చేయొద్దని సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

సెస్‌లో వైద్య శిబిరం

నవతెలంగాణ-సిరిసిల్ల



సెస్ ప్రధాన కార్యాలయం సిరిసిల్లలో యశోదా హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. సెస్ ఉద్యోగులతో పాటు వినియోగదారులు, సెస్ పాలకవర్గ సభ్యులు కలిసి 236 మంది ఆరోగ్య సమస్యపై అన్ని రకాల టెస్ట్‌లు చేయించుకున్నారు. యశోద హాస్పిటల్ డాక్టర్ ప్రసాద్, అభిషేక్, మేనేజర్ వినయ్ కుమార్ పాల్గొన్నారు. ఇందులో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, డైరెక్టర్ అంజిరెడ్డి, డైరెక్టర్ నారాయణరావు, సెస్ ఎండీ శ్రీనివాసరెడ్డి, ఏఏవోలు పి.రాజేందర్, దేవేందర్ పాల్గొన్నారు.

బాలికల వసతి గృహానికి విద్యుత్ సరఫరా

నవతెలంగాణ కథనానికి స్పందన
నవతెలంగాణ-కోనరావుపేట



బాలికల వసతిగృహానికి కరెంట్ కట్ అనే శీర్షికను నవతెలంగాణ దినపత్రికలో ప్రచురించగా, స్పందించిన జిల్లా కలెక్టర్ బాలికల వసతి గృహంలో వెంటనే విద్యుత్ సరఫరా ఇవ్వాలని అధికారులకు ఆదేశించడంతో వసతిగృహ ఇన్‌చార్జ్ కేజీబీవీ ప్రిన్సిపల్ ఇందిరా కరెంట్ విద్యుత్ వైర్లను నూతనంగా అమర్చి వసతిగృహంలో విద్యుత్ సరఫరా అందించారు.

తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ కోనరావుపేట



కోనరావుపేట మండలంలోని నిమ్మ పల్లి, వట్టిమల్ల గొల్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ గంగాలక్ష్మీ మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పించారు. తల్లి పాలు పట్టడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధకశక్తి అనేది ఎక్కువగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరోజ, అంగన్‌వాడీ టీచర్లు షీలా, అఖిల, శారద, డి జ్యోతి, విజయలు పాల్గొన్నారు.

గౌతం కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రామగిరి



టీబీజీకేఎస్ మాజీ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య కుటుంబాన్ని శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. గౌతమ్ శంకరయ్య తల్లి అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లిలో ఆయన స్వగృహంలో అమృతమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, నాయకులు కాపురవేన భాస్కర్, వేగోలపు మల్లయ్య, దేవ శ్రీనివాస్ ఉన్నారు.

చిన్నారి నయనశ్రీ వైద్యానికి అండగా నిలిచిన కలెక్టర్

నవతెలంగాణ-వీర్నపల్లి



మెడికల్ రిపోర్ట్ పరిశీలిస్తున్న కలెక్టర్

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన గజ్జెల దిలీప్ శ్యామల దంపతుల చిన్న కూతురైన చిన్నారి నయన శ్రీ క్యాన్సర్‌తో బాధ పడుతుండగా, ఆ చిన్నారి వైద్య చికిత్సకు సంపూర్ణ మద్దతు అందించేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముందుకు వచ్చి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలోని చిన్నారి ఇంటిని సందర్శించారు. చిన్నారికి వచ్చిన క్యాన్సర్ వ్యాధి, చికిత్స నిమిత్తం ఇప్పటికే 3 లక్షల రూపాయలను అప్పుచేసి ఖర్చు చేశామని తల్లిదండ్రులు కలెక్టర్‌కు తెలిపారు. మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వీర్నపల్లి మండల తహసీల్దార్, చిన్నారి తల్లి పేరు మీద జాయింట్ బ్యాంకు ఖాతా ప్రారంభించిన వెంటనే అందులో వైద్య ఖర్చుల నిమిత్తం10 లక్షల రూపాయలు జమచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిన్నారికి ఉన్న క్యాన్సర్ వ్యాధిని పూర్తిస్థాయిలో నయం చేసేందుకు మెరుగైన వైద్యం ఎక్కడ అందించాలనే అంశాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. చిన్నారి చికిత్స కోసం అవసరమైతే మరిన్ని నిధులను కూడా అందించడానికి సిద్ధంగా ఉన్నామని, తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దన్నారు. ఎలాంటి సహాయం అవసరం ఉన్నా నేరుగా తనకు ఫోన్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఆరోగ్య ఉప కేంద్రాలకు సంబంధించిన గ్రామాలలో శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, జాతీయ కీటక నియంత్రణ అధికారి డాక్టర్ రాజ్‌గోపాల్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డుల ను పరిశీలించారు. శుక్రవారం జరిగే డ్రైడే కార్యక్రమం ఏవిధంగా జరుగుతుందో ఆరోగ్య సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపు నీరు, మురికి నీటి నిల్వలు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమ తెరలు వాడాలని, ఉపయోగించని కుండలు, టైర్లు, సీసాలు, కుండీలు, నీటి తొట్టిలు, కొబ్బరి చిప్పలు, కూలర్లు వంటి వాటిలో నీటి నిల్వలు ఉండకుండా ప్రతి రెండు, మూడు రోజులకు ఒక్కసారి శుభ్రపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజగోపాల్ వెంట ఇన్‌చార్జ్ మండల వైద్యాధికారులు డాక్టర్ స్రవంతి, చిరంజీవి, కమ్యూనిటి హెల్త్ అధికారులు బాలచందర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరి

నవతెలంగాణ-గంభీరావుపేట:



గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి అందినకాడికి దోచుకెళ్లిన ఘటన గంభీరావుపేట పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు బాధితుల కథనం ప్రకారం గంభీరావుపేటకు చెందిన విజయ రాంచంద్రంలు కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఐతేగత 2నెలల క్రితం రామచంద్రం తల్లి చనిపోవడంతో ఇంటి తాళం వేసి వేరే వద్ద కిరాయి ఉండటంతో ఇదే అదును చేసుకొని గుర్తు తెలియని వ్యక్తులు గురువారం తాళం పగులగొట్టి ఇంట్లో చొరబడి బంగారం, వెండి దోచుకెళ్లారు. రోజు మాదిరిగా శుక్రవారం ఇంటి పనుల కోసం వెళ్లి చూడగా ఇంటిని తెరిచి ఉండటంతో అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ రాంమోహన్ చేరుకొని పరిసరాలను పరిశీలించి వివరాలు సేకరించారు. ఇంట్లో నుండి సుమారు 25.5 గ్రాముల బంగారం,103 గ్రాముల వెండి అపహరించుకుపోయారని తెలపడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసుకున్నారు.

రోడ్లపై వరి నాటువేసి నిరసన

నవతెలంగాణ-వేములవాడ



తమ గ్రామానికి వెళ్లే రహదారి గుంతలమయంగా వర్షపు నీరుతో బురదమయంగా మారడంతో శుక్రవారం వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన కాషాయపల్లె గ్రామస్తులు రోడ్లపై వరి నాటు వేసి నిరసన తెలిపారు. పాలకులు, అధికారులు తమ సమస్యలను ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే మున్సిపల్ నేటి వరకు ఏ ప్రజా ప్రతినిధిగాని, ఏ అధికారి గాని మా సమస్యలను అడిగి తెలుసుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. స్థానిక కౌన్సిలర్ సైతం తమను పట్టించుకోవడంలేదని కౌన్సిలర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీగా ఉన్నప్పుడే బాగుండేదని, రాత్రి సమయంలో బయటకు వెళ్లాలంటే వీధిలైట్లు సరిగ్గా లేక ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి విలీన గ్రామమైన కాషాయపల్లికి సీసీ రోడ్లు చేసి మెరుగైన వసతులు కల్పించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.

మహిళలకు సముచిత గౌరవం కల్పించిన ఏకైక పార్టీ కాంగ్రెస్

వేములవాడలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-వేములవాడ



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేయడాన్ని వేములవాడ కాంగ్రెస్ పార్టీ నేతలు శుక్రవా రం తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ సర్దార్ పాపన్న విగ్రహం ఎదుట సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లారా ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపాలని, రాష్ట్రంలో మహిళలకు సముచిత గౌరవం కల్పించిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం ఒక కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బింగి మహేష్, నాయకులు చిలుక రమేష్, పుల్కంరాజు, పాత సత్యలక్ష్మి, ముప్పిడి శ్రీనివాస్, ఇప్పపూల అజయ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. సిరిసిల్లలో గురువారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసినందుకు నిరసనగా తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తెలిపారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన సందర్భంగా రైతులలో కాంగ్రెస్ పార్టీ పట్ల అభిమానం పెరుగుతుందని, మహిళా ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి దూషించాడని అపోహ సృష్టించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఏలూరి రాజయ్య, నాయకులు నందికిషన్, చెన్ని బాబు, కొత్తపల్లి దేవయ్య, పాల్గొన్నారు.

వస్త్ర పరిశ్రమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

పవర్‌లూం యజమానులు, ఆసాములతో కలెక్టర్ సమావేశం

నవతెలంగాణ-సిరిసిల్ల



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ యజమా నులు, ఆసాములతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిబంధనలు, ఆదేశాల మేరకు ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పవర్ సబ్సిడీ కొనసాగించాలని పవర్ లూం యజమానులు, ఆసాములు విజ్ఞప్తి చేశారు. గతంలో ఇచ్చిన విధంగా ఇవ్వాలని, ప్రభుత్వం నుంచి వస్త్ర పరిశ్రమకు ఆర్డర్లు ఇప్పించా లని కోరారు. అనంతరం సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ హైకోర్టు కేసు, ఆర్ఈసీ ఆదేశాల మేరకు 10 హెచ్‌పీ వరకు సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో టెక్స్ టైల్స్, హ్యాండ్లూమ్ ఏడీ సాగర్, సెస్ ఎండీ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ దార్నం లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

సీఎం మీటింగ్‌కు తరలిన ఉపాధ్యాయ శ్రేణులు

నవతెలంగాణ-వీర్నపల్లి



రాజన్న సిరిసిల్ల జిల్లా, వీర్నపల్లి మండలం హైదరాబాద్ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉపాధ్యాయ పదోన్నతుల్లో సుమారు 30 వేల మంది ఉపాధ్యా యులకు పదోన్నతులు లభించగా, శుక్రవారం ముఖ్యమంత్రి హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడి యంలో పెద్ద ఎత్తున సభ ఏర్పాటు చేశారు. మండలం నుండి 15 మంది పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో పాటు జిల్లా వ్యాప్తంగా 520 మంది ఉపాధ్యాయులు రాష్ట్ర రాజధానికి తరలి వెళ్లారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ చేయాలి

రుణమాఫీ నింబంధనలు తొలగించాలి

నవతెలంగాణ-వీర్నపల్లి



మాట్లాడుతున్న నాయకులు

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు.వీర్నపల్లి మండలం కేంద్రంలో సీఐటీయూ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పుడు నిబంధనలు పెట్టడాన్ని ఖండించారు. నిబంధనలు పెట్టడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయినటువంటి పరిస్థితి కనబడుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన నుంచి చాలామంది రేషన్‌కార్డురాక, ఉన్న ఒక్కటే రేషన్ కార్డు ఉండటం వలన చాలామంది రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని అన్నారు. నిబంధనలు తొలగించి రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మల్లారపు అరుణ్ కుమార్, నరసయ్య పాల్గొన్నారు.

పాఠశాలల్లో పూర్తి స్థాయి టీచర్లను నియమించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్

నవతెలంగాణ-వీర్నపల్లి



పాఠశాలల్లో పూర్తి స్థాయి టీచర్లను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షులు జాలపల్లి మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. వీర్నపల్లి మండలం లాల్‌సింగ్ తాండా, అడవి పదిర గ్రామాల్లో ఉన్నా పాఠశాలలను సందర్శించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో పూర్తి స్థాయి ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు చదువు సరిగ్గా అందడం లేదని ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని పాఠశాలల్లో ఆయా సబ్జెక్టుల్లో పాఠాలు ఇంకా మొదలు కాని పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు, రాబిన్సన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పెండింగ్ బిల్లును విడుదల చేయాలి

నవతెలంగాణ-చందుర్తి

ఐదు సంవత్సరాలుగా గ్రామంలో సర్పంచ్ పని చేసి లక్షల రూపాయలు సొంతగా ఖర్చులు పెట్టి గ్రామాలను అభివృద్ధి చేస్తే ఇప్పటి వరకు తమ బిల్లులు రాక ప్రభుత్వానికి గాంధేయ మార్గంలో విన్నవించుకుంటామని శుక్రవారం హైదరాబాద్ వెళ్తుంటే తమను పోలీసులు ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేయడం ఏంటని రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్మ అంజయ్య ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పిల్లలకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలి

జిల్లా శిశు సంక్షేమ అధికారి లక్ష్మి రాజ్యం

నవతెలంగాణ-చందుర్తి



అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని జిల్లా శిశు సంక్షేమ అధికారి లక్ష్మి రాజ్యం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్-1ను ఆయన తనిఖీ చేశారు. రిజిస్టర్‌ను పరిశీలించి పిల్లల సంఖ్యపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు బోధనతో పాటు సరైన ఆహారం అందించాలని సూచించారు. ఆయన వెంట అదనపు సీడీపీవో సుచరిత, ఐసీడీఎస్ సూపర్ శంకరమ్మలున్నారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి

మండల ప్రత్యేకాధికారి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-చందుర్తి



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి

గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన వివిధ శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల ఐదు నుండి ప్రతి గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత అనే కార్యక్రమంను నిర్వహించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మండల అభివృద్ధి అధికారి బండి ప్రదీప్ ఉన్నారు.

అంజలి డెంగ్యూ వ్యాధితో మృతి చెందలేదు

మండల వైద్యాధికారి సంపత్

నవతెలంగాణ-చందుర్తి

మండలంలోని మర్రిగడ్డ గ్రామానికి చెందిన గజావాద అంజలి(55)అనే మహిళ డెంగ్యూ వ్యాధితో మృతి చెందినట్లుగా కొన్ని పత్రికల్లో ప్రచురితమైంది.(నవతెలంగాణ కాదు) అంజలికి ఊపిరితిత్తుల్లో నంజు పేరుకుపోయి శ్వాస ఆడక పోవడంతో మృతి చెందినట్లుగా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో డెంగ్యూ జ్వరాలు లేవు, వాతావరణం మార్పులో భాగంగా కొన్ని గ్రామాల్లో వైరల్ జ్వరాలు ఉన్నాయన్నారు.

రక్తదానం చేసిన మాజీ వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-చందుర్తి

మండలంలోని మాల్యాల గ్రామానికి చెందిన మాజీ వైఎస్ ఎంపీపీ చెన్నమనేని రాజేశ్వర్ రావు శుక్రవారం ప్రతిమ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో ఆయన రక్తదానం చేశారు.

విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలి

నవతెలంగాణ-సిరిసిల్ల టౌన్



డిపో మేనేజర్‌కి వినతి పత్రం అందజేస్తున్న కంచర్ల రవి గౌడ్

గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి బస్సులు రాక ఇబ్బందులు పడుతున్నారని, వారి కోసం కోసం ప్రత్యేక బస్సులు నడపాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల ఆర్టీసి డిపో మేనేజర్ కి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. గ్రామీణ ప్రాంతాల నుండి చదువుకునేందుకు సిరిసిల్లకు వేలాది మంది విద్యార్థులు వస్తున్నారని, కొన్ని గ్రామాల్లో బస్సులు సమయానికి రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని సరైన సమయానికి బస్సులు నడపాలని డిపో మేనేజర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టె శ్రీనివాస్, కోడం వెంకటేష్, కొలనూరు కరుణాకర్, శ్రీనివాస్, అరవింద్ , సాయి, తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ విప్‌ను కలిసిన పట్టణ ముస్లీం కమిటీ అధ్యక్షుడు అక్రమ్

నవతెలంగాణ-వేములవాడ



వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను వేములవాడ పట్టణ ముస్లీం కమిటీ అధ్యక్షుడు అక్రమ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ముస్లీం పట్టణ కమిటీ ఎన్నికల్లో గెలుపొందిన మహమ్మద్ అక్రం హైదరాబాద్‌లోని ఆది శ్రీనివాస్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న షాదీఖానా పనులను త్వరలో చేపట్టి నిరుపేద ముస్లీం కుటుంబాలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ముస్లీం మైనారిటీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం నాయకులు మొహమ్మద్ షకీల్, షేక్ ఇంతియాజ్, షేక్ ఆసిఫ్‌లు ఉన్నారు.

యువకుడి మృతి

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన లింగాల సురేష్ గౌడ్ (35) అనే యువకుడు శుక్రవారం ఎల్లారెడ్డిపేట-గొల్లపల్లి ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న మహేంద్ర షోరూం వద్ద అకస్మాత్తుగా మృతి చెందాడు. మృతుడు సురేష్ జీవనపాధి కోసం మహారాష్ట్రలో పని చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. మూడు రోజుల క్రితం భార్య, పిల్లల వద్దకు వచ్చాడు. శుక్రవారం మహారాష్ట్రకు వెళ్లడానికిబయలుదేరి మృతిచెందాడు. సంఘటన స్థలానికి ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమాకాంత్ పోలీసు సిబ్బందితో చేరుకొని సంఘటన స్థలాన్ని, మృతదేహాన్ని పరిశీలించారు. ఆ రోడ్డులో షాపుల ఎదుట యజమానులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పుటేజ్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు.

కూలిన ఇల్లు..తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ బియాశా, ఖలీద్‌ల కుటుంబం నివసిస్తున్న ఇల్లు శుక్రవారం కూలింది. అదే గదిలో ప్రతిరోజు నిద్రించే ఖలీద్, ఆయన భార్య, కూతురు, కుమారుడు గత రాత్రి మరో గదిలో నిద్రించారు. దీంతో వారికి ప్రాణాపాయం తప్పింది. ఉదయం ఒక్కసారిగా ఇంటిపై కప్పు కూలిపోవడంతో భయం, భయంగా అందులోని సామాగ్రిని బయటకు తీసుకువచ్చారు.

అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-రామగిరి



రామగిరి మండలం శివరాం నగర్‌లోని ఉప్పర్ల కేశారం అంగన్‌వాడీ పాఠశాలలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లులకు తల్లి పాలు, ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించారు. కేవలం తల్లి పాలు ఆరు నెలల వరకు ఇవ్వాలని, అనుబంధ ఆహారం ఇస్తూ తల్లిపాలను రెండు సంవత్సరాల వరకు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పల్లె అనిత అంగన్‌వాడీ టీచర్ ఎం. స్వరూప, ఆశా వర్కర్ సుమలత, గర్భిణీలు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం



నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖనికి చెందిన యూనియన్ బ్యాంక్ ఉద్యోగి ఎస్.కరణ్ లావణ్య దంపతులు వారి పెళ్లి రోజు సందర్భంగా నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ కూడళ్లలో ఉంటున్న బిక్షాటన చేసే వారికి, నిరుపేదలకు శుక్రవారం అన్నదానం చేశారు. స్థానికంగా లేకున్నా కానీ ఈ ప్రాంతానికి సేవా చేయాలనే గొప్ప సదుద్దేశం అన్నదాన ఏర్పాటు చేయడం పట్ల కరణ్ దంపతులకు నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పల్లె రమేష్ గౌడ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిగేటి సాయి ప్రకాష్, చెరుకు వెంకటేష్, పీక శివ తదితరులు పాల్గొన్నారు.

45వ డివిజన్‌ల స్వచ్ఛ శుక్రవారం



నవతెలంగాణ-గోదావరిఖని:
స్వచ్ఛ శుక్రవారం సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా రామగుండం కార్పొరేషన్ లో 45వ డివిజన్ లో స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు. కార్పొరేటర్ కొమ్ము వేణు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో పరిసరాల పరిశుభ్రత మరింత తప్పనిసరని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సూపర్ వైజర్ సోమేష్, జనరల్ సెక్రెటరీ గులాం ముస్తఫా, ఆర్పీలు, ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు రాధా, రాజేశ్వరి, ఆర్‌పీ సాహిదా, సునీత, డివిజన్ మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ మధు కుటుంబ సభ్యులను పరామర్శించిన జనక్ ప్రసాద్



నవతెలంగాణ-గోదావరిఖని:
సీనియర్ జర్నలిస్ట్ సిరిమల్ల మధు, సీనియర్ టీడీపీ నాయకులు సిరిమల్ల జయ రాములు కుటుంబ సభ్యులను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ పరామర్శించారు. జర్నలిస్ట్ మధు తండ్రి రిటైర్డ్ కార్మికుడు, తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమకారుడు 99 ఏళ్ల సిరిమల్ల భూమయ్య అనారోగ్యంతో జులై 30న మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనక్ ప్రసాద్, ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, పి.ధర్మపురి, సీనియర్ నాయకులు వడ్డేపల్లి దాస్, వంగ లక్ష్మీపతి గౌడ్, కచ్చకాయల సదానందం, పోశం, సీనియర్ జర్నలిస్టు నాయిని మధునయ్య జర్నలిస్టు మధు కుటుంబం సభ్యులను, అన్న జయరాములు, సత్యనారాయణ, శ్రీనివాస్, పుట్ట సాంబయ్యలను పరామర్శించారు.

సుప్రీంకోర్టు తీర్పుపై సంబరాలు



నవతెలంగాణ-గోదావరిఖని:
ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును హర్షిస్తూ గోదావరిఖని కోర్ట్ ముందు మాదిగ లాయర్స్ ఫెడరేషన్ నాయకులు పెద్దెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దెల్లి ప్రకాష్ మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో రిజర్వేషన్ల ఫలాలు సమానంగా అందక విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయ రంగాలకు దూరమై ఒక తరం నష్టపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలైన ఎస్సీ వర్గీకరణతో దాదాపు 22 వేల ఉద్యోగాలు మాదిగలకు, ఉప కులాలకు దక్కాయని, అదేవిధంగా అనేక రంగాల్లో లబ్ధి పొందారని వారు గుర్తు చేస్తూ, వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తవుటం సతీష్, జవ్వాజి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు సిహెచ్.శైలజ, సిరిగ సంజయ్ కుమార్, శీతకారి శేఖర్, పెరిక మనోహర్, ఇరుగురాల సంతోష్, పులిపాక ప్రవీణ్, పాల్గొన్నారు.

ఆర్ఎఫ్‌సీఎల్ సీజీఎంకు ఈడీగా పదోన్నతి

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) రామగుండం యూనిట్ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం)గా కొనసాగుతున్న సుధీర్ కుమార్ ఝాకు ఈడిగా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆయనను ఈడీగా ఎన్ఎఫ్ఎల్ హర్యానాలోని పానిపట్ యూనిట్‌కు బదిలీ చేశారు. సుధీర్ కుమార్ ఝా ఆగస్టు 01, 2016న ఆర్ఎఫ్‌సీఎల్‌లో డీజీఎంగా విధుల్లో చేరి జీఎంగా, సీజీఎంగా, ఈడీగా ఇక్కడే పదోన్నతి పొందారు.

మాస్టర్ ప్లాన్‌ను అమలు చేసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని సీపీఐ నిరసన



నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన వ్యాపార కేంద్రాలైన కళ్యాణ్ నగర్, లక్ష్మీ నగర్‌లో అసంపూర్ణంగా ఉన్న రోడ్లను వెంటనే నిర్మించాలని, మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం గుంతలుగా ఉన్న రోడ్లపై గులాబీ పూలు చల్లుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సీపీఐ నగర కార్యదర్శి కే.కనక రాజ్, జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్‌తో కలిసి మాట్లాడుతూ రామగుండం నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యానికి, పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం కళ్యాణ్‌నగర్ రోడ్లని అన్నారు. అసంపూర్ణంగా ఉన్న రోడ్లను వెంటనే పూర్తి చేయనట్లయితే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు తాళ్ళపల్లి మల్లయ్య, మాటేటి శంకర్, మడికొండ ఓదేమ్మ, శనిగరపు చంద్ర శేఖర్, మార్కపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, ఎర్రల రాజయ్య, పాల్గొన్నారు.

ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మున్సిపల్ చైర్మన్ రమా-సురేష్‌రెడ్డి

నవతెలంగాణ-మంథని
ప్రజలు వర్షకాల సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా-సురేష్‌రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ రమా-సురేష్‌రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జునస్వామి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చౌరస్తా,బస్టాండ్ ఏరియా, 10వ,11వ వార్డులలో స్థానిక కౌన్సిలర్స్,వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, వి.కే రవితో కలిసి పరిశీలించారు.నీరు నిల్వ ఉన్న కూలర్స్ కూండీలు, మొదలగు వాటిలో నీరును తొలగించి, అవసరమగు ప్రదేశాలలో అయిల్ బాల్స్,బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపాలిటీలోని 13 వార్డుల కౌన్సిలర్స్,మెప్మా అర్పిస్,ఆశా వర్కర్స్, అంగన్వాడి టీచర్స్,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



నవతెలంగాణ-మంథని
మంథని మండలం గుంజపడుగు బస్టాండ్ వద్ద మంథని సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ బి.రాజు ఆధ్వర్యంలో మంథని పోలీసులు సిబ్బంది కలిసి వాహనాలను తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా నెంబర్ ప్లేట్ సరైన పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేసి డ్రంకైన్, డ్రైవ్ టెస్టులు నిర్వహించారు.సరైన పత్రాలు,హెల్మెట్ లేని వాహనాలపై చాలాన్ వేశారు. ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన మద్యం త్రాగి,హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇతనికి ఈ కార్యక్రమంలో ముత్తారం ఎస్సై మధుసూదన్,మంథని పోలీసులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పక్కా కార్యాచరణతో నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహణ


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-పెద్దపల్లి
జిల్లాలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పక్కా కార్యాచరణతో నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్వచ్ఛదనం- పచ్చద నం కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి పాల్గొ న్నారు. ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం క్రింద గ్రామాలు, పట్టణాలలో చేపట్టాల్సిన కార్యక్ర మాల వివరాలు, షెడ్యూల్‌ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మన గ్రామాలను, పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి 9 వరకు నిర్వహిస్తుందని అన్నారు.స్వచ్ఛదనం - పచ్చదనం క్రింద గ్రామాలలో పారిశుధ్య, త్రాగు నీటి సరఫరా, త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రైడే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు పక్కాగా అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, మార్కెట్ మొదలగు పబ్లిక్ ప్లేసెస్ శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కూలిపోయే స్థితిలో ఉన్న ప్రభుత్వ భవనాలను స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్ర మంలో భాగంగా తొలగించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం - పచ్చదనంలో నిర్దేశించిన కార్యక్రమాలను అమలు చేయాలని, అవసరమైన చోట శ్రమదానం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచా యతీ అధికారి ఆశాలత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కే రవీందర్, మున్సిపల్ కమిషనర్‌లు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా అటవీ అధికారి శివయ్య, పాల్గొన్నారు.

కనీస సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలం

రామగుండం నగర పాలక కార్యాలయం ఎదుట కార్పొరేటర్ నిరసన



నవతెలంగాణ-కోల్‌సిటీ
రామగుండం నగరపాలక కార్యాలయం ప్రధాన గేటు వద్ద స్థానిక 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ మెడలో నల్ల కండువా ధరించి, చేతిలో ప్లకార్డు పట్టుకుని బైఠాయించి తన నిరసన తెలిపారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో నగర పాలక అధికారుల విఫలమయ్యారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20వ డివిజన్‌లో రామగుండం ప్రాంతానికి నెల రోజులుగా చెత్తను సేకరించే ట్రాలీ రావడం లేదని, నాలుగు డివిజన్లకు కలిపి కేటాయించిన ట్రాక్టర్ చెత్తను సేకరించేందుకు వస్తున్న దానికి సెల్ఫ్ సరిగా పనిచేయక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆరోపించారు. నెల రోజుల నుంచి ఈ సమస్యను అధికారులకు విన్నవిస్తున్నా వారు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కొంత మంది అధికారుల తీరు కారణంగా ప్రజలకు ఇబ్బందులు ఎదురవు తున్నాయని, నాయకులు పదవిలో ఐదేళ్లు మాత్రమే ఉంటారని, అధికారులు, ప్రజలు ఎప్పుడు ఇక్కడే ఉంటారన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలన్నారు. అధికారులు స్పందించి డివిజన్‌లో ఉన్న తాగునీటి సమస్య, స్ట్రీట్‌లైట్ల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ ఆందోళన ఇలాగే కొనసాగిస్తానన్నారు. నగరపాలక కమిషనర్ శ్రీకాంత్ లేకపోవడంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ క్రమం తప్పకుండా చెత్త తరలింపు వాహనాలను డివిజన్‌కు పంపించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సతీష్ ఆందోళనను విరమించాడు.

మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం



నవతెలంగాణ-మంథని
మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా-సురేష్ రెడ్డిని శుక్రవారం బోయినపేట ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేటలో ముదిరాజ్ సంఘం నాయకులు ఆత్మీయ సన్మానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్‌ను మున్సిపల్ పాలకవర్గం సభ్యులను ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు పలు సమస్యలపైన ఆమెకు వినతిపత్రం సమర్పించారు. ఆమె సానుకూలంగా స్పందిస్తూ, ముదిరాజు సంఘం నాయకుల సమస్యలను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకు వెళ్తానని, సమస్యలు పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గం సభ్యులు గుండా విజయలక్ష్మి పాపారావు, నక్కనాగేంద్ర శంకర్, వేముల. లక్ష్మిసమ్మయ్య, కాయితి సమ్మయ్య, అధ్యక్షులు సబ్బని సమ్మయ్య, పాల్గొన్నారు.

దశదిన కార్యక్రమంలో పాల్గొన్న పుట్ట మధూకర్



నవతెలంగాణ-మంథని
మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో కొండపర్తి రాంబాయి దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్,మంథని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్,మాజీ మార్కెట్ చైర్మన్ అనంతరెడ్డి, పాల్గొన్నారు.

పెద్దపల్లి నూతన ఇన్స్‌స్పెక్టర్‌గా ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్
మల్టీజోన్ వన్ పరిధిలో పనిచేస్తున్న 13 మంది ఇన్స్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.పెద్దపల్లి సీఐగా పనిచేస్తున్న కృష్ణను ఐజీ కార్యాలయానికి బదిలీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సీసీఎస్‌లో పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్‌ను పెద్దపల్లి సీఐగా బదిలీ చేశారు.

గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

డీఎంహెచ్‌వో ప్రమోద్ కుమార్



నవతెలంగాణ-పెద్దపల్లి
గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం-1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ మన పెద్దపల్లి జిల్లాలో మొత్తం 31 స్కానింగ్ కేంద్రాలు రిజిస్టర్ అయ్యాయని, జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్‌కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు.గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్ల యితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూ డు సంవత్సరాల వరకు జైలుశిక్ష, పదివేలు జరిమాన విధించబడు తుందన్నారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఓదెల
ఓదెల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బూసారపు చిరంజీవి అనారోగ్య కారణాలతో ఇటీవల కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య దివ్య,ఇద్దరు కుమార్తెలు శరణ్య(8) అరణ్య(5) ఉన్నారు. మృతుని కుటుంబానికి ఓదెల ఆటో యూనియన్ అధ్యక్షులు తూడిశంకర్ ఆధ్వర్యంలో 16 వేల ఏడు వందల రూపాయలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో తూడి కుమార్, పిట్టల రమాకాంత్, మందకృష్ణ, పడాల మల్లయ్య, సురేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-పెద్దపల్లి
పెద్దపల్లి జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవవా సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉమా, పోషణ అభియన్ కోఆర్డినేటర్ అనిల్‌లు మాట్లాడుతూ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రయోజనాలు గురించి వివరించారు. ఏడీపీహెచ్‌వో మాట్లాడుతూ తల్లి పాలు తమ బిడ్డలకి రక్ష అని, ప్రసవించిన అరగంట లోపు ముర్రు పాలు పట్టించాలని అన్నారు. ఆరు నెలల వరకు తల్లి పాలే పట్టించాలని,ఆరు నెలల తరువాత తల్లి పాలతో పాటు,అదనపు ఆహారం పెట్టాలని,తల్లి పాలు పట్టించే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీడీపీవో కవిత, సీహెచ్‌వో దయామని, ఎస్‌వో సాలమ్మ, అంగన్‌వాడీ టీచర్స్, గర్భవతులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు



నవతెలంగాణ-ఓదెల
గత ప్రభుత్వంలో మాజీ సర్పంచులు చేసిన బిల్లులు ప్రస్తుత ప్రభుత్వం చెల్లించడం లేదని సర్పంచులు గాంధీయ మార్గంలో ఛలో హైదరాబాద్‌కు పిలుపు నివ్వడంతో మండలంలోని మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు. మాజీ సర్పంచ్ గుండేటి మధు యాదవ్ మాట్లాడుతూ మా సర్పంచ్ పదవీకాలంలో చేసిన బిల్లులను ప్రస్తుత ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా బిల్లులు చెల్లించడం లేదని చాలా మంది సర్పంచులు ఆత్మ హత్య చేసుకున్నారన్నారు. తమకు రావలసిన బిల్లులు చెల్లించడం లేదని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం వద్ద గాంధీయ మార్గంలో నిరసన తెలుపడానికి వెళ్ళే వారిని అర్ధరాత్రి అరెస్టు చేయడం సిగ్గు చేటు అన్నారు.

దోమల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



నవతెలంగాణపెద్దపల్లి టౌన్
దోమల పట్ల పెద్దపల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. శుక్రవారం డ్రై కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని 13వ వార్డులో కమిషనర్ ఆకుల వెంకటేష్ పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొద్దిరోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నీరు నిలువ ఉన్నచోట లార్వ ఏర్పడి దోమలు తయారు అవుతాయని ఆదోమలు కుట్టినట్లయితే మలేరియా, డెంగ్యూ, విష జ్వరాల బారిన పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ పాగల సోనీ శ్రీకాంత్,14వ వార్డు కౌన్సిలర్ షాహిదా సాబీర్ ఖాన్, వార్డ్ ఆఫీసర్ అజయ్,మెప్మా ఆర్పీ భాగ్యలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ శారద పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుపై సంబరాలు

నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎస్సీ వర్గీకరణ తీర్పుపై సంబరాలు నిర్వహించారు. గత 30 సంవత్సరాల నుండి మాదిగలకు జరుగుతున్న అన్యాయాలపై తగు విచారణ జరిపించి ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సుప్రీంకోర్టు ధర్మాసనం 341 ఆర్టికల్ అనుకూలమైన నిర్ణయాన్ని తెలిపినందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం న్యాయవాదులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావుకి ఎస్సీ మాదిగ కులస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ జూలపల్లి మండల అధ్యక్షులు మనుమండ్ల శ్రీనివాస్, కుల పెద్దమనిషి నెరువట్ల సాగర్, మోదుపల్లి గంగయ్య, మానుమల్ల భూమయ్య,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను పరామర్శించిన ఏఐటీయూసీ నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:
గత కొద్ది రోజుల క్రితం జీడీకే-2వ గనిలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్మికులు నోయల్,తూడి సంపత్‌లు హైదరాబాద్ ఒమెగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా, శుక్రవారం వారిని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌లు పరామర్శించి ధైర్యం చెప్పారు.

అనారోగ్యంతో యువకుడి మృతి



నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన బియ్యాల హరీష్ (22) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. సీతంపేట గ్రామానికి చెందిన బియ్యాల రాయమల్లు లక్ష్మి రెండో కుమారుడు హరీష్ గత మూడు సంవత్సరాల క్రితం హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అప్పటి నుంచి అనారోగ్యంతో బాధ పడుతున్న హరీష్ పరిస్థితి విషమించి, గురువారం రాత్రి మృతి చెందాడు.

ఫోటో,వీడియో గ్రాఫర్స్ మండల అధ్యక్షుడిగా రాజేందర్



నవతెలంగాణ-ముత్తారం:
ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ముత్తారం మండల అధ్యక్షుడిగా వైద్య రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా తిర్రి శ్రీనివాస్, ట్రెజరర్‌గా సముద్రాల రాజేందర్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రెడ్డిభాస్కర్ ఆధ్వర్యంలో ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. రెండు ప్యానల్స్ పోటీల్లో నిలబడ్డాయి. అనుము వీరస్వామి ప్యానల్‌కు 11 ఓట్లు రాగా, వైద్య రాజేందర్ ప్యానెల్‌కు 13 ఓట్లతో రాగా రెండు ఓట్ల మెజారిటీతో వైద్య రాజేందర్ ప్యానల్ విజయం సాధించింది. దీంతో గెలుపొందిన వైద్య రాజేందర్ ప్యానల్‌కు నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు రెడ్డి భాస్కర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని అసోసియేషన్ కోశాధికారి బండారి ప్రసాద్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రామగిరి శ్రీనివాస్, తదితరులున్నారు.

నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదు

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్



నవతెలంగాణ-గోదావరిఖని:
నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదని రామగుండం పోలీస్ కమి షనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్, రామగుండం పోలీస్ స్టేషన్‌లలో నమోదైన 03 కేసులలో నలుగురు నిందితులను కోర్టు ముందు ఆధారాలు, సాక్షాలతో హాజరు పరచగా, కోర్టు నిందితులకు జీవితకాల శిక్ష, పదిహేను వందల రూపాయల జరిమానా విధించిందని సీపీ తెలిపారు. అదేవిధంగా మొత్తం 49 కేసులలో 80 మంది నిందితులకు జైలు శిక్షలు విధిస్తూ 59 వేల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గత ఆరు నెలలుగా 8,208 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా, కోర్టులో మందుబాబులను హాజరు పరచగా, 1,652 కేసులో 1,652 మందికి 24,33,500 రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 11 మందికిజైలు శిక్ష విధించడం జరిగిందని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన



నవతెలంగాణ-గోదావరిఖని:
ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు గోదావరిఖని శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలో నల్లబ్యాడ్జీలతో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లా డుతూ భారత ఉన్నత న్యాయస్థానం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చిందని, ఈ తీర్పు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కు విరుద్ధంగా నడపడమే కాకుండా భారత రాజ్యాంగం స్ఫూర్తిని దెబ్బ తీసే విధంగా ఉందని అన్నారు. దళితులను విభజించి పాలించు అనే సామ్రాజవాదానికి అనుగుణంగా ఉందని, దళితుల ఐక్యతను అవరోధంగా ఉందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా మాలలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పిట్టల వెంకటి, ప్రధాన కార్యదర్శి నంది నగేష్, ఎరుకల లింగమూర్తి, నూకల మొండయ్య, దాసరి రామస్వామి, కొండ కుమార్, ఎరుకల లక్ష్మణ్ రావు, తదితరులున్నారు.

11వ డివిజన్‌లో వన మహోత్సవం

మొక్కలు నాటిన కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్



నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ కృష్ణ నగర్, శ్రీరామ యూత్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పెద్దెల్లితేజశ్వి ప్రకాష్ మొక్కలు నాటారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా ఈచ్ వన్ ప్లాంట్ వన్ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, అవి చెట్లుగా ఎదిగేంత వరకు సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆడపు శ్రీనివాస్, నవీన్, డివిజన్ పెద్ద మనుషులు కనుమల శంకర్ తదితరులున్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



నవతెలంగాణ-జూలపల్లి/ ఎలిగేడు
తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారమని అంగన్‌వాడీ టీచర్ జ్యోతి అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఎలిగేడు మండల కేంద్రంలోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలని ఆరు నెలల పాటు తల్లిపాలు తాగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం దేవేంద్ర, శిరీష అంగన్‌వాడీ టీచర్ సరస్వతి, ఆశ పద్మ, గర్భిణీ స్త్రీలు, పాల్గొన్నారు.

తల్లి పాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

ఏసీడీపీవో సంపత్ కుమారి



నవతెలంగాణ-సుల్తానాబాద్
తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తద్వారా శిశువులకు జన్మనిచ్చిన తల్లులు ముర్రుపాలు తప్పనిసరి శిశువులకు తాగించాలని పెద్దపెల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏసీడీపీవో సంపత్ కుమారి అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని యాదవ నగర్‌లోని 5వ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ అరుణ ఆధ్వర్య ంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీడీపీవో సంపత్‌కుమారి మాట్లాడుతూ శిశువుకు జన్మనిచ్చిన తల్లి వెంటనే ముర్రిపాలు తాగించాలని తద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయనిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి, స్వరూప, ఏఎన్ఎం సరస్వతి, అంగన్ వాడీ టీచర్లు స్వర్ణ, భార్గవి, సునీత, మేఘమాల, సరోజినీ దేవి, శ్రీలత, పాల్గొన్నారు.

బేగంపేటలో కార్డన్ సెర్చ్



నవతెలంగాణ-రామగిరి
రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజు,రామగిరి ఎస్సై సందీప్ కుమార్, ముత్తారం ఎస్సై మధుసూదన్ ఆధ్వర్యంలో మంథని సర్కిల్‌లోని పోలీస్ సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. సీఐ రాజు గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామంలోని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. సరైన పత్రాలు లేనటువంటి ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిపైన చాలాన్లు వేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామంలోని యువత గంజాయి, మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే అనర్థాల గురించి వివరించి చెప్పారు. గంజాయి, మత్తు, పదార్థాలు ఎవరైనా సేవించినా, విక్రయించినా వారి వివరాలను పోలీసు వారికి చేరవేయాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిపైనా కూడా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పారమిత హెరిటేజ్ పాఠశాలలో నమూనా ఎన్నికల కార్యక్రమం


ఓటు వేస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్‌లోని స్థానిక కొత్తపల్లి మండలం, పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలను నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి, సాంస్కృతిక రంగానికి లీడర్లను ఇ-బ్యాలెట్ విధానంలో ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. కార్యక్రమలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా ప్రిసైడింగ్ అధికారిగా విద్యార్థులు విధులను నిర్వహించారు. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను విద్యార్థులను పాఠశాల అధినేత డాక్టర్ ఇ.ప్రసాద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వీయూఎం ప్రసాద్, రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కో ఆర్డినేటర్లు నాగరాజు, రాము, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిపాలే అమృతం

- పోతపాలతో అనారోగ్య సమస్యలు
- ముర్రుపాలలో పోషకాలు మెండు
- తల్లిపాలు శిశువులకు ఆరోగ్యం
- శిశువుకు సంపూర్ణ పౌష్టికాహారం.



నవతెలంగాణ - కరీంనగర్ :

ప్రతి ఏడాది ఆగస్టు 1 నుంచి ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమవుతాయి. బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం. అమ్మపాలు అమృతం, నవజాత శిశు వు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దో హదపడతాయి. ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయి. తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయి. అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అపోహలు వీడి తప్పకుండా బిడ్డకు పాలు పట్టించాలి. పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహజ రోగ నిరోధక శక్తి పెంపొందుతుంది. తల్లీ, బిడ్డ మధ్య అనుబంధాన్ని పెంచేవి తల్లి పాలు. పోషకాహారం పిల్లలకు చాలా మంచిది. తల్లి పాలతో పిల్లలకు సమతుల్య పోషకాలు అందుతాయి. కావాల్సిన విటమిన్స్, ప్రోటీన్స్, ఫ్యాట్ వంటివి తల్లిపాల వల్లే పిల్లలకు లభిస్తాయి.

మూడనమ్మకాలు వీడాలి

ప్రసవమైన మూడు రోజులు తల్లిపాలు ఇవ్వకూడదు అనేది మూఢనమ్మకం. ముర్రు పాలు తాగించడం వల్ల వ్యాధినిరోధక శక్తితో పాటు, శిశువు కడుపు శుభ్రంగా మారుతుంది. తల్లి పాలు ఆరు నెలలు సరిపోవడం లేదు అనేది అపోహ మాత్రమే. కుటుంబంలో తల్లి మానసికంగా సరిగా లేక పోవడం. బీజీగా ఉన్న మహిళలు, బహిరంగ ప్రదేశంలో తల్లి పాలు ఇచ్చే సౌకర్యం లేక పోవడం వల్ల తల్లులు పొడి పాలు, సీసా పాలకు మారుతున్నారు. సిజేరియన్ చేయించుకున్న తల్లులు, మొదటి ప్రసవం, మైనర్ వయస్సులోనే ప్రసవం కావడం వంటి కారణాలతో తల్లిపాలు సరిపోవడం లేదని తెలుస్తోంది. ఇలాంటి వారికి కూడా తల్లి పాలు పుష్కలంగా ఉంటాయి. తల్లిపాలే బిడ్డలకు అమృతం అని గమనించాలి. కరీంనగర్ జిల్లాలో 04 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. 01 అర్బన్ పరిధిలో, 03 గ్రామీణ పరిధిలో ఉండగా 16మండలాలు , 05 మునిసిపాలిటీల పరిధిలో 777ప్రధాన అంగన్‌వాడి కేంద్రాల ద్వారా సేవలు అందుతున్నాయి. జిల్లాలో గర్భిణులు4715, బాలింతలు 4087మంది ఉన్నారు.

బిడ్డకు తల్లిపాలే మేలు ..

తల్లిపాలతో బిడ్డకు ప్రోటీన్లు అంది మెదడు వికసించడంతోపాటు శిశువుకు సమతుల్యమైన ఆహారం అందుతుంది. బిడ్డకు అవసరమయ్యే విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. పాలల్లో లాక్టోజ్ ఉండటంతో కాల్షియం నిల్వలు పెరుగుతాయి. దీంతో బిడ్డ రక్తహీనత బారినపడకుండా ఉంటుంది. తొలిదశలో శిశువును అంటువ్యాధుల నుంచి కాపాడటమే కాకుండా మనోవికాసానికి తోడ్పడతాయి. నిమోనియా, డయేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడవచ్చు. క్యాన్సర్, గుండె జబ్బులు, చెవికి సంబంధించిన వ్యాధుల నుంచి రక్షణనిస్తాయి. ఆస్తమా, ఎలర్జీ, డయాబెటిస్ వంటి వ్యాధులు దరిచేరవు. పోషకాహార లోపం తగ్గి శిశు మరణాలు కూడా తగ్గే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

తల్లిపాలే బిడ్డకు అమృతం

బిడ్డకు సరిపడా పాలు ఉండాలంటే గర్భంతో ఉన్నప్పుడే తల్లి పౌష్టికాహారం తీసుకోవాలి. ప్రోటీన్లు ఉండే పాలు, చేపలు, గుడ్లు, పండ్లు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి. దీనివల్ల బిడ్డకు సరిపడా పాలు పుష్కలంగా లభిస్తాయి. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

- నయిమున్నీసాబేగం, అంగన్‌వాడీ టీచర్, ఖార్ఖానాగడ్డ కేంద్రం

చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరం..



చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరం, పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు తాగించాలి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఆగస్టు ఒకటి నుంచి ఏడు వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుతాం. ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై గ్రామ గ్రామాన మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. చిన్నారులకు ఆరు నెలల వరకు తల్లిపాలు కచ్చితంగా తాగించాలని, ఆరు నెలల తర్వాత ఆహారం అదనంగా ఇవ్వాలని సూచించాం. తల్లిపాలు రెండు సంవత్సరాల వరకు వీలైనంత ఎక్కువ కాలం చిన్నారులకు ఇప్పించాలి. తల్లిపాలతోనే వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. తల్లిపాల వారోత్సవాలను గ్రామ గ్రామాన విజయవంతం చేస్తాం.

- జిల్లా కలెక్టర్, పమేలా సత్పతి

తల్లికి లాభం, బిడ్డకు క్షేమం



ప్రసవమైన వెంటనే బిడ్డకు ఎంత తొందరగా పాలు ఇస్తే అంత మంచిది. తల్లి దగ్గరలో ఉంచడంతో బిడ్డ శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. అదేవిధంగా తల్లికి పాలు రావడానికి ప్రేరణ కలుగుతుంది. తల్లీబిడ్డల మధ్య ప్రేమానురాగాలు కూడా పెరుగుతాయి. పాలు ఇవ్వడం వల్ల తల్లికి ప్రసవానంతరం బరువు తగ్గేందుకు అవకాశం ఉంది. మానసిక ఒత్తిడి తగ్గించి బాలింత దశలో రక్తస్రావాన్ని తగ్గిస్తుంది. రొమ్ము, అండాశయ క్యాన్సర్ వంటివి రాకుండా బాలింతను కాపాడుతుంది. తల్లిపాలు పుష్కలంగా రావాలంటే గర్భిణిగా ఉన్నప్పటి నుంచి పోషక విలువల ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. గుడ్లు, చేపలు, పాలు, తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవాలి.

-డా. కె.సుభాషిని, పిల్లల వైద్యులు, కరీంనగర్

చొప్పదండి తహసీల్దార్‌గా నవీన్‌కుమార్ బాధ్యతలు


పూల బొకేతో శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, సిబ్బంది

నవతెలంగాణ - చొప్పదండి : చొప్పదండి తహసీల్దార్‌గా పి.నవీన్‌కుమార్ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నవీన్‌కుమార్‌కు డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ నాగరాజు, త్రిపాల్‌సింగ్, సీనియర్ అసిస్టెంట్ మోహన్‌రెడ్డి, ఎలక్షన్ డీటీ మనోజ్‌కుమార్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు చొప్పదండి తహసీల్దార్‌గా పనిచేసిన జక్కని నరేందర్ కరీంనగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

తహసీల్దార్‌కు నాయకుల సన్మానం



నవతెలంగాణ - శంకరపట్నం : శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపగోని బసవయ్యగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ బత్తుల భాస్కర్‌ను తహసీల్దార్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలవతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు నాంపల్లి తిరుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి దుర్గాపు తిరుపతిగౌడ్, నాయకులు పంజల వెంకటేశంగౌడ్, కుంట తిరుపతిరెడ్డి, హడితం కుమారస్వామి, బొంతుల గణపతి, బొంతల శ్రీనివాస్, చీకట్ల కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

చొప్పదండి ఎస్సై అనూష సన్మానం


బొకే అందజేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ

నవతెలంగాణ - చొప్పదండి : పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం చొప్పదండి ఎస్సైగా బాధ్యతలు తీసుకొని మున్సిపల్ కార్యాలయానికి, మొదటిసారిగా వచ్చిన ఎస్సై గొల్లపల్లి అనూషను, మున్సిపల్ కమిషనర్ కే నాగరాజు ఆధ్వర్యంలో చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ కౌన్సిలర్‌లతో కలిసి ఘనంగా సన్మానించి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, కౌన్సిలర్ కొత్తూరి మహేష్, మేనేజర్ ప్రశాంత్ కుమార్, దండే కృష్ణ, మహేషుని మల్లేశం, నరేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - చొప్పదండి : సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి నుంచి కాంగ్రెస్ ఎస్సీ వర్గీకరణతోపాటు వారు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి అన్ని రకాల చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను సద్వినియోగం చేసుకోవాలి

ఎంఈవో అంబటి వేణు కుమార్


విద్యార్థులకు టై, బెల్టులను అందజేస్తున్న మండల విద్యాధికారి

నవతెలంగాణ - చొప్పదండి :ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందించే వసతులను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలలోని, విద్యార్థిని, విద్యార్థులకు కరీంనగర్‌లోని విశ్రాంత ఉపాధ్యాయులు పులి శోభారాణి, విద్యార్థుల సౌకర్యార్థం 100 టై, బెల్టులను అందించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్ హాజరై విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. శోభారాణికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామస్వామి, బాలుర ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, బాలికల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల చైర్మెన్ పద్మహరి లీల, సరిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వర్గీకరణతో దెబ్బతింటున్న ఐక్యత


తాళ్ల కిషన్

నవతెలంగాణ - గంగాధర : వర్గీకరణతో ఎస్సీ వర్గాల్లో ఐక్యత దెబ్బతింటుందని గంగాధర మండల మాల మహానాడు ఉపాధ్యక్షుడు తాళ్ల కిషన్ అన్నారు. గంగాధరలో కిషన్ విలేకర్లతో మాట్లాడుతూ మాదిగల ఏబీసీడీ వర్గీకరణకు ఉన్నత న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం బాధాకరం అన్నారు. ఐక్యమత్యంతో ఉన్న జాతిని విడదీయడం సరికాదన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వారసులుగా మరో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం చేయాల్సి వస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం వల్ల అన్నదమ్ముల్లా కలిసిఉన్న మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టడంమే తప్ప మరోటి కాదన్నారు. దళితులు కలిసి ఉంటే రాజ్యాధికారం చేజిక్కే అవకాశం ఉందనే స్వార్థంతోనే దళితులను విడగొట్టే ప్రయత్నం జరిగిందన్నారు. తెలుగు రాష్ట్రాలలోని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ఎస్సీ వర్గీకరణ అమలును ఆపాలని, రాజకీయ పావులుగా దళితులను చేయెద్దని కోరారు. వర్గీకరణను వెంటనే ఆపకపోతే రాష్ట్రంలోని మాలలు ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు.

వర్గీకరణ తీర్పు హర్షణీయం

- సమాజ సేవకుడు గాలిపెల్లి కుమార్


గాలిపెల్లి కుమార్

నవతెలంగాణ-కరీంనగర్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్ట్ తీర్పును ప్రతి ఒక్కరూ స్వాగతించాలని, ఈ తీర్పుతో షెడ్యూల్డు కులంలోని 59 ఉప కులాలకు న్యాయం తరుగుతుందని సమాజ సేవకుడు గాలిపెల్లి కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 30 సంవత్సరాల నుంచి మాదిగ దండోరా రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక రకాల పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించిన కల తీర్పుతో సాకారమైందని తెలిపారు. తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణలో వర్గీకరణను అమలు చేస్తామని, ఎస్సీ ఎస్టీ ఉప వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి, సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టుకు కృతజ్ఞతలు తెలిపి అవసరమైతే ఇప్పటికే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌లలో వర్గీకరణను అమలు చేసేలా ఆర్డినెన్సు తెచ్చి మాదిగ ఉప కులాలకు న్యాయం చేస్తామని అసెంబ్లీలో వెల్లడించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉద్యమం తాను పాల్గొన్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు.

ఐవీవై పాఠశాలలో ఇన్వెస్టిచర్ వేడుకలు


వేడుకలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

నవతెలంగాణ-కరీంనగర్ : కరీంనగర్‌లోని స్థానిక సీతారాంపూర్‌లో గల ఐవీవై పాఠశాలలో ఇన్వెస్టిచర్ వేడుకలు (విద్యార్థి కౌన్సిల్ వేడుకలు) శుక్రవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఐవీవై పాఠశాల చైర్మెన్ పసుల మహేష్, కో చైర్మెన్ సిద్ధార్థ పాఠశాలల చైర్మెన్ శ్రీపాల్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ పసుల జయశ్రీ, పాఠశాల ప్రిన్సిపల్ డాలి రత్నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పసుల మహేష్, పాఠశాల డైరెక్టర్ పసుల జయశ్రీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల చైర్మెన్ పసుల మహేష్, కో చైర్మెన్ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. స్టూడెంట్ కౌన్సిల్ చాలా గౌరవప్రదమైనదని, ఈ విధంగా విద్యార్థులు ఎంపిక కావడానికి విద్యార్థుల వ్యక్తిత్వం, కమ్యూనికేషన్ విద్యావేత్తలు క్రీడా పరీక్షల ద్వారా ఎంపిక చేయబడ్డారన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఈ స్టూడెంట్ కౌన్సిల్ పునాది లాంటిదని, విద్యార్థి దశ నుంచే ఇలాంటి నాయకత్వ లక్షణాలు ఉండటం ద్వారా భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని, సమాజంలో తగిన గౌరవం లభిస్తుందన్నారు. అనంతరం పాఠశాలలో నూతనంగా ఎంపికైన విద్యార్థులు పాఠశాల ప్రెసిడెంట్ ఆద్య వరెణ్య గ్రేడ్-8, వైస్ ప్రెసిడెంట్ కె.తన్విత గ్రేడ్-7, ఇతరులకు పాఠశాల చైర్మెన్ మహేష్, కో చైర్మెన్ శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ పసుల జయశ్రీలు వారికి అభినందనలు తెలిపారు.

శుక్రవారం సభ సద్వినియోగం చేసుకోవాలి

11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న


మాట్లాడుతున్న కార్పొరేటర్

నవతెలంగాణ-కరీంనగర్ : 'శుక్రవారం సభను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని 11వ డివిజన్ కార్పోరేటర్ ఆకుల నర్మద నర్సన్న అన్నారు. శుక్రవారం కరీంనగర్ 11వ డివిజన్ గౌతమినగర్, ఫకీర్ వాడ అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న హాజరై తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ప్రతి తల్లి తమ పిల్లలకు ఆ పాలు పట్టాలని సూచించారు. బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఇతర ఆహార పదార్థాలు పెట్టరాదన్నారు. ఏడో నెల నుంచి అనుబంధ ఆహారం తప్పనిసరి పెట్టాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ బల్మూరి విజయ, ఏఎన్ఎం సంపూర్ణ, అంగన్వాడీ టీచర్లు స్వరూప, శోభారాణి పాల్గొన్నారు.

వైద్యాధికారులు, కాంట్రాక్ట్ యాజమాన్యం నిర్లక్ష్యం వీడాలి

- బండారి శేఖర్

నవతెలంగాణ-కరీంనగర్ : వైద్యాధికారులు, కాంట్రాక్ట్ యాజమాన్యం నిర్లక్ష్యం వీడాలని ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు బండారి శేఖర్ అన్నారు. ప్రభుత్వాస్పిటల్ కార్మికుల సమ్మెను టీయూసీసీ జాతీయ కమిటీ సభ్యులు, ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు బండారి శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్యాధికారులు కాంట్రాక్ట్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ 250 మంది సమ్మె చేస్తున్నారన్నారు. రెండు నెలలుగా కార్మిక సమస్యలు పరిష్కరించాలని దఫాల వారీగా ఆందోళనను, ఫిర్యాదులు చేసిన పెడచెవిన పెట్టారన్నారు. కార్మికులకు 3 నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని, ఈపీఎఫ్ డబ్బులు కార్మికుల ఖాతాలో జమ చేయాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులందరికీ ఐడీ కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు పి.అరుణ్, టి.కళావతి, ఉపాధ్యక్షులు పి.శారద పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల ర్యాలీ


మాట్లాడుతున్న అంగన్వాడీ టీచర్

నవతెలంగాణ-కరీంనగర్ : నగరంలోని స్థానిక దుర్గమ్మ గడ్డ-6 అంగన్వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, ఆశ పద్మజ, ఆర్పీ సుజాత, అంగన్వాడీ టీచర్ సరళాదేవి, ఆయా, గర్భిణీలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను సీపీఐ స్వాగతిస్తోంది

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్ : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ ఆయా రాష్ట్రాల పరిధిలోకి వస్తుందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లోని స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీ గణన కేంద్ర ప్రభుత్వం ఎందుకు చేయడం లేదని? ప్రశ్నించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీ జనగణన చేయించాలన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఏపీ పునర్విభజన చట్టంకి సంబంధించి 29 రాష్ట్రాల్లో రాజధాని లేని రాష్ట్రం ఏపీ అని అందుకే నిధులు ఎక్కువ కేటాయించమని చెప్పారని, మరి తెలంగాణ ప్రాంతం నిజాం సర్కార్ పాలన వ్యవస్థలో 60 సంవత్సరాలు కొట్టు కొట్టుమిట్టాడిందని విభజన హామీల చట్టం ప్రకారం వెనుకబడ్డ జిల్లాలకు ఆర్థిక సహాయం ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. పార్లమెంట్ ఆమోదించిన వెనుకబడ్డ ప్రాంతాలను ఆదుకోవడంలో బీజేపీ పూర్తిగా విఫలమైందన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఇరిగేషన్ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడంలో కేంద్రం విఫలం చెందిందని అన్నారు. తెలంగాణ తలమానికమైన సింగరేణి ప్రయివేటీ చేస్తున్నారని కానీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మాత్రం తాము ప్రయివేటుపరం చేయడం లేదని చెబుతూ ప్రజలను మోసగిస్తున్నాడన్నారు. పార్లమెంటు సభలో ఒకసారి ఆమోదించిన తర్వాత అవి అమలు చేయకుంటే అది రాజ్యాంగ విరుద్ధమని, విభజన హామీల అమలులో కేంద్రం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా సాగునీటి ప్రాజెక్టుల కోసం సీపీఐ అనేక పోరాటాలు చేసిందని గౌరవెల్లికి 437 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయమని కానీ ఎనిమిదో ప్యాకేజీకి నిధులు కేటాయించలేదన్నారు. గండిపెల్లి ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదని, ప్యాకేజీ 3 ఇందుర్తి నుంచి భీమదేవరపల్లి వెళ్లే కెనాల్‌కి ఇంకా 250 కోట్లు అవసరం ఉన్నదని వాటికి కూడా నిధులు కేటాయించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు పాల్గొన్నారు.

గర్శకుర్తిలో నేతకార్మికుల వినూత్న నిరసన

- 9వ రోజుకు చేరిన రిలే దీక్ష
- ఉధృతమైన నేతన్నల ఆందోళన


కళ్లకు నల్లగుడ్డతో గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న చేనేత కార్మికులు

నవతెలంగాణ - గంగాధర : గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో శుక్రవారం నేతకార్మికులు కళ్లకు నల్లగుడ్డతో గంతలు కట్టుకుని వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. పవర్ లూమ్స్ పరిశ్రమకు వస్త్రోత్పత్తి ఆర్డర్లు అందించి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ నేతకార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 9వ రోజుకు చేరింది. రోజుకో విధంగా నిరసన కార్యక్రమం చేపడుతూ గ్రామంలోని నేతకార్మికులు ఆందోళనను ఉధృతం చేశారు. నిరాహార దీక్షలో భాగంగా ఓ రోజు కురిక్యాల ప్రధాన రహదారిపై బైటాయించి పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టారు. నిరసనలతో హోరెత్తిస్తున్న నేతకార్మికుల మరో రోజు వంటావార్పు చేపట్టి రోడ్డుపై బైటాయించి సహపంక్తి భోజనాలు చేశారు. గ్రామంలోని ప్రతి కార్మికుడు ఈ నిరసనల్లో పాల్గొంటుండగా, వినూత్న కార్యక్రమాలతో దీక్షను కొనసాగిస్తున్నారు. వస్త్ర ఉత్పత్తులు నిలిచి పవర్ లూమ్స్ పరిశ్రమపై ఆధారపడి బతుకుతున్న తాము, తమ కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీధిన పడ్డామని నేతకార్మికులు ఆవేదన చెందారు. గత ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని, ప్రత్యామ్నాయంగా గుడ్డ ఉత్పత్తికి ఆర్డర్లు కల్పించక బతుకుదెరువు భారంగా మారిందని వాపోయారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి ముందు గ్రామంలో పనులు లేక పస్తులుండగా, ఆకలిచావులు, ఆత్మహత్యలకు పాల్పడిన రోజులను గుర్తు చేసుకుంటూ నేతకార్మికులు భయాందోళన వ్యక్తం చేశారు. పవర్ లూమ్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కొనసాగుతుండగా ఈ నిరసన కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు గడ్డం నారాయణ, వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అలువాల విఠోభ, ఉపాధ్యక్షుడు చిందం సత్యనారాయణ, కార్మిక సంఘం నాయకులు తిరుపతి, వేముల వేణు, సిరిమల్ల అశోక్, దూస మధు, అంబటి రమేష్, అలువాల రమేష్, బుదారపు మల్లేశం కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-కరీంనగర్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచించారు. శుక్రవారం ప్రిన్సిపల్ సెక్రెటరి క్రిస్టియాన, కమిషనర్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలి వెల్ఫేర్ ఆర్వీ కర్ణన్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలి వెల్ఫేర్ డాక్టర్ రవీందర్ నాయక్‌ల ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ తీసుకున్నారు. అదనపు జిల్లా కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండడంతోపాటు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలలో ప్రజలు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమ తెరలు వాడుట ద్వార దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వ్యాధిని ముందస్తుగానే రాకుండా నివారించుకోవచ్చని ఆదేశించారు. దోమల వ్యాప్తిని అరికట్టుటకు ఆయిల్ బాల్స్ నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో, మురుగు కాలువలలో 'టిమోపాస్'ను దోమల లార్వాలను అరికట్టుటకు స్ప్రే చేయమని ఆదేశించారు. జిల్లాలోని డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా దోమల లార్వాల నిర్మూలనకు గంబుజియ చేపలను నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఈ గంబుజియ చేపలను వేయాలని ఆదేశించారు. ఇతర శాఖల సమన్వయంతో, గ్రామాలలోని ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాలు, ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పిస్తూ, పోస్టర్లు అంటించి, కరపత్రాలు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరారెడ్డి, డాక్టర్ క్రిష్ణ ప్రసాద్, డాక్టర్ నవీన, డాక్టర్ ఉమాశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

సమాచార పరిజ్ఞానం ఉండాలి

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి


విద్యార్థులను అభినందిస్తున్న నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-కరీంనగర్ : విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే సమాచార పరిజ్ఞానం పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని, అందులో నైపుణ్యం పొందేటట్లుగా ప్రోత్సాహం అందించాలని, తద్వారా వారు సమాజంలో గొప్ప నిష్ణాతులు అవుతారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో విద్యార్థులకు అంతర్జాతీయ ఇన్ఫార్మెటిక్స్ ఒలంపియాడ్‌లో బంగారు, రజత, కాంస్య పతకాలు రావడం పట్ల ప్రత్యేక అభినందన సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఇటీవల కాలంలో సిలవర్ జోన్ వారు నిర్వహించిన అంతర్జాతీయ ఇన్ఫార్మెటిక్స్లో పాఠశాలకు చెందిన జి.జోయల్డేవిన్ 5వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెలెన్, బంగారు పతకం, పి.క్రిష్ణచైతన్యశ్రీ 6వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్, రజత పతకం, ఎం.మనీష్ 7వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్, కాంస్య పతకం, ఎస్.అనిరుధ్ 7వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్ రజత పతకం, ఎ.వర్షిత్ సాయి 8వ తరగతి మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్, కాంస్య పతకం, పి.శ్లోక 8వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్, రజత పతకం, టి.సర్వేశ్ 8వ తరగతి మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్, బంగారు పతకం, ధ్రువ్ శర్మ 9వ తరగతి మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్, కాంస్య పతకం, వి.అభిరామ్ 9వ తరగతి మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్, రజత పతకం, క్రిష్ణప్రతీక్ రెడ్డి 9వ తరగతి మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్ బంగారు పతకం, ఎం.ఓంతేజ 10వ తరగతి మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్, బంగారు పతకం సాధించారని, తదితరులు అద్వితీయ ప్రదర్శన కనబరిచారని తెలిపారు. అనంతరం విజేతలందరికి పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో నిర్వహించబోయే మరిన్ని పోటీ పరిక్షలలో అద్భుత విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒకటో తరగతి నుంచే స్కిల్స్ ఉండాలి

- అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యార్థులకు ఒకటో తరగతి నుంచే నైపుణ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. శుక్రవారం శాసనమండలిలో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బిల్లుపై చర్చ సందర్భంగా మాట్లాడారు. జపాన్, చైనా లాంటి దేశాలు పూర్వ ప్రాథమిక విద్య నుంచే నైపుణ్యం పెంచే చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు సరైన సమయంలో సరైన నిర్ణయమంటూ ప్రభుత్వాన్ని అభినందించారు. ప్రపంచం వేగంగా మారుతున్నదనీ, నేటి నైపుణ్యం రేపటికి కాలం చెల్లిపోతున్నదని తెలిపారు. ఇంజినీరింగ్ చదివిన వారు కూడా ఉపాధి కోసం సర్టిఫికెట్ కోర్సులు చేస్తున్నారని తెలిపారు. చదువు మొదలు పెట్టే నాటికి అప్‌డేట గా ఉన్న నైపుణ్యం చదువు ముగిసే నాటికి అవుట్‌డేటెడ్‌గా మారిపోతున్నదని చెప్పారు. పిల్లలకు సమిష్టి జీవనం, అందరూ బాగుండాలి - అందులో నేనుండాలి అనేవి నేర్పాలని సూచించారు.

బీజేపీ సర్కారు తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ప్రపంచంలో పని వారలను తయారు చేసేందుకేనని ఆయన విమర్శించారు. అందులో చాలా లోపాలున్నాయని చెప్పారు. ఈ విధానాన్ని తిరస్కరించాలని కోరారు. 1968లో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మొదటి జాతీయ విద్యా విధానంలో జాతి అభివృద్ధికి ఉపయోగపడే విద్యను ప్రోత్సహించాలని ఉందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ సభ్యులు మధుసూదనాచారి మాట్లాడుతూ రాబోయే పరిణామాలను గమనించి ఆ దిశగా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ సభ్యులు టి.జీవన్ రెడ్డి మాట్లాడుతూ స్కిల్ యూనివర్సిటీలో తెలంగాణ వారికే వంద శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు. స్కిల్ యూనివర్సిటీ ఉన్నత చదువులు చదివిన వారికే ఉపయోగపడేలా ఉందనీ, పదవ తరగతి, అంతా కన్నా తక్కువ చదివిన వారికీ నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఏ.వీ.ఎన్.రెడ్డి మాట్లాడుతూ స్కిల్ యూనివర్సిటీ బిల్లుకు తమ పార్టీ బీజేపీ సంపూర్ణ మద్దతిస్తుందని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ స్కిల్ యూనివర్సిటీలో రిజర్వేషన్లు, ఫీజు రీఎంబర్స్ మెంట్ అమలు చేయాలని కోరారు.

కొత్తచట్టాలతో పోలీసు రాజ్యం

(మొదటిపేజీ తరువాయి)

వెలి బుచ్చారు. ఆ చట్టాల ప్రకారం ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడం కూడా నేరమని చెప్పారు. గతంలో కాంగ్రెస్ సభ్యులతో పాటు సీఎం కూడా పలుమార్లు ధర్నాలు చేశారని గుర్తుచేశారు. భవిష్యత్తులో ధర్నాలు చేయడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షంలో ఎవరున్నా ప్రజల తరపున నిరసనలు చేయడం పరిపాటేనన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పౌర హక్కుల సంఘం వాళ్ల సభ పెట్టుకుంటామంటే అనుమతి తీసుకోలేదని నిరాకరించడం ఏంటని ప్రశ్నించారు. ఏ చట్టం ఉపయోగించి నిరాకరించారో తెలియడం లేదన్నారు. అలాంటి ఘటనలు మరోసారి జరగకుండా చూడాలని కోరారు. సోషల్‌మీడియాలో పోస్టులు పెడితే డిలీట్ చేయాలని ఒత్తిడి చేయడం శ్రేయస్కరం కాదన్నారు. చట్టాలను దుర్వినియోగం చేయొద్దని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాల విషయంలో తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల సీఎంలు సవరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. కాబట్టి సవరణలు తీసుకోస్తారో లేదో చెప్పాలని ప్రశ్నించారు. లైంగికదాడులను నిరోధించడానికి, సైబర్ క్రైమ్ నేరాలను అరికట్టడానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని కోరారు. సభలోని కెమెరాలన్నీ స్పీకర్ ఆధీనంలోనే ఉంటాయనీ, కావాలంటే స్పీకర్ ఒకసారి మొత్తం పరిశీలించాలని కోరారు. తమ వల్ల జరిగిందా? ఇక్కడున్న కెమెరాలు నడుపుతున్న ఏజెన్సీ వల్ల జరిగిందా? పరిశీలించాలని సూచించారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకోవచ్చునన్నారు. ప్రధాని నుంచి సీఎంలు, మాజీ సీఎంలు, ఎమ్మెల్యేలు, స్పీకర్ల మీద వ్యక్తిత్వ హననం చేసే కార్యక్రమం జరుగుతూనే వస్తున్నదన్నారు. సభలో సభ్యులతో సహా సీఎం కూడా మాట్లాడే సమయంలో నియంత్రణ కలిగి ఉండాలని కోరారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో హైకోర్టు కట్టొద్దు : కేటీఆర్

నూతన హైకోర్టు భవనాన్ని కడుతామన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ సభ్యులు కేటీఆర్ చెప్పారు. అయితే, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో కట్టొద్దనీ, మరోచోట కట్టాలని సూచించారు. వ్యవసాయ భూముల్లో హైకోర్టు కట్టొద్దని విద్యార్థులు, ప్రొఫెసర్లు ఆందోళనలు చేస్తున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పరిశోధనలకు భూములు అవసరమనీ, కొత్త వంగడాల సృష్టికి పరిశోధనలు కీలకమని చెప్పారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీకి వందెకరాలను తీసుకోవద్దని కోరారు.

ఉభయసభలు నిరవధిక వాయిదా

- 65 గంటలు పని చేసిన అసెంబ్లీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర శాసనసభ, శాసనమండలి నిరవధికంగా వాయిదా పడ్డాయి. తొమ్మిది రోజులపాటు ప్రభుత్వ ప్రతిపక్షాల మధ్య హోరాహోరీ కొనసాగింది. 32 ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఎనిమిది ప్రశ్నలకు సమాధానం రాలేదని స్పీకర్ తెలిపారు. ఎమ్మెల్యేలకు పంపిస్తామని సర్కారు తెలియజేసింది. జులై 23 నుంచి ఆగస్టు రెండు వరకు శాసనసభ జరగ్గా, జులై 24 నుంచి ఆగస్టు రెండు వరకు శాసనమండలి నడిచింది. అసెంబ్లీ 65 గంటల 33 నిమిషాల పాటు కొనసాగింది. ఎమ్మెల్యేలు 132 ప్రసంగాలు చేసినట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, మరొక స్టేట్‌మెంటు సైతం ఇచ్చింది. ఐదు బిల్లులను సభ ఆమోదించింది. రెండు లఘు చర్చలు, మూడు మోషన్లపై చర్చ జరిగినట్టు చెప్పారు. ఇకపోతే శుక్రవారం శాసనమండలి సాయంత్రం 5:30 గంటలకు, అసెంబ్లీ రాత్రి 8.30 గంటలకు నిరవధిక వాయిదా పడ్డాయి.

ప్రజాస్వామ్యం సజావుగా సాగాలి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రజాస్వామ్యం సజావుగా సాగడమే కీలకమని, అందుకు గవర్నర్లు సమన్వయంతో పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. గత దశాబ్దంలో జరిగిన సామాజిక సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించే రాజ్యాంగ బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. శుక్రవారం నాడిక్కడ రాష్ట్రపతి భవన్‌లో గవర్నర్ల సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలను బలోపేతం చేయడమే కాక సామాన్య ప్రజల సంక్షేమ పథకాలను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తున్న అనేక అంశాలపై ఈ సదస్సులో చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ ఈ సదస్సుకు సంబంధించిన ఎజెండాలో జాతీయ లక్ష్యాలను సాధించడంలో కీలక అంశాలను పొందుపరిచినట్టు తెలిపారు. ఈ చర్చల్లో పాల్గొనే వారందరికీ మంచి అనుభూతిని కలిగిస్తాయని, వారి పనితీరులో సహాయపడతాయని అన్నారు.

గవర్నర్లు ఉన్నత విద్యా సంస్కరణలకు సహకరించాలి

నాణ్యమైన ఉన్నత విద్య, వ్యక్తిగత అభివృద్ధి, సామాజిక మార్పుతో పాటు ఆవిష్కరణ, ఆర్థిక పురోగతిని ప్రోత్సహిస్తున్నందున అది కనిపించని ఆస్తి అని రాష్ట్రపతి అన్నారు. జాతీయ విద్యా విధానంలో విద్యాసంస్థల అక్రిడిటేషన్, అసెస్‌మెంట్ వ్యవస్థను మెరుగుపరచడంపై దృష్టిపెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ల హోదాలో గవర్నర్లు ఈ సంస్కరణ ప్రక్రియకు సహకరించాలని ఆమె కోరారు. నేర న్యాయానికి సంబంధించి మూడు కొత్త చట్టాలను అమలు చేయడంతో దేశంలో న్యాయ వ్యవస్థలో కొత్త శకం ప్రారంభమైందని అన్నారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ



సాక్ష్య అధినియం అనే చట్టాల పేర్లను బట్టి మన ఆలోచనలో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం సజావుగా సాగేందుకు, అన్ని రాష్ట్రాలలో వివిధ కేంద్ర సంస్థలు మెరుగైన సమన్వయంతో పనిచేయడం చాలా కీలకమని అన్నారు. ఆయా రాష్ట్రాల రాజ్యాంగ అధిపతులుగా ఈ సమన్వయాన్ని ఏ విధంగా ప్రోత్సహిస్తారో ఆలోచించాలని గవర్నర్లకు సూచించారు.

సహజ వ్యవసాయంతోనే రైతుల ఆదాయం పెంచొచ్చు

సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతో భూసారాన్ని పెంచి రైతుల ఆదాయాన్ని పెంచవచ్చని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రాజ్‌భవన్‌లు ఆదర్శంగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు. పేదలు, సరిహద్దు ప్రాంతాలు, అణగారిన వర్గాలు, ప్రాంతాలు, వెనుకబడిన ప్రజల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. గిరిజన జనాభాలో ఎక్కువ భాగం షెడ్యూల్డ్, గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్నారని, ఈ ప్రాంతాల ప్రజల సమగ్ర అభివృద్ధిని సాధించడానికి మార్గాలను సూచించాలని ఆమె గవర్నర్లను కోరారు. ఐక్యతా స్ఫూర్తిని మరింత బలోపేతం చేసేందుకు గవర్నర్లు సహకరించాలని అన్నారు. యువతలోని శక్తిని సానుకూలంగా, నిర్మాణాత్మకంగా మార్చగలిగితే 'యువాభివృద్ధి', 'యువత నేతృత్వంలోని అభివృద్ధి' మరింత ఊపందు కుంటాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. గవర్నర్లందరూ తమ ప్రమాణానికి న్యాయం చేస్తూ ప్రజల సేవకు, సంక్షేమానికి తమ వంతు సహకారం అందిస్తారన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు.

కేంద్ర, రాష్ట్రాల మధ్య వారధి గవర్నర్లు : ప్రధాని మోడీ

గవర్నర్లు కేంద్రం, రాష్ట్రాల మధ్య వారధిగా వ్యవహరిస్తారని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అన్నారు. రాజ్యాంగ పరిధిలోని రాష్ట్ర ప్రజల సంక్షేమంలో వారి పదవి ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో కీలకపాత్ర పోషించగలదని అన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ ప్రజల్లో విశ్వాసాన్ని నింపేందుకు, గ్రామాలు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ఆ ప్రాంతాలను సందర్శించాలని గవర్నర్లను కోరారు.

రుణమాఫీ కోసం తిప్పలు

- అర్హులమైనా రుణమాఫీ కాలే
- వ్యవసాయ కార్యాలయం ఎదుట అన్నదాతల బారులు
- బ్యాంకుల ఎదుట ఆందోళనలు



నవతెలంగాణ-రెంజల్/మాక్లూర్/పుల్కల్

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్దిదారులందరికీ రుణమాఫీ చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ.. అన్ని అర్హతలు ఉండి కూడా అధికారుల నిర్లక్ష్యంతో మాఫీ కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. రుణమాఫీ కాని సంగారెడ్డి జిల్లా రైతులు వ్యవసాయ కార్యాలయం ఎదుట బారులు తీరారు. నిజామాబాద్ జిల్లాలో బ్యాంకులు, సొసైటీల ఎదుట బైటాయించి ఆందోళనలు చేపట్టారు.

నిజామాబాద్ జిల్లా రెంజల్ మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్‌లో అధికారుల తప్పిదం వల్లనే తమకు రుణమాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బ్యాంకు ఎదుట రైతులు శుక్రవారం బైటాయించారు. అర్హులైన సన్న, చిన్న కారు రైతులకు రుణమాఫీ రాకపోవడానికి అధికారులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం మొత్తంలో కెనరా బ్యాంకులో మాత్రమే ఇలాంటి తప్పిదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆర్ఎం వచ్చేవరకు ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తి లేదని, అవసరమైతే అధికారులను నిర్బంధిస్తామని భీష్మించి కూర్చున్నారు. రైతన్నలు లేకపోతే బ్యాంకులు ఎలా పనిచేస్తాయని వారు ప్రశ్నించారు. బ్యాంకు మేనేజర్ నాగనాథ్ రైతుల వద్దకు వచ్చి రైతులకు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా.. వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులను రప్పించాలని రైతులు పట్టుపట్టారు. ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకునే వరకు తాము ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. త్వరలోనే బ్యాంకుల్లో జరిగిన తప్పిదాల గురించి సరిచేసి ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా చర్యలు తీసుకుంటామని బ్యాంకు మేనేజర్ నాగనాథ్ హామీ ఇవ్వడంతో వారు శాంతించి ఆందోళన విరమించారు.

సొసైటీ అధికారుల నిర్లక్ష్యంతో రుణమాఫీ వర్తించలే

శుక్రవారం 'నవతెలంగాణ' పత్రికలో 'సొసైటీ అధికారుల నిర్లక్ష్యం' అనే శీర్షికతో వచ్చిన వార్తకు స్పందనగా రుణమాఫీ కాని రైతులు ప్రాథమిక సహకార సంఘం వద్దకు వచ్చి ఆందోళన చేశారు. సొసైటీ కార్యదర్శి సంతోష్‌ను రైతులు నిలదీశారు. 'ఏం చేయమంటారు' అంటూ కార్యదర్శి దబాయించడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ లోన్ కార్యదర్శి కట్టాలంటూ నినాదాలు చేశారు. కొద్దిసేపటికి సొసైటీ ప్రస్తుత ఇన్‌ఛార్జి చైర్మెన్ అశోక్ కలుగజేసుకొని రుణమాఫీ రాని రైతుల లిస్ట్ ఉన్నతాధికారులకు పంపిస్తున్నామని రైతులను శాంతింపజేశారు. తాము రుణమాఫీకి అర్హులమైనప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అర్హులైన రైతులకు న్యాయం చేయకుంటే సంబంధిత మంత్రిని, సీఎంను కలవడానికైనా సిద్ధంగా ఉన్నామని రైతులు అంటున్నారు.

వ్యవసాయ కార్యాలయం ఎదుట బారులు

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలో రెండో విడతలోనూ రుణమాఫీ జరగని రైతులు శుక్రవారం వ్యవసాయ అధికారి కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. సంబంధిత శాఖ అధికారి మాత్రం రైతులకు అందుబాటులో లేరని, ఇదేంటని అడిగితే జిల్లా కేంద్రంలో సమావేశంలో ఉన్నానంటూ చెబుతున్నారని పుల్కల్ గ్రామానికి చెందిన రైతు బెస్త రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ జరగని రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఆరేండ్ల నుంచి తనకు రైతుబంధు కూడా రావడం లేదని రైతు రాజు వాపోయాడు. ఈ విషయాన్ని పలుమార్లు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు.

నీట్ అవకతవకలపై ఎన్టీఏకు సుప్రీం చీవాట్లు

(మొదటిపేజీ తరువాయి)

సలహా మేరకు ఎన్‌టిఎ వీరికి మరోసారి పరీక్షను నిర్వహించడాన్ని తప్పు పట్టింది. అలాగే ఫిజిక్స్‌లో ఒక ప్రశ్నకు రెండు సమాధానాలకు మార్కులు ఇవ్వాలని ఎన్టీఏ నిర్ణయించిన సంఘటనను తీర్పు ప్రస్తావించింది. తరువాత ఐఐటి (ఢిల్లీ) బృందం ఈ ప్రశ్నకు ఒక్క సమాధాన్నే గుర్తించింది. ఎన్టీఏ గ్రేస్ మార్కుల ఫలితంగా 44 మంది విద్యార్థులు 720 మార్కులకు 720 మార్కులు పొందిన విషయాన్ని కూడా తీర్పు గమనించింది. ఎన్టీఏ నిర్మాణ ప్రక్రియలో లోపాలు ఉన్నాయని ఈ లోపాలను సరిదిద్దాలని తెలిపింది. పరీక్షా కేంద్రాలు పూర్తిగా సీసీటీవీ నిఘా, సమయ పర్యవేక్షణ, కార్యకలాపాల రికార్డింగ్ ఆవశ్యకతను కోర్టు ముఖ్యంగా ప్రస్తావించింది. వీటి ద్వారా అవకతవకలను గుర్తించడం, అరికట్టడం, సంఘటనలకు సంబంధించిన సాక్ష్యాలను అందించడంలను సాధించవచ్చునని తీర్పు తెలిపింది. నీట్ అక్రమాలపై దాఖలైన 40 వేరు వేరు పిటీషన్ల విచారణలో సుప్రీంకోర్టు ఈ తీర్పు వెల్లడించింది. 'వ్యవస్థాగత ఉల్లంఘన' లేదనే కారణంతో నీట్ యుజి-2024ను రద్దు చేయడానికి సుప్రీంకోర్టు ఇప్పటికే తిరస్కరించింది. నీట్‌తో సహా వివిధ పరీక్షల్లో లోపాలను గుర్తించడానికి జూన్‌లో కె. రాధాకృష్ణన్ నేతృత్వంలో నిపుణులతో కూడిన హై పవర్ కమిటీని కేంద్ర విద్యా శాఖ ఏర్పాటు చేసింది.

డీఎస్పీలుగా మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్

(మొదటిపేజీ తరువాయి)

కుటుంబ గౌరవం పెరుగుతుందని విద్యార్థులకు తెలిసేలా ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. గ్రాడ్యుయేట్ అయిన నిఖత్‌కు గ్రూపు-1 ఉద్యోగం ఇవ్వడానికి ఎలాంటి ఆటంకాలు లేవన్నారు. ఇంటర్మీడియట్ వరకే చదువుకున్న సిరాజ్ విషయంలో అది ఆటంకంగా మారిందని తెలిపారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో టీఎస్‌పీఎస్సీలో క్రీడాకారుల విషయంలో మినహాయింపులు ఇచ్చేలా ప్రత్యేక చట్టసవరణ తీసుకొచ్చామన్నారు. నిఖత్‌జరీన్‌కు 600 గజాల ప్లాట్ ఇచ్చామనీ, సిరాజ్‌కు కూడా కేటాయిస్తామని తెలిపారు.

శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉంటాం

- సభను అప్రతిష్టపాలు చేసే వారిపై కఠిన చర్యలు : శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- శాసనసభలో శుక్రవారం మూడు బిల్లులకు ఆమోదం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శాంతి భద్రతల విషయంలో తమ ప్రభుత్వం కటువుగా ఉంటుందని శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సభను అప్రతిష్ట చేసే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం శాసనసభలో తెలంగాణ సివిల్ న్యాయస్థానాల సవరణ బిల్లును ఆయన సభలో ప్రతిపాదించారు. సభ్యులు లేవనెత్తిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. శాంతిభద్రతల విషయంలో రాష్ట్ర ఖ్యాతిని దెబ్బతీస్తే ఉపేక్షించబోమన్నారు. రాష్ట్రంలో సత్వర న్యాయం అందించేందుకు 30 ఫాస్ట్ ట్రాక్ కోర్టులుంటాయని చెప్పారు. కొత్త న్యాయ చట్టాలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామన్నారు. వాటికి సవరణలు చేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. భావప్రకటనా స్వేచ్ఛ ఒక పరిమితి వరకు బాగుంటుందనీ, శృతి మించకూడదని సూచించారు. సైబర్‌క్రైమ్ కేసుల్లో లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్న బాధితులకు సత్వర న్యాయం అందించేందుకుగానూ కొత్త చట్టాలను తీసుకొచ్చి అమలు చేస్తామన్నారు. శాసనసభ లైవ్ ప్రోసీడింగ్స్ వీడియోను మార్ఫింగ్ చేసి వాడిన విషయాన్ని మంత్రి పొన్నం సభ దృష్టికి తీసుకొచ్చారన్నారు. దీనిపై విచారణ జరుపుతామనీ, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. హైదరాబాద్‌లో హైకోర్టు కొత్త బిల్డింగ్‌కు వందెకరాల స్థలం, వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. కొత్తగా జిల్లా, సబ్ మెజిస్ట్రేట్ భవనాలను నిర్మిస్తామన్నారు. ఖాళీల భర్తీపై కసరత్తు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 8,91,598 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. కొన్ని ప్రాంతాల్లో పోలీసులు ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందనీ, అలాంటివి జరగకుండా చూస్తామని హామీనిచ్చారు.

న్యాయపరమైన పోరాటాలు చేసేవారికి ఇబ్బందులు కలిగించబోమన్నారు. అదే సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాసనసభలో అన్ని పక్షాల మద్దతుతో తెలంగాణ సివిల్ న్యాయస్థానాల సవరణ, తెలంగాణ శాసనముల, తెలంగాణ పబ్లిక్ సర్వీసులకు నియామకాల క్రమబద్ధీకరణ బిల్లులు ఆమోదం పొందాయి.

17 శాతం పెరిగిన పన్నుల రాబడి

(మొదటిపేజీ తరువాయి)



కష్టంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. బడ్జెట్ వెలుపలి రుణాలు రూ.1,18,629 కోట్లుగా అంచనా వేసింది. ఆయా రుణాలకు ప్రభుత్వం తదుపరి రుణాలుగా రూ.17,829 కోట్లు అందించిందని వెల్లడించింది. ఏపీ నుంచి తెలంగాణ విద్యుత్ కంపెనీలకు బకాయిలు రాలేదని తెలిపింది. ఇండ్లు, గొర్రెల పంపిణీ, ఆయిల్‌పామ్ పథకాల నిధులు ఖర్చు కాలేదని పేర్కొంది. దళితబంధు, రుణమాఫీ పథకాలకు కేటాయింపులే తప్ప ఖర్చు కాలేదని అని కాగ్ తన నివేదికలో పేర్కొంది.

రుణాల సేకరణలో నిబంధనలకు తూట్లు

రాష్ట్ర ప్రభుత్వం సొంత రాబడి లేని సంస్థలు, ప్రాజెక్టుల పేర ఇష్టారాజ్యంగా రుణాలు తీసుకున్నదని కాగ్ వెల్లడించింది. కాళేశ్వరం, మిషన్ భగీరథకు తీసుకున్న రుణాలు రాష్ట్రానికి భారంగా మారాయని పేర్కొంది. 15వ ఆర్థిక సంఘం నిర్దేశించిన పరిమితి కన్నా 6 శాతం ఎక్కువ రుణాలను గత ప్రభుత్వం తీసుకున్నట్టు వెల్లడించింది. ఎస్సీ అభివృద్ధి నిధుల్లో 58శాతం, ఎస్టీ డెవలప్‌మెంట్ నిధుల్లో 38శాతం వినియోగం కాలేదని వెల్లడించింది. వాటిని ఇతర ఖర్చులకు దారి మళ్లించారని తెలిపింది. సొంత ఆదాయం కంటే, రుణాలపైనే ఎక్కువగా గత ప్రభుత్వం ఆధారపడిందని పేర్కొంది.. ఇప్పుడున్న రుణాలు తీర్చేందుకు రానున్న పదేండ్లలో రూ. 2.86 లక్షల కోట్లు సమీకరించాల్సి ఉందని కాగ్ స్పష్టం చేసింది.

గుదిబండగా మారిన కాళేశ్వరం

రాష్ట్ర ఆర్థిక రంగానికి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు పెనుభారంగా మారనుందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. 2022 మార్చి వరకు ఈ ప్రాజెక్టుకు మొత్తం రూ.96,064 కోట్ల రుణం తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిందనీ, ఇందులో 2022 మార్చి నాటికి రూ.87,449.15 కోట్లు తీసుకుందని పేర్కొంది. 2035-36 నాటికి వడ్డీతో కలిపి రూ.1,41,544.59 కోట్లు తిరిగి చెల్లించాలని వివరించింది.

కాళేశ్వరం పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభమై అనుకున్న ప్రకారం నీటిని ఎత్తిపోస్తే కరెంటు చార్జీల కింద ప్రభుత్వం ఏటా రూ.10,374.56 కోట్ల చొప్పున రాబోయే పదేండ్లలో దాదాపు రూ.1,24,495 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని కాగ్ తెలిపింది. సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2,06,977 కోట్లకు పెరిగిందని వివరించింది.

తొలి త్రైమాసికంలో పన్ను ఆదాయం

"రాష్ట్ర పన్ను ఆదాయం తొలి త్రైమాసికంలో దాదాపు రూ.3వేల కోట్లు పెరిగింది. మొదటి 3నెలల్లో పన్నుల ద్వారా రూ.34వేల కోట్లకుపైగా ఆదాయం రాగా మొత్తం రెవెన్యూ రాబడులు రూ.35వేల కోట్లకుపైగా ఉన్నాయి. కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో ఒక్క పైసా కూడా రాలేదు. జూన్ నెలాఖరు వరకు ప్రభుత్వం రుణాల ద్వారా రూ.13 వేల కోట్లు సమీకరించుకుంది. ఆర్థిక సంవత్సరం మొదటి 3 నెలల్లో ప్రభుత్వం రూ.45వేల కోట్లకుపైగా ఖర్చు చేసింది" అని కాగ్ పేర్కొంది.

గతేడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రాష్ట్రానికి పన్నులరూపంలో వచ్చే ఆదాయం పెరిగిందని వెల్లడించింది. తెలంగాణ వాటాగా కేంద్ర పన్నుల నుంచి రూ.3,635 కోట్లు, ఇతర పన్నుల ద్వారా మరో రూ.1,998 కోట్లు సమకూరాయని పేర్కొంది. ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఎఫ్ఆర్బీఎం పరిధికి లోబడి ప్రభుత్వం రూ. 13,180 కోట్ల రుణాలు తీసుకొందని వెల్లడించింది. దీంతో ఖజానాకు మొత్తం రూ. 48,790 కోట్లు చేరగా, జూన్ నెలాఖరు వరకు రూ. 45,320 కోట్లు ఖర్చు చేసిందని కాగ్ తన నివేదికలో చెప్పింది.

నిధుల ఖర్చులో జాప్యం

2022-23లో కొన్ని పథకాలకు పైసా ఖర్చు చేయలేదని కాగ్ వెల్లడించింది. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం కోసం రూ. 11,000 కోట్లు, గొర్రెలు, మేకల పథకానికి రూ. 1,000 కోట్లు, ఆయిల్ పామ్ సాగుకు రూ. 1,000 కోట్ల కేటాయించినా, వాటిని ఖర్చు చేయలేదని పేర్కొంది. దళిత బంధు వంటి ప్రధాన పథకాలపై భారీ కేటాయింపులు చేసినా అందులో 10 శాతం కూడా ఖర్చు చేయలేదని వెల్లడించింది. రైతులకు రుణమాఫీ కోసం కేటాయించిన రూ. 3,964 కోట్లలో మొత్తం నిధులు అలాగే ఉన్నాయని తెలిపింది. వార్షిక ఖాతాల సమర్పణలో కొన్ని సంస్థలు వెనకబడ్డాయనీ, 29 అటానమస్ బాడీలు తమ వార్షిక ఖాతాలను సమర్పించలేదని తెలిపింది. దీనిపై వివరణ కోరినట్లు కాగ్ తన రిపోర్ట్‌లో స్పష్టం పేర్కొంది.

టీచర్లే బ్రాండ్ అంబాసిడర్లు

(మొదటిపేజీ తరువాయి)

వారి భవిష్యత్‌ను ఉపాధ్యాయుల చేతుల్లో పెట్టారని వివరించారు. రాష్ట్రం వస్తే విద్యా విధానం బాగుపడుతుందని అనుకున్నామనీ, ఉపాధ్యాయుల గౌరవం పెరుగుతుందని భావించామని చెప్పారు. కోదం డరాం, చుక్కా రామయ్య హరగోపాల్ లాంటి వాళ్లకు గొప్ప గౌరవం దక్కుతుందని ఆశించామని చెప్పారు. కానీ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ఉపాధ్యాయులను ఏ విధంగా అవమానించారో చూశామని సీఎం వ్యాఖ్యానించారు.

బడ్జెట్‌లో 7.3 శాతం నిధులు

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 10శాతం కేటాయించాలని భావించామనీ, కానీ ప్రభుత్వ హామీలు, ఇతర శాఖల పనుల దష్ట్యా 7.3శాతం అంటే రూ.21వేల కోట్లకు పైగా ఇచ్చినట్టు సీఎం చెప్పారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 30వేల పాఠశాలల్లో 26లక్షల విద్యార్థులు చదువుకుంటున్నారనీ, 10వేల ప్రయివేటు పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్న విషయాన్ని గుర్తించాలని చెప్పారు. ప్రయివేటు పాఠశాలల్లో మీకంటే గొప్ప టీచర్లున్నారా? మౌలిక సదుపాయాలు లేకపోవడమే ఇందుకు కారణం కావచ్చు. నేను టీచర్లనే తప్పుబట్టలేను..మా ప్రభుత్వ లోపాలు కూడా ఉండొచ్చునీ, విద్యార్థులు, మహిళా టీచర్లకు కనీసం టాయిలెట్స్ కూడా అందుబాటులో లేని స్కూళ్లు ఉన్నాయని అన్నారు.

తెలంగాణలో ఉద్యోగుల పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో కంటే దారుణంగా ఉంది.. ఇది కఠోర నిజమన్నారు. టీచర్లు తేనెతుట్టె లాంటి వాళ్లు.. హాని చేయాలని చూస్తే తేనెటీగల్లా ఎదురుదాడికి దిగుతారని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంపై ఉద్యోగులకు నమ్మకం కలిగించేందుకు ప్రతీ నెలా ఒకటో తేదీనే జీతాలు అందించేలా చర్యలు



తీసుకున్నామన్నారు. పదిహేనేండ్లుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల ప్రమోషన్ల అంశాన్ని పరిష్కరించామనీ, మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు.

తెలంగాణ భవిష్యత్ మీ చేతుల్లో..

తెలంగాణ భవిష్యత్ మా చేతుల్లో కాదు, మీ చేతుల్లో ఉందని చెప్పేందుకే ఈ సమావేశం పెట్టామనీ, అలాంటి ప్రభుత్వ టీచర్లను కలుసుకునేందుకే ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ చెప్పారు. టీచర్లంతా 90శాతంపైగా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులకు విద్యనందించాలనీ, గత ఏడాదికంటే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షలకు పైగా విద్యార్థుల అడ్మిషన్లు తగ్గిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవమని భావించేలా పాఠశాలలను తీర్చిదిద్దాలని సూచించారు. పేద విద్యార్థులను డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లుగా తీర్చిదిద్దాలనీ, ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లుగా మార్చాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వైపు నుంచి మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవన్నారు. 20 ఏండ్లుగా భాషా పండితులకు పదోన్నతులు లేవన్నారు. ఈసారి 25 వేల మందికి ప్రమోషన్లు, 35 వేల మందిని ట్రాన్స్‌ఫర్లు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు స్వయం సహాయక మహిళా సంఘాలకు బాధ్యత అప్పగించామని ముఖ్యమంత్రి చెప్పారు. మీ జీతాలను స్కూళ్ల కోసం ఖర్చుపెట్టొదనీ, ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఎమ్మెల్సీలు అలుగుబెల్లి నర్సిరెడ్డి, నరోత్తంరెడ్డి, ఏవీఎన్ రెడ్డితోపాటు మోహన్‌రెడ్డి కూడా ఉపాధ్యాయుల సమస్యలపై తనతో ఎప్పటికప్పుడు మాట్లాడుతుంటారని అన్నారు. ఒకనాడు చంద్రబాబు, వైఎస్సార్, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి ఉపాధ్యాయ నాయకులకు విలువనిచ్చేవారనీ, గత పదేండ్ల కాలంలో అది లేదన్నారు.

అసెంబ్లీలో ఒకాయన..

అసెంబ్లీలో ఒకాయన నన్ను ఏడ చదివారంటూ వెటకారం చేశారనీ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఈస్థాయికి వచ్చానని సీఎం అన్నారు. నేను కొండారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో, తాండ్ర హైస్కూల్, వనపర్తి జెడ్పీ హైస్కూలో, గవర్నమెంటు జూనియర్ కాలేజీలో చదువుకున్నానని సమాధానం చెప్పినట్టు తెలిపారు. ప్రభుత్వ టీచర్లు చెప్పిన చదువుతోనే జెడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానని అన్నారు. మీ మీద నమ్మకం లేక గుంటూరు పోయి వాళ్లు చదువు కోవచ్చు..నాకు మీ మీద పూర్తినమ్మకముందన్నారు.

. దశాబ్దం తర్వాత టీచర్లకు ప్రమోషన్లు పొన్నం ప్రభాకర్ గౌడ్


దాదాపు దశాబ్ద కాలం తర్వాత టీచర్లకు ప్రమోషన్లు వచ్చాయని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. పేదలకు చదువుకునే అవకాశం కలిగించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లను పెంచాలని కోరారు.

పండుగరోజు :కోదండరామ్

టీచర్లకు భారీస్థాయిలో ప్రమోషన్లు ఇవ్వడంతో పండుగ వాతావరణం నెలకొందని కోదండరామ్ అన్నారు. జీవితకాలంలో ఒక్క ప్రమోషనైనా పొందాలని ఆశించడం తప్పుకాదన్నారు. 2014 నుంచి ఎదురుచూస్తున్నామని చెప్పారు. హెల్త్‌కార్డులు అవసరం ఉందన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో పిల్లల సంఖ్యను పెంచాల్సిన బాధ్యత టీచర్లదేననీ, తద్వారా మెరుగైన ఫలితాలు తీసుకురా వాలన్నారు. ఇది మన కర్తవ్యమన్నారు. అంతకుముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి స్వాగతోపన్యాసం చేస్తూ అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఇవి నరసింహారెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు , ఆయా ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

కార్యదీక్షతో పనిచేయాలి..

యూనివర్సిటీకి శంకుస్థాపన చేసుకున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీలో యువకులకు నైపుణ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డ్రగ్స్‌ను నిరోధించేందుకు విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలని సూచించారు. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ పాలసీని తీసుకొస్తామనీ, మీరు నేర్పే విద్యే రేపటి తెలంగాణ భవిష్యత్‌కు బాటలు వేస్తుందన్నారు. పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే మీ లక్ష్యం కావాలనీ, అందుకు ఇక్కడ ప్రతిజ్ఞ చేయాలని సీఎం సూచించారు.



వయసుతో పనేంటి..?

పెండ్లై ఎన్నేండ్లయినా భర్తకు భార్యే అన్నీ చేసిపెడుతుంది. అతనికి చేసి పెట్టడమే తన బాధ్యతగా భావిస్తుంది. చాలా మంది మహిళలు ఇలాగే అనుకుంటారు. భర్తలకు ఏమీ చెప్పరు. భర్త మాటే శాసనంగా నడుచుకుంటారు. అది వారిని ఎంత బాధపెట్టే పనైనా ఎదురు మాట్లాడకుండా సంసారం నెట్టుకొస్తుంటారు. కనీసం భర్త నుండి ప్రేమను పొందాలనే ఆలోచన కూడా ఉండదు. బాధపడుతూ లోలోపలే కుమిలిపోతూ కూర్చుంటే ఎప్పుడో ఓ అప్పుడు ఇది పెద్ద సమస్యగా మారిపోతోంది. కలిసి బతకలేని పరిస్థితి వచ్చేస్తుంది. ఇలాంటి ఓ సమస్యతో ఎన్నో ఏండ్ల నుండి సతమతవుతున్న సుమతి కథే ఈ వారం ఐద్వా ఆదాలత్...

సుమతికి సుమారు 58 ఏండ్లు ఉంటాయి. ఆమె భర్త సురేష్‌కు 62 ఏండ్లు. ఇద్దరూ చూడటానికి చక్కగా ఉన్నారు. వారికి ఇద్దరు పిల్లలు. వాళ్ల పెండ్లి కూడా అయిపోయి పిల్లలున్నారు. సురేష్ తండ్రి చనిపోయి ఏడాది అవుతుంది. తల్లి వీరితోనే ఉంటుంది. సురేష్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ఈ మధ్యనే రిటైర్ అయ్యాడు. ఆయన ఉద్యోగం చేసేటపుడు ఎప్పుడూ భార్యను తీసుకొని బటయకు వెళ్లేవాడు కాదు. అసలు కుటుంబంతో కలిసి సరదాగా ఎక్కడికీ వెళ్ళడు. ఏదైనా పెండ్లి, ఫంక్షన్ ఉంటే సుమతి మాత్రమే వెళ్లేది. సురేష్ మాత్రం 'ఫంక్షన్లకు వచ్చే అంత సమయం నా దగ్గర లేదు' అనేవాడు. అయినా సుమతి ఎప్పుడూ నిరాశ చెందలేదు. 'ఇక ఆయన రాడు, ఎక్కడికి వెళ్ళినా నేను మాత్రమే వెళ్లాలి' అనేది ఆమె మనసులో ఫిక్స్ అయిపోయింది.

కానీ సురేష్ ఆఫీసు వాళ్ల ఫంక్షన్లకు, పార్టీలకు మాత్రం వెళతాడు. తండ్రి ఎలాగూ రాడు కనీసం పిల్లలైనా వస్తారా అంటే వాళ్లు కూడా తల్లితో వెళ్ళరు. ఉద్యోగంలో భర్త, చదువుల్లో పిల్లలు బిజీగా ఉన్నారని తనే అర్థం చేసుకొని సర్దుకుపోయేది. ఆమె వాళ్లను ఎంత అర్థం చేసుకుంటున్నా సుమతి గురించి ఎవ్వరూ పట్టించుకోరు. ఆమెకు ఆరోగ్యం బాగోలేకపోయినా ఏ ఒక్కరూ చూసుకోరు. పిల్లలు చదువులు అంటూ కాలేజీలకు వెళ్లిపోయేవారు. సురేష్ ఉద్యోగం అంటూ ఆఫీసుకు వెళ్లిపోతాడు. అత్తమామలు వృద్ధాప్యం వల్ల పట్టించుకునే అవకాశమే లేదు. ఇలా తన చుట్టూ ఇంత మంది ఉన్నా సుమతి ఎప్పుడూ ఒంటరిగానే ఉండేది. కనీసం ఆమెకు గౌరవం, మర్యాద కూడా ఇవ్వరు. ఇంట్లో ఏదైనా నిర్ణయం తీసుకోవాలన్నా సురేష్ వాళ్ల అమ్మనాన్నలతోనే మాట్లాడేవాడు. భార్యకు అసలు ఏమీ చెప్పడు. చివరకు పిల్లల చదువులు, పెండ్లి గురించి కూడా ఆమెతో పంచుకోలేదు.

ఇలాంటి పరిస్థితుల్లో కూతురు జీవితంలో కొన్ని సమస్యలు వచ్చాయి. వాటి గురించి కూడా సుమతిని మాట్లాడనివ్వలేదు. సురేష్ తండ్రి చనిపోయినప్పుడు కూడా ఆమెను కేవలం ఇంట్లో పని మనిషిగా తప్ప ఆయనకు చేసే ఏ కార్యం గురించి సుమతితో చర్చించలేదు. వాళ్లిద్దరి పెండ్లి జరిగి ఇప్పటికి 30 ఏండ్లు అవుతుంది. ఇన్నేండ్లవుతున్నా అది నా ఇల్లు, వాళ్లు నా వాళ్లు అనే భావన ఆమెలో రాలేదు. కేవలం వాళ్ల అవసరాలు తీర్చే యంత్రంగానే ఉంటుంది.

ఆమె ఏదైనా మాట్లాడేందుకు ప్రయత్నించినా 'నూ ఎక్కువగా మాట్లాడకు, నీ బోడి సలహాలు ఏమీ అవసరం లేదు' అంటారు. ఇంకా ఏదైనా అంటే 'నీ పుట్టింటికి వెళ్లిపో' అంటాడు. దాంతో ఆమె రోజురోజుకు మానసికంగా నలిగిపోయేది. సుమతి పుట్టింటి వాళ్లేమో 'నీ ఇల్లు ఇది కాదు, నీ భర్త ఇల్లే నీ ఇల్లు' అంటారు. దాంతో ఆమె పరిస్థితి మరింత ఘోరంగా తయారయింది. కొన్ని రోజుల కిందట సుమతి అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరింది. అప్పుడు కూడా ఆమెను చూసుకోడానికి ఎవ్వరూ రాలేదు. పిల్లలు వాళ్ల ఉద్యోగాలు, కుటుంబాలతో బిజీ.

ఇన్నేండ్లలో భర్త నాతోనే ఉంటే బాగుండని ఆమె ఎప్పుడూ కోరుకోలేదు. కనీసం ఆరోగ్యం బాగోనప్పుడైనా భర్త తన దగ్గర ఉంటే బాగుండనుకుంది. అయినా సురేష్ ఆమెను పట్టించుకోలేదు. తనే ఆస్పత్రికి వెళ్లి చూయించుకొని వచ్చింది.

మొన్నటి వరకంటే భర్త ఉద్యోగంలో బిజీ ఉన్నాడు. కానీ ఇప్పుడు రిటైర్ అయ్యి ఇంట్లోనే ఉంటున్నాడు. అయినా భర్త తనను పట్టించుకోకపోవడం ఆమెకు చాలా బాధ కలిగించింది. అది భరించలేక ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చింది. 'నేను మనిషిని కాదా, నాకూ కొన్ని కోరికలుంటాయి కదా? ఇవేవీ మా ఇంట్లో వాళ్లకు పట్టవు. వాళ్ల అవసరాలు తీరిపోతే చాలు. పిల్లలు వాళ్ల జీవితాలు వాళ్లు చూసుకుంటున్నారు. కనీసం నా భర్త అయినా నా గురించి పట్టించుకోవాలి కదా? నన్ను కేవలం ఓ యంత్రంలా చూస్తున్నారు. ఈ వయసులో నాకు కావల్సింది కాస్త విశ్రాంతి, గౌరవం. అవి కూడా ఆయన ఇవ్వలేకపోతున్నాడు. ఇక నేను ఆయనతో ఉండలేను. నాకు ఆయనతో విడాకులు ఇప్పించండి' అంటూ కన్నీళ్లు పెట్టుకుంది.

మేము సురేష్‌ను పిలిచి విషయం మొత్తం చెబితే 'అసలు ఆమెకు ఏం కావాలో అర్థం కావడం లేదు. సుమతి ఆస్పత్రిలో ఉంటే అక్కడి వాళ్లతో మాట్లాడి ఆమె కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాను. ఆమెను చూసుకున్నందుకు అదనంగా డబ్బు కూడా ఇచ్చాను. ఆమెకు ఏలోటూ లేకుండా చూసుకుంటున్నాను. డబ్బు విషయంలో ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదు. పిల్లల పెండ్లి విషయంలో అంటే వారికి నచ్చిన జీవిత భాగస్వాములను వారే చూసుకున్నారు. అందుకే అప్పుడు ఏమీ మాట్లాడలేదు. అమ్మానాన్న పెద్దవారు కాబట్టి వారి సలహాలు అవసరం అనిపించి వాళ్లతో మాట్లాడేవాడిని. దాన్ని కూడా తప్పుబడితే నేనేం చేయలేను. సుమతి ఏమైనా చిన్న పిల్లనా, ఈ వయసులో బయటకు వెళదామంటుంది. ఆమెతో కొంత సమయం గడపాలంటుంది. అది ఎలా సాధ్యమవుతుంది. ఎవరైనా చూస్తే ఏమనుకుంటారు? ఈ వయసులో ఇవేం అలోచనలు' అన్నాడు.

దానికి మేము 'ఆమె కోరుకున్న దాంట్లో తప్పేముంది. భార్యా, భర్తలు కలిసి బయటకు వెళితే తప్పేముంది. రిటైర్ అయిన తర్వాత భార్యా భర్తలు చాలా మంది విహార యాత్రలకు వెళుతున్నారు. బయటకు వెళ్లడానికీ, వయసుకూ సంబంధం లేదు. ఏ వయసులో అయినా భార్యాభర్తలు సంతోషంగా ఉండాలంటే ఒకరితో ఒకరి కొంత సమయం గడపాలి. అప్పుడే ఇద్దరి మధ్య ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయి. పిల్లలు వారి సంసారాలు వాళ్లు చూసుకుంటున్నారు. ఇప్పుడు మీరు ఒకరికోసం ఒకరు బతకాల్సిన సమయం ఇది. ఇలాంటప్పుడు ఒకరి తోడు ఒకరికి చాలా అవసరం. ఇదే మీ ఇద్దరికీ మంచిది. మీకోసం ఆమె ఇప్పటి వరకు అన్నీ చేసి పెట్టింది. అలాంటి ఆమెకు మీరు కనీసం గౌరవం, మర్యాద ఇవ్వకపోతే ఎలా? ఆమే మనిషే కదా? ఈ వయసులో విడిపోవాలనే ఆలోచన వచ్చింది ఆమెకు. అంటే తన మనసు ఎంత బాధపడిందో అర్థం చేసుకోండి. లేదంటే ఈ వయసులో ఏ తోడూ లేకుండా ఒంటరిగా బతకాల్సి వస్తుంది' అన్నాము.

దాంతో అతను ఆలోచనలో పడ్డాడు. 'మీరు చెప్పింది కూడా నిజమే. ఏదో తన పని తాను చేసుకుంటుంది, నా పని నేను చేసుకుంటున్నాను అనుకున్నాను తప్ప తన గురించి పట్టించుకోలేదు. ఇన్ని రోజులు నా ప్రవర్తన వల్ల సుమతి ఎంత బాధపడిందో నాకు అర్థమయ్యేలా చెప్పారు. ఇప్పటి నుండి కచ్చితంగా సుమతితో ప్రేమగా ఉంటారు. ఇద్దరం కలిసి ఏదైనా టూర్ ప్లాన్ చేసుకుంటాం, సరదాగా గడుపుతాం' అని చెప్పి సంతోషంగా భార్యను తీసుకొని వెళ్లిపోయాడు.

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

- వై వరలక్ష్మి, 9948794051

మర్చిపోతున్నారా?

వయసు పెరిగే కొద్దీ శారీరక, మానసిక ఆరోగ్యం క్షీణించడం సర్వసాధారణం. కానీ మారుతున్న జీవనశైలి, ఆహారం వల్ల చిన్న వయసులోనే రకరకాల వ్యాధుల బారిన పడే వారి సంఖ్య పెరుగుతోంది. మరీ ముఖ్యంగా, ఒత్తిడితో కూడిన జీవితం, ఆర్థిక సమస్యల కారణంగా చాలా మంది మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. అలాంటి ఒక సమస్య మతిమరుపు. గతంలో జరిగిన వాటిని మర్చిపోవడం సర్వసాధారణం. అయితే ముందు రోజు ఏం జరిగిందో గుర్తుకు రాకపోయినా, మరిచిపోయినట్టు అనిపించినా.. జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు.



అధిక ఒత్తిడి, ఆందోళన లేదా ఇతర వైద్య సమస్యలకు ఉపయోగించే మందులతో చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొంటారు. అయితే ఈ సమస్య నుంచి బయటపడేందుకు, ఈ సమస్య బారిన పడకుండా ఉండాలంటే జీవనశైలిలో కొన్ని రకాల మార్పులు చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మెదడు చురుకుగా, ఆరోగ్యంగా ఉండాలంటే జీవనశైలి చురుకుగా ఉండేలా చూసుకోవాలి. దీనికి కొంత మెదడుకు పని అవసరం. చిన్న లెక్కల కోసం కూడా కాలిక్యులేటర్‌ని ఉపయోగించడం మానుకోండి. చెస్, పజిల్స్ వంటి కార్యకలాపాలలో పాల్గొనాలని సూచిస్తున్నారు.

శారీరకంగా ఆరోగ్యంగా ఉండటం వల్ల మానసిక ఆరోగ్యం కూడా బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అలవాటు చేసుకోండి. ఇది మెదడులో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. మెదడు కణాలను చురుకుగా ఉంచుతుంది. ఏ వయసు వారైనా యోగా, నడకను నిత్యకృత్యంగా చేసుకోవాలి.

నీరు ఎక్కువ తాగడానికి ప్రాధాన్యతనివ్వాలి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగకూడదు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం ప్రారంభిస్తే, అది మెదడుకు అంతరాయం కలిగిస్తుంది. ఇది డిమెన్షియా ప్రమాదాన్ని పెంచుతుంది.

తెలంగాణ బొగ్గుపై ఇక్కడి ప్రజలకే హక్కు..

కేంద్రం నమ్మించి మోసం చేసింది

- ప్రయివేటుకు అప్పగిస్తే ప్రజల మనుగడకే ముప్పు
- నీళ్లు, నిధులు, నియామకాలేవీ..?: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య
- సింగరేణి రక్షణకు మరో పోరాటం : పాలడుగుభాస్కర్
- సింగరేణి పరిరక్షణ బహిరంగసభలో వక్తలు
- భూపాలపల్లిలో భారీ ప్రదర్శన, గిరిజన వేషధారణ



నవతెలంగాణ-భూపాలపల్లి

"నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో.. పదేండ్ల కిందట కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో.. తిండి, బట్ట, విద్య, వైద్యం ఇలా ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా సింగరేణిని ప్రయివేటుపరం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం దుశ్చర్యకు పాల్పడుతోంది. తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేసిందని, తెలంగాణ బొగ్గుపై ఇక్కడి ప్రజలకే హక్కు ఉందని, ప్రయివేటుకు అప్పగిస్తే, ప్రజల మనుగడకే ముప్పు వాటిల్లుతుంది. బల్బు వెలగాలంటే బొగ్గు బావి ఉండాలని, సింగరేణిని రక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. జులై 27న మంచిర్యాలలో ప్రారంభమైన 'సింగరేణి పరిరక్షణ యాత్ర' 5వ రోజైన శుక్రవారం భూపాలపల్లి జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా భూపాలపల్లిలోని హనుమాన్ దేవాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. గిరిజన వేషధారణ ధరించి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో వీరయ్య మాట్లాడారు.

రాష్ట్రంలో 30 లక్షల మంది ఇల్లూ, వాకిలి లేకుండా ఉన్నారని, కానీ ప్రధాని మోడీ మాత్రం రూ.465 కోట్లతో ఇల్లు నిర్మించుకున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో రెండు బొగ్గు బ్లాకులను ప్రయివేటుకు అప్పగించగా.. తాజాగా కాంగ్రెస్ హయాంలో శ్రావణపల్లి బొగ్గుబ్లాకుకు వేలం పాట వేయడాన్ని కార్మికవర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా తప్పుబడుతుందని తెలిపారు. సింగరేణి యూనిట్ విద్యుత్‌ను రూ.4కు అందిస్తే, ప్రయివేటు చేతుల్లోకి వెళ్తే యూనిట్‌కు రూ.18వసూలు చేస్తుందని అన్నారు. కేంద్రంలో మోడీ వచ్చిన తర్వాత కోల్ ఇండియా, సింగరేణిలోనూ ప్రయివేటు వాళ్లకు హక్కులు కల్పిస్తూ చట్టం తీసుకొచ్చారని అన్నారు. విదేశీయులు కూడా బొగ్గును తవ్వుకోవచ్చనే చట్టాలు చేస్తే వీటిని కాంగ్రెస్ కూడా సమర్థించిందని విమర్శించారు. వేలం పాట పెడితే కోల్ ఇండియా, సింగరేణి సంస్థలు ప్రయివేటుతో పోటీపడి దక్కించుకోవాలని చెబుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇస్తే.. ఇక్కడ గెలిచిన ఎంపీ కిషన్‌రెడ్డి.. కేంద్రంలో బొగ్గు గనుల శాఖ మంత్రి అయి రాష్ట్రాన్ని నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కూర్చొని వేలం పెట్టారని, దానికి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా హాజరై రిబ్బన్ కట్ చేశారని తెలిపారు. అడ్డుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి వినతిపత్రం ఇచ్చి చేతులు దులుపుకోవడం దారుణమని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సింగరేణిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. సింగరేణిని ప్రయివేటుపరం చేస్తే ఆరు జిల్లాల్లోని కార్మికులతో పాటు దానిపై ఆధారపడి జీవిస్తున్న వారంతా ఉపాధి కోల్పోయి రోడ్డునపడే పరిస్థితులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి సింగరేణిని రక్షించుకునేందుకు తెలంగాణ ఉద్యమం వలే మరో ఉద్యమ బాట పట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. యాత్ర సభ్యులు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో, నిరుద్యోగ సమస్య పరిష్కారంలో సింగరేణి తనవంతు పాత్రను పోషిస్తోందని చెప్పారు. సింగరేణి వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డివిడెంట్లు, పన్నుల రూపంలో ప్రతేడాది వేల కోట్ల రూపాయలు వస్తున్నాయని తెలిపారు. లాభాల్లో ఉన్న సింగరేణిని కేంద్ర ప్రభుత్వం.. అదానీ, అంబానీలకు అందించే దిశగా చర్యలు చేపట్టిందని, దాన్ని అడ్డుకొని పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ.. సింగరేణి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. తెలంగాణ బిడ్డలకు అన్యాయం జరగకుండా ఉండాలంటే శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని, గతంలో ప్రయివేటు సంస్థలకు ఇచ్చిన రెండు బ్లాకులను తక్షణమే సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆశయ్య జె. వెంకటేష్, జగదీశ్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, వెజ్ బోర్డ్ మెంబర్ మంద నరసింహారావు, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కె. రాజయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాజయ్య, పోలం రాజేందర్, గుర్రం దేవేందర్, ఆత్మారు శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, సంఘం ప్రీతి, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బహిరంగ సభ అనంతరం యాత్ర మణుగూరు వెళ్తున్న క్రమంలో పస్రాలో సీపీఐ(ఎం) కార్యకర్తలు యాత్రకు స్వాగతం పలికారు.

నాపై దాడులకు ఈడీ కుట్ర



న్యూఢిల్లీ : లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్(గతంలో ట్విట్టర్)లో చేసిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. తనపై త్వరలోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దాడులు జరగొచ్చని అందులో రాసుకొచ్చారు. ఈడీ సోదాలపై తనకు విశ్వసనీయ వ్యక్తుల ద్వారా సమాచారమందిందని ట్వీట్ చేశారు. లోక్‌సభలో తాను చేసిన చక్రవ్యూహం ప్రసంగం కొంతమందికి నచ్చలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో త్వరలో తనపై ఈడీ దాడులు జరగొచ్చని ఆయన ఆరోపించటం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. " ఈడీ నాపై సోదాలకు సిద్ధమవుతున్నది. ఈడీలో పనిచేస్తున్న కొందరు విశ్వసనీయ అధికారులు నాకు ఈ సమాచారాన్ని తెలియజేశారు. గత నెల 29న తాను చేసిన చక్రవ్యూహం ప్రసంగం సాధారణంగానే ఇద్దరిలో ఒకరికి నచ్చలేదు. ఈడీ అధికారులను సోదాలకు ఆహ్వానించేందుకు చాయ్, బిస్కెట్లతో సిద్ధంగా ఉన్నాను" అని రాహుల్ గాంధీ ట్విటర్‌లో రాసుకొచ్చారు.

కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా పార్లమెంట్‌లో చర్చ జరిగింది. ఈ క్రమంలోనే లోక్‌సభలో రాహుల్ గాంధీ బడ్జెట్‌పై ప్రసంగిస్తూ.. కేంద్రంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆరుగురు వ్యక్తులు దేశం మొత్తాన్ని పద్మవ్యూహంలోకి నెట్టివేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగానే ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సహా పలువురిపై తీవ్ర విమర్శలు చేశారు. దేశ సంపద మొత్తాన్ని కబళించాలని చూస్తున్న ఇద్దరు వ్యక్తులు మొదటి శక్తి కాగా.. కేంద్ర దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ, ఐటీలు రెండో శక్తి అని తెలిపారు. రాజకీయ కార్యనిర్వాహక వర్గాన్ని మూడో శక్తిగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈ శక్తులన్నీ దేశాన్ని విధ్వంసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో మహాభారతంలోని కురుక్షేత్ర సంగ్రామంలో కీలక ఘట్టమైన పద్మవ్యూహాన్ని.. అందులో వీరమరణం పొందిన అభిమన్యుడిని కూడా రాహుల్‌గాంధీ లోక్‌సభలో ప్రస్తావించారు. అభిమన్యుడిని చక్రవ్యూహంలో ఎలా హత్య చేశారో.. ఇప్పుడు దేశాన్ని కూడా ఆ ఆరుగురు అదే చేయబోతున్నారని.. రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

సుప్రీం ఆదేశాల అమలుకు కార్యాచరణ చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

కులాలు (ఎంబీసీ) కడు పేదరికం అనుభవిస్తున్నాయని తెలిపారు. రిజర్వేషన్ల ఫలితాలు అన్ని తరగతులకూ దక్కాలంటే బీసీల్లో వర్గీకరణ చేపట్టాలని కోరారు. ఈ వర్గీకరణను స్థానిక సంస్థల రాజకీయ రిజర్వేషన్లకు వర్తింపజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా చైతన్య దీపిక

(మొదటిపేజీ తరువాయి)

ప్రఖ్యాత రచయితల ప్రతి స్పందనలకు దర్వాజ తోరణం కడుతున్నది. సజనకు, సాహిత్య విశ్లేషణలకు ప్రేరణ కలిగించే పేజీ దర్వాజ. 'మానవి' మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిస్తే, 'జోష్' యువతరానికి మార్గదర్శనం చేసే విజయగాథలతో ఉత్సాహపరుస్తున్నది. వివిధ శీర్షికల కదంబం ఆదివారం సోపతి - సగటు పాఠకుల అభిరుచులకు స్థానం కల్పిస్తూనే సమాజ చింతనం వైపు కదిలిస్తున్నది. బాలల ఆలోచనలను తీర్చిదిద్దే శీర్షిక 'నెమలీక' వినోదంతో సమానంగా వికాసం పంచుతున్నది. సంపాదకపేజీ సామాజిక భావధార. పాఠకుల్ని ప్రయోజకులుగా తీర్చే రచనలు, సగటు ఆలోచనలను శాస్త్రీయంగా మలిచే సంపాదకీయాలు. దేశ, విదేశీ ఆర్థిక రాజకీయ పరిణామాలను లోతుగా విశ్లేషించే వ్యాసాలు ప్రచురిస్తున్నది . సాంకేతిక మాధ్యమాలు సగటు పౌరుని ఆలోచనలను ఛిన్నాభిన్నం చేస్తుంటే సరైన ఆలోచనను, స్పష్టమైన అవగాహనను, సామాజిక దక్పథాన్ని, సమగ్రజ్ఞానాన్ని సంపాదకీయాలు కలిగిస్తున్నాయి. ఒక్కమాటలో ప్రగతి దిశా నిర్దేశం చేసే పేజీ ఎడిట్ పేజీ. సమాజసేవలో నిరంతర ప్రయాణం చేస్తున్న నవతెలంగాణకు నవ వార్షికోత్సవ శుభానందనలు.

చిన్నారులపై దారుణాలు

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం మరో రెండు ఘటనలు వెలుగుజూశాయి. ఉప్పల్‌లోని ఓ ప్రయివేటు పాఠశాలలో రెండో తరగతి చిన్నారిపై విద్యార్థి అసభ్యకరంగా ప్రవర్తించగా, నిజామాబాద్ కేంద్రంలో ఐదేండ్ల చిన్నారిపై ఓ వ్యక్తి లైంగికదాడికి చేశాడు.

నిజామాబాద్ రెండో పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాము తెలిపిన వివరాల ప్రకారం.. బడాబజార్‌కు సమీపంలో గల కాలనీలో ఐదున్నర ఏండ్ల చిన్నారిపై అదే కాలనీలో నివాసం ఉంటున్న ఓ మేకల కాపరి లైంగిక దాడి చేశాడు. వీధిలో ఆడుకుంటున్న బాలికకు చాక్లెట్ ఆశ చూపించి తీసుకెళ్లి దారుణానికి ఒడిగట్టాడు. గురువారం చిన్నారి కడుపునొప్పి ఉందని చెప్పగా.. తల్లిదండ్రులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం లైంగికదాడి జరిగినట్టు నిర్ధారించారు. వెంటనే కుటుంబ సభ్యులు రెండో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫోక్సో చట్టం కింద కేసును నమోదు చేసినట్టు ఎస్ఐ రాము తెలిపారు.

బాలికతో బాలుడి అసభ్య ప్రవర్తన

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్‌లోని ఓ పాఠశాలలో బాలికతో 15 ఏండ్ల బాలుడు అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీనిపై విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఈ ఘటనకు సంబంధించి బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న బాలికపై తొమ్మిదో తరగతి బాలుడు గురువారం అసభ్యకరంగా ప్రవర్తించాడు. దాంతో చిన్నారి తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో శుక్రవారం వారు పాఠశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. దాంతో ప్రిన్సిపాల్ జోసెఫ్.. బాలిక తల్లిదండ్రులు, బాలుని తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడారు. అనంతరం ఆ విద్యార్థికి టీసీ ఇచ్చి పంపించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఫోక్సో చట్టం కింద కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఐద్వా నాయకులు పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. పాఠశాలల్లో పిల్లలకు రక్షణ లేదని, ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. స్కూల్ ముందు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

రూ.5 లక్షల కోట్ల సంపద ఆవిరి

(మొదటిపేజీ తరువాయి)

బీఎస్ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4.56 లక్షల కోట్లు ఆవిరై.. రూ.457.06 లక్షల కోట్లుగా నమోదయ్యింది. దీంతో ఆ మొత్తం మదుపర్లు నష్టపోయినట్లయ్యింది.

పశ్చిమాసియాలో ఇజ్రాయిల్, హమాస్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచ మార్కెట్లపై ప్రభావం చూపాయి. ముడి చమురు ధరల పెరుగుదల, కార్పొరేట్ సంస్థల ఆర్థిక ఫలితాలు అంచనాలు చేరకపోవడం, అమెరికా, ఆసియా మార్కెట్లలో ప్రతికూలాంశాలు భారత మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. నిఫ్టీ50లోని 42 స్టాక్స్ నష్టాలను చవి చూశాయి. సెన్సెక్స్-30లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్ ఫార్మా, నెస్లే మినహా మిగితా స్టాక్స్ అన్నీ నేల చూపులు చూశాయి. నిఫ్టీలో రియాల్టీ, ఆటో, ఐటి, లోహ సూచీలు అధికంగా 2-3 శాతం వరకు విలువ కోల్పోయాయి. ఫార్మా, వైద్య స్టాక్స్ మాత్రమే సానుకూలంగా నమోదయ్యాయి. బీఎస్ఈ స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ సూచీలు 1.2 శాతం వరకూ పతనం అయ్యాయి.

నవచిత్రం


రవితేజ భాగ్యశ్రీ బోర్సే

రవితేజ, డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబోలో రాబోతున్న మూవీ 'మిస్టర్ బచ్చన్'. శుక్రవారం మేకర్స్ థర్డ్ సింగిల్- 'జిక్కీ..' సాంగ్‌ని రిలీజ్ చేశారు. మిక్కీ జె మేయర్ మెస్మరైజింగ్ నెంబర్‌ని కంపోజ్ చేశారు. గీత రచయిత వనమాలి

రొమాంటిక్ మెలోడీ జిక్కీ..

రాసిన ఈ పాటను కార్తీక్, రమ్య బెహరా అద్భుతంగా పాడారు. బృందా మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఈ పాట రొమాంటిక్ మెలోడీగా అందర్నీ అలరిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టి.జి.విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈనెల 15న విడుదల కానుంది.

పక్కా యాక్షన్ ఎంటర్‌టైనర్


నాని

హీరో నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం'.
తాజాగా మేకర్స్ ఓ బ్రాండ్ న్యూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో నాని పవర్ ప్యాక్డ్ లుక్ లో ఆదరగొట్టారు.
రగ్డ్ లుక్‌లో చేతిలో వెపన్ పట్టుకుని పవర్ ఫుల్ ఇంటెన్స్ యాక్షన్ మోడ్‌లో కనిపించారు. మూవీలో హైఆక్టేవ్ యాక్షన్ ఉండబోతోందని ఈ పోస్టర్ చూస్తే అర్థమవుతోంది.
ఈ చిత్తాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్-అడ్వెంచర్‌కు కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. ఈనెల 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రియాంక అరుల్ మోహన్, ఎస్‌జె సూర్య, సాయి కుమార్, అజయ్, అదితిబాలన్, మురళీ శర్మ, అజయ్ ఘోష్, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్ నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాతలు: డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి.

సర్దార్ 2 నాయిక..


మాళవిక మోహన్

హీరో కార్తి నటించిన 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్‌బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే.
దీనికి సీక్వెల్‌గా ఇటీవలే 'సర్దార్ 2' రెగ్యులర్ షూటింగ్ చెన్నైలో భారీ సెట్స్‌లో ప్రారంభమైంది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ దీనికీ దర్శకత్వం వహిస్తున్నారు.
ప్రిన్స్ పిక్చర్స్ నిర్మించనుంది. తాజాగా మేకర్స్ ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో మాళవిక మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు తెలిపారు. ఓ పవర్ ఫుల్ పాత్రలో ఎస్ జె సూర్య నటిస్తున్న ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మాత ఎస్. లక్ష్మణ్ కుమార్ నిర్మిస్తున్నారు. దీనికి యువన్ శంకర్‌రాజా సంగీతం అందిస్తున్నారు.


విజయ్ దేవరకొండ విశ్వరూపం


విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ హీరోగా 'మళ్ళీరావా', 'జెర్సీ' చిత్రాల దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో ఓ ఇంటెన్స్ యాక్షన్ డ్రామా చేస్తున్నారు.
ఈ చిత్రంతో ఈ కాంబో అందరినీ థ్రిల్ చేయడానికి సిద్ధమవుతున్నారు.
'విడి12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. ఇటీవల ఈ సినిమా చిత్రీకరణ శ్రీలంకలోని సుందరమైన ప్రదేశాల్లో జరిగింది. ఇప్పటిదాకా 60 శాతం చిత్రీకరణ పూర్తయింది. ఈ క్రమంలో చిత్ర విడుదల తేదీని ప్రకటించారు నిర్మాతలు. వచ్చే ఏడాది మార్చి 28వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఈ ఆగస్టులో ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.
సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది.

వైజాగ్‌లో ట్రైలర్ లాంచ్

రామ్ పోతినేని, డైరెక్టర్ పూరీ జగన్నాథ్ మోస్ట్ ఎవెయిటింగ్ హై-బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్'.
దీని థియేట్రికల్ ట్రైలర్ ఈవెంట్‌ను ఈనెల 4న వైజాగ్‌లోని గురజాడ కళాక్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు.
పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంజయ్ దత్, కావ్యా థాపర్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈనెల 15న తెలుగు, తమిళం, కన్నడ, మల యాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. 'ఇస్మార్ట్ శంకర్' బ్లాక్‌బస్టర్ కావడంతో దీనికి సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాపై అందరిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. వాటిని మించేలా సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు.


రామ్

బాణం గుచ్చుకుంది! ఆర్చరీలో తృటిలో చేజారిన కాంస్యం

ఆర్చరీలో భారత్‌కు బాణం గుచ్చుకుని గాయమైంది. ఒలింపిక్స్‌లో ఇప్పటివరకు మెడల్ పోటీకి చేరుకోని టీమ్ ఇండియా పారిస్‌లో ఆ దశకు చేరుకుంది. మిక్స్‌డ్ టీమ్ విభాగంలో బొమ్మదేవర ధీరజ్, అంకిత జోడీ కాంస్య పతక పోరులో తడబడింది. తృటిలో చారిత్రక ఒలింపిక్స్ కాంస్య పతకం చేజార్చుకుంది. కాంస్య పతక పోరులో యుఎస్ఏ (అమెరికా) భారత్‌పై 6-2తో విజయం సాధించింది. అంకిత తొలి రెండు సెట్లలో తడబడింది. 7, 10, 7, 9 స్కోర్లతో నిరాశపరిచింది. మూడో సెట్లో 10, 9 తో మెరిసినా చివర్లో మళ్లీ 8, 8తో తడబాటుకు గురైంది. ధీరజ్ 10, 10, 10, 9, 9, 10, 9, 9తో కండ్లుచెదిరే స్కోరు సాధించాడు. కానీ భాగస్వామ్య ఆర్చర్ అంకిత అంచనాలను అందుకోలేదు. దీంతో భారత్ నాలుగు సెట్లలో ఒక్క సెట్లోనే పైచేయి సాధించింది. 6-2తో విజయం సాధించిన అమెరికా ఆర్చర్లు కాంస్య పతకం ఎగరేసుకుపోయారు. షూటింగ్‌లో అర్జున్ బబుత ఇప్పటికే నాల్గో స్థానంతో సరిపెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ విభాగంలో దక్షిణ కొరియా స్వర్ణం, జర్మనీ రజతం దక్కించుకున్నాయి. అంతకుముందు కీలక సెమీఫైనల్లో దక్షిణ కొరియా 6-2తో భారత్‌పై విజయం సాధించింది.



ఆటలు

హ్యాట్రిక్ ఊరిస్తోంది!

- మరో మెడల్ ముంగిట మను బాకర్
- 25మీ పిస్టల్ విభాగం ఫైనల్లో అడుగు
- అర్హత రౌండ్‌లో నిరాశపరిచిన ఇషా సింగ్

పారిస్ 2024 ఒలింపిక్స్



పారిస్ ఒలింపిక్స్‌లో మను బాకర్ మేనియా నడుస్తోంది. టోక్యో ఒలింపిక్స్‌లో ఆశలు ఆవిరి చేసుకున్న మను బాకర్.. పారిస్‌లో పిస్టల్‌ను లక్ష్యంపై గురి పెట్టింది. ఇప్పటికే రెండు పతకాలు సాధించి రికార్డు నెలకొల్పిన మను బాకర్.. షూటింగ్ రేంజ్‌లో మరో మెడల్‌పై కన్నేసింది. 25మీ పిస్టల్ విభాగంలో ఫైనల్‌కు చేరుకున్న మను బాకర్ నేడు చారిత్రక (ఆల్‌టైమ్ రికార్డు) హ్యాట్రిక్ మెడల్‌పై గన్ ఎక్కుపెట్టనుంది.

నవతెలంగాణ-పారిస్

ఒలింపిక్ షూటింగ్‌లో టీమ్ ఇండియా జోరు కొనసాగుతుంది. యువ షూటర్లపై నమ్మకం ఉంచిన జాతీయ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఏఐ) పారిస్‌లో ఫలితాలు ఆస్వాదిస్తోంది. పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ మూడు పతకాలు సాధించగా.. ఆ మూడు మెడల్స్ షూటింగ్ రేంజ్‌లో లభించినవే. అందులో రెండు 22 ఏండ్ల యువ షూటర్ మను బాకర్ సాధించింది. ఇప్పుడు భారత్ ఖాతాలో నాల్గో మెడల్ చేర్చేందుకు మను బాకర్ సిద్ధమవుతోంది. ఒలింపిక్స్‌లో తన మూడో విభాగంలో పిస్టల్ పట్టుకున్న మను బాకర్ అర్హత రౌండ్‌లో అదరగొట్టి సగం పూర్తి చేసింది. నేడు మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో మెడల్ కోసం మను బాకర్ పోటీపడనుంది. ఇదే విభాగంలో పోటీపడిన తెలంగాణ యువ షూటర్ ఇషా సింగ్ నిరాశపరిచింది.

అర్హతలో అదుర్స్

మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో మను బాకర్ మెప్పించింది. రెండు పతకాలతో ఒలింపిక్ విజయాన్ని, రెండు విభాగాల్లో తీవ్ర పోటీతో విశ్వ క్రీడల ఒత్తిడిని దాటేసి వచ్చిన మను బాకర్ తన చివరి ఈవెంట్‌లో ప్రశాంతంగా కనిపించింది. ఈ విభాగంలో 40 మంది షూటర్లు ప్రిసిజన్, ర్యాపిడ్ రౌండ్లలో షూటింగ్ నైపుణ్యం



ప్రదర్శించారు. మను బాకర్ 590 స్కోరుతో అర్హత రౌండ్‌లో రెండో స్థానంలో నిలిచింది. నేడు జరిగే ఫైనల్స్‌కు అర్హత సాధించింది. ప్రిసిజన్, ర్యాపిడ్‌లలో మూడేసి రౌండ్లలో.. ప్రతి సిరీస్‌లో పది సార్లు షూట్ చేయాలి. ఇందులో మను బాకర్ ప్రిసిజన్‌లో 97, 98, 99 (294).. ర్యాపిడ్‌లో100, 98, 98 (296)తో గురి తప్పలేదు. హంగరీ షూటర్ మేజర్ వెరోనిక 592 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ యువ షూటర్ ఇషా సింగ్ 581 పాయింట్లతో 18వ స్థానానికి పరిమితమైంది. వరుసగా 95, 96, 100 (291).. 97, 96, 97 (289)తో ఇషా సింగ్ అంచనాలను అందుకోలేదు. ఈ విభాగంలో మను బాకర్‌తో పాటు ఇషా సింగ్‌పై సైతం భారత్ పతక ఆశలు పెట్టుకుంది. తొలిసారి ఒలింపిక్స్‌లో పోటీపడుతున్న ఇషా సింగ్ తొలి రౌండ్లోనే ఒత్తిడికి లోనైనట్టు కనిపించింది. 9, 8 సిరీస్ స్కోర్లతో దారుణంగా నిరాశపరిచింది. అర్హత రౌండ్‌లో టాప్-8 షూటర్లు ఫైనల్స్‌కు చేరుకున్నారు.

పతకాల ఈవెంట్!

ఒలింపిక్స్‌లో 12 ఏండ్లుగా పతకం లేదు. టోక్యో ఒలింపిక్స్ ముందు నుంచే యువ షూటర్లపైనే ఆశలన్నీ. పారిస్‌లో ఏం చేస్తారో అనే ఉత్కంఠ. అంచనాలకు మించిన ప్రదర్శనతో పారిస్‌లో టీమ్ ఇండియాకు పతకాల పంట పండిస్తోంది షూటింగ్. ఇప్పటివరకు షూటింగ్ ఈవెంట్లలో భారత షూటర్లు ఆరు సార్లు ఫైనల్స్‌కు చేరుకున్నారు. 10మీ ఎయిర్ పిస్టల్, 10మీ ఎయిర్ పిస్టల్ (టీమ్), 25మీ పిస్టల్ విభాగంలో మను బాకర్ ఫైనల్‌కు చేరుకుంది. మను బాకర్‌తో కలిసి సరబ్జోత్ సింగ్ టీమ్ విభాగంలో మెడల్ సాధించాడు. మను బాకర్ వ్యక్తిగత విభాగంలో కాంస్యం గెల్చుకుంది. స్వప్నిల్ కుశాలె 50 మీ రైఫిల్ 3పీ విభాగంలో ఫైనల్స్‌కు చేరుకుని కాంస్యం సాధించాడు. అర్జున్ బబుత 10మీ ఎయిర్ రైఫిల్ విభాగంలో ఫైనల్‌కు చేరినా.. నాల్గో స్థానంతో సరిపెట్టుకున్నాడు. 10మీ ఎయిర్ రైఫిల్ రమిత జిందాల్ ఫైనల్‌కు చేరింది, కానీ ఏడో స్థానానికి పరిమితమైంది. నేడు 25మీ పిస్టల్ విభాగంలో మను బాకర్ మరోసారి బరిలోకి దిగనుండటంతో భారత పతక ఆశలు తారాస్థాయికి చేరుకున్నాయి.

భారత్‌కు షాక్

భారత్, శ్రీలంక తొలి వన్డే టై

కొలంబో : మహిళల ఆసియా కప్‌లో ఆటపట్టు సేన.. హర్మన్‌సేనకు ఇచ్చిన ఝలక్ మరువక ముందే.. లంకేయులు టీమ్ ఇండియాకు గట్టి షాక్ ఇచ్చారు. భారత్, శ్రీలంక తొలి వన్డేలో విజయం దిశగా దూసుకెళ్తోన్న రోహిత్ సేనకు స్పిన్నర్లు బ్రేక్ వేశారు. ఆఖర్లో వరుస వికెట్లతో మ్యాచ్‌ను టై చేయగలిగారు. వానిందు హసరంగ (3/58), చరిత్ అసలంక (3/30), సహా దునిత్ వెల్లలాగె (2/39) రాణించటంతో ఆతిథ్య శ్రీలంక తొలి వన్డేలో నిలిచింది. 231 పరుగుల ఛేదనలో భారత్ 47.5 ఓవర్లలో 230 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ రోహిత్ శర్మ (58, 47 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులు) అర్థ సెంచరీతో మెరువగా.. కెఎల్ రాహుల్ (31, 43 బంతుల్లో 2 ఫోర్లు), శ్రేయస్ అయ్యర్ (23, 23 బంతుల్లో 4 ఫోర్లు), శివం దూబె (25, 24 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సులు), అక్షర్ పటేల్ (33, 57 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. అసలంక ఓవర్లో బౌండరీతో స్కోరు సమం చేసిన శివం దూబె.. లాంఛనం ముగిస్తాడని అనుకుంటే.. వరుస బంతుల్లో దూబె, అర్షదీప్ (0)ను అవుట్ చేసిన అసలంక పర్యాటకను జట్టుకు షాక్ ఇచ్చాడు. విరాట్ కోహ్లి (24), శుభ్‌మన్ గిల్ (16), వాషింగ్టన్ సుందర్ (5) నిరాశపరిచారు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిశాంక (56), దునిత్ వెల్లలాగె (67) అర్థ సెంచరీలతో 50 ఓవర్లలో 230/8 పరుగులు చేసింది. భారత్, శ్రీలంక రెండో వన్డే ఆదివారం జరుగనుంది.





కంగారూను కొట్టేశారు

3-2తో ఆసీస్‌పై హాకీ ఇండియా గెలుపు
క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్న భారత్

నవతెలంగాణ-పారిస్

పారిస్‌లో హాకీ ఇండియా నవ చరిత్ర లిఖించింది. పతకం ఖాయం అవకపోయినా.. అది ఎంతో దూరం లేదనే దీమా కలిగించిన విజయం హాకీ ఇండియా సొంతమైంది. 52 ఏండ్లుగా హాకీ ఇండియాకు కొరకరాని కొయ్యగా మారిన ఆస్ట్రేలియాపై శుక్రవారం మనోళ్లు జయభేరి మోగించారు. గ్రూప్ దశలో ఆసీస్‌పై 3-2తో సంచలన విజయం సాధించారు. ఆస్ట్రేలియాపై టీమ్ ఇండియా సాధించిన విజయానికి విశేష ప్రాముఖ్యత ఉంది. వరల్డ్ నం.4పై భారత జట్టు టర్ఫ్ శకంలో సాధించిన తొలి ఒలింపిక్ విజయం ఇదే. ఆస్ట్రేలియాపై ఒలింపిక్స్‌లో భారత్ 52 ఏండ్ల తర్వాత ఓ గెలుపు రుచి చూసింది. చివరగా 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో ఆసీస్‌ను ఓడించిన భారత్.. ఇప్పుడు పారిస్‌లో ఆ ప్రదర్శన పునరావృతం చేశారు.

పారిస్ ఒలింపిక్స్ హాకీలో అగ్రజట్టు వరల్డ్ నం.4 ఆస్ట్రేలియాకు పంచ్ పడింది. పూల్-బి మ్యాచ్‌లో హాకీ ఇండియా చేతిలో ఆస్ట్రేలియా పరాజయం పాలైంది. ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ మరోసారి డబుల్ ధమాకాతో రెచ్చిపోయాడు. ఆట ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన భారత ఆటగాళ్లు తొలి క్వార్టర్‌లోనే (15 నిమిషాలు) 2-0తో ముందంజ వేశారు. అభిషేక్ 12వ నిమిషంలో గోల్ కొట్టాడు. తొలి ప్రయత్నంలో గోల్‌ను ఆసీస్ గోల్ కీపర్ నిలువరించినా.. అభిషేక్ మరోసారి ప్రయత్నించి విజయవంతమయ్యాడు. భారత్‌ను 1-0 ఆధిక్యంలో నిలిపాడు. 13వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను డ్రాగ్‌ఫ్లికర్ హర్మన్‌ప్రీత్ సింగ్ సద్వినియోగం చేసుకున్నాడు. పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి భారత్ ఆధిక్యాన్ని 2-0కు మెరుగుపర్చాడు. రెండో క్వార్టర్‌లో ఆసీస్ ఖాతా తెరిచింది. క్రెయిగ్ థామస్ 25వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచాడు. మూడో క్వార్టర్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ మరోసారి మెరిశాడు. పెనాల్టీ స్ట్రోక్స్‌తో గోల్ కొట్టాడు. 3-1తో భారత్ ఆధిక్యం మరింత పెంచుకుంది. ఆట ఆఖరు ఐదు నిమిషాల్లో ఆసీస్ ఆటగాడు గోవర్స్ బ్లేక్ పెనాల్టీ స్ట్రోక్‌తో గోల్ చేసి స్కోరు 2-3కు తీసుకొచ్చాడు. ఆఖరు క్షణాల్లో ఆసీస్ గోల్ కోసం చేసిన ప్రయత్నాలను భారత్ భగ్నం చేసింది. ఐదు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఆస్ట్రేలియాపై ఒలింపిక్స్‌లో ఘన విజయం నమోదు చేసింది. ఆస్ట్రేలియాపై మ్యాచ్‌లో భారత్ అద్భుతంగా రాణించింది. 12 సార్లు ఆసీస్ గోల్‌పోస్ట్‌పై దాడులు చేసింది. 54 శాతం బంతి ని నియంత్రణలో ఉంచుకున్న హాకీ ఇండియా.. ఆసీస్ ఆటగాళ్లను కంగారు పెట్టేసింది.

క్వార్టర్స్‌లో అడుగు : ఆస్ట్రేలియాపై విజయంతో పూల్-బిలో రెండో స్థానంలో నిలిచిన టీమ్ ఇండియా.. క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకుంది. కీలక నాకౌట్ దశలో భారత్ ప్రత్యర్థి ఎవరు అనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. డ్రా ప్రకారం పూల్-బిలో రెండో స్థానంలో నిలిచిన జట్టు క్వార్టర్‌ఫైనల్లో పూల్-ఏలో మూడో స్థానంలో నిలిచిన జట్టుతో తలపడాల్సి ఉంటుంది. పూల్-ఏలో జర్మనీ, గ్రేట్ బ్రిటన్ ప్రస్తుతం 2, 3 స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఈ రెండు జట్లు గ్రూప్ దశలో ముఖాముఖి తలపడనున్నాయి. ఆ మ్యాచ్‌లో పరాజయం పాలైన జట్టుతో భారత్ క్వార్టర్‌ఫైనల్లో తలపడనుంది.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.